


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు


## నేడు టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- పార్టీ కేంద్ర కార్యాలయంలో జెండా ఆవిష్కరించనున్న సీఎం చంద్రబాబు

5




# ఏఐ, డీప్ టెక్నాలజీ హబ్‌గా ఏపీ

2

"ఏపీ రాజధాని అమరావతిలో ఐఐటీ మద్రాస్ సహకారంతో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తాం. 1995లో హైదరాబాద్ హైటెక్ సిటీని స్థాపించినట్టే.. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌ను ఏఐ, డీప్ టెక్నాలజీకి కేంద్ర బిందువుగా మార్చనున్నాం. భారతదేశంలో 65 శాతం ప్రజలు ఏఐ వినియోగిస్తున్నారు. ఇది ప్రపంచ సగటు 30 శాతంకన్నా అధికం. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్‌వంటి కొత్త టెక్నాలజీలో విద్యార్థులు ముందుండాలి."

*- సీఎం చంద్రబాబు*

- ఏపీ ఐటీ పాలసీ దేశానికే మార్గదర్శి
- ఐఐటీ మద్రాస్ భాగస్వామ్యంతో ఏపీలో 'క్వాంటమ్ వ్యాలీ'
- సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో భారతీయులు టాప్
- అమెరికా దేశంలోని ధనిక ప్రాంతాల్లో తెలుగు, తమిళులే అధికం
- ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు
- మద్రాస్ ఐఐటీలో జరిగిన సమ్మిట్‌కు హాజరైన సీఎం

# మయన్మార్‌లో భూవిలయం

*- మృతులు 181గా గుర్తింపు*

*- భారీ ప్రాణనష్టం ఉంటుందని అంచనా*



- 12 నిమిషాల వ్యవధిలో వరుస కంపనాలు
- రిక్టర్ స్కేలుపై 7.7 తీవ్రతగా నమోదు
- పది కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం
- థాయ్‌లాండ్‌లోనూ భారీగా కంపనాలు
- కుప్పకూలిన ఆకాశహార్మ్యాలు, ఆస్పత్రులు
- పెచ్చుల్లా పైకిలేచిన ప్రధాన రహదార్లు
- భారత్, చైనాను తాకిన భూకంప ప్రభావం

## పేద ముస్లిం సోదరుడి నివాసంలో

# మంత్రి నారా లోకేష్ ఇఫ్తార్ విందు



- ఆకస్మికంగా ఇంటికి వెళ్లిన మంత్రి లోకేష్
- కుటుంబ సభ్యులతో కలిసి ఇఫ్తార్ విందు స్వీకరణ
- అనంతరం ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న మంత్రి లోకేష్
- ఇంటిని పరిశీలించి, కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న మంత్రి
- కుటుంబ బాధ్యత తీసుకుంటానని, ఇల్లు నిర్మించి ఇస్తానని హామీ
- మంత్రి లోకేష్ రాకతో ఆనందంలో ముస్లిం మైనార్టీ కుటుంబం

4



## 11 ఏళ్ల టెక్ పిడుగు అఖిల్‌కు మంత్రి లోకేష్ అభినందనలు

- ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్‌ని కలిసిన బాల మేధావి
- టెక్నాలజీలో అద్భుత ప్రతిభ కనబరుస్తున్నందుకు మంత్రి ప్రశంసలు

5

## మిర్చి రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

- వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు

10

## పోలవరానికి సైంధవుల్లా అడ్డుపడ్డ జగన్ ముఠా

- మొదటిసారి రాజశేఖరరెడ్డి, రెండోసారి జగన్ విధ్వంసానికి గురి చేశారు
- తిరిగి పట్టాలెక్కిస్తున్న సీఎం చంద్రబాబు
- నిర్వాసితులను అన్నివిధాలా ఆదుకుంటాం
- మంత్రి నిమ్మల స్పష్టీకరణ

13

# మా కుటుంబం ప్రజాసేవకే అంకితం

- మహిళల ఆర్థిక అభ్యున్నతి కోసమే సీఎం చంద్రబాబు డ్వాక్రా తెచ్చారు
- పథకాలు అమలు చేయకుండా మోసం చేసిన గత పాలకులు
- అందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం
- 3వ రోజు కుప్పం నియోజకవర్గ పర్యటనలో నారా భువనేశ్వరి

6



## రహదారుల అభివృద్ధికి మరో రూ.600 కోట్లు

- మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి వెల్లడి

14

## ఏపీలో నామినేటెడ్ పదవుల జాతర

- 47 ఏఎంసీలకు ఛైర్మన్ల ప్రకటన



## శరవేగంగా పీ4 ప్రారంభోత్సవ ఏర్పాట్లు

- ఉగాది రోజున కార్యక్రమానికి శ్రీకారం
- అమరావతిలో యుద్ధప్రాతిపదికన పనులు
- జిల్లాల నుంచి ప్రత్యేక బస్సుల ఏర్పాటు

9

# ఏఐ, డీప్ టెక్నాలజీ హబ్‌గా ఏపీ

- ఏపీ ఐటీ పాలసీ దేశానికే మార్గదర్శి
- ఐఐటీ మద్రాస్ భాగస్వామ్యంతో ఏపీలో 'క్వాంటమ్ వ్యాలీ'
- సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో భారతీయులు టాప్
- అమెరికా దేశంలోని ధనిక ప్రాంతాల్లో తెలుగు, తమిళులే అధికం
- ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు
- మద్రాస్ ఐఐటీలో జరిగిన సమ్మిట్‌కు హాజరైన సీఎం



చెన్నై (చైతన్య రథం): ఏపీ రాజధాని అమరావతిలో ఐఐటీ మద్రాస్ సహకారంతో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తామని, 1995లో హైదరాబాద్ హైటెక్ సిటీని స్థాపించినట్టే.. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌ను ఏఐ, డీప్ టెక్నాలజీకి కేంద్ర బిందువుగా మార్చుతామని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. భారతదేశంలో 65 శాతంమంది ఏఐ వినియోగిస్తున్నారని, ఇది ప్రపంచ సగటు 30 శాతంకన్నా అధికమన్నారు. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్‌వంటి కొత్త సాంకేతికతలో విద్యార్థులు ముందుండాలని సూచించారు. చెన్నైలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మద్రాస్‌లో జరిగిన ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్-2025కు సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సీఎం సమాధానమిచ్చారు.

## ప్రపంచం చూపు ఇక భారత్‌వైపే

1991లో వచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశ ముఖ చిత్రాన్ని పూర్తిగా మార్చేశాయి. చైనా ఆర్థిక సంస్కరణలతో ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. బ్రిటిష్ పాలకులు మనం దేశం నుంచి వెళ్తూవెళ్తూ ఇంగ్లీష్ భాషను మనకు వదిలేసి పోయారు. ఏపీలోని కోహినూర్ వజ్రాన్ని కూడా తీసుకెళ్లారు. టెలికాం రంగంలో అనేక మార్పులు వచ్చాయి. ఒకప్పుడు బీఎస్ఎన్ఎల్, వీఎస్ఎన్ఎల్ ఆధిపత్యం ఉండేది. సంస్కరణలు రావడంతో ప్రైవేట్ సంస్థలు కూడా టెలికాం రంగంలోకి వచ్చాయి. ఇదొక గేమ్ ఛేంజర్ అయింది. ప్రస్తుతం ప్రపంచం చూపు భారతదేశంవైపు మళ్లింది. రాబోయే రోజులంతా భారతదేశానివే. ఐఐటీ మద్రాస్ చాలా విషయాల్లో మొదటిస్థానంలో ఉంది. వివిధ రకాల ఆన్లైన్ కోర్సులు కూడా అందిస్తోంది. ఐఐటీ మద్రాస్ కొత్త ఆవిష్కరణలు, స్టార్టప్ అగ్నికుల్ కాస్మోస్, మైండ్ గ్రో టెక్నాలజీస్ వంటి స్టార్టప్‌ల్లో నూతన పరిశోధనలు భారతదేశాన్ని అంతరిక్షం, సెమీ కండక్టర్ రంగాల్లో ముందుండేలా చేస్తున్నాయి. ఇక్కడి స్టార్టప్‌లు దాదాపు 80శాతం సక్సెస్ అయ్యాయి. ఈ ఐఐటీలో తెలుగు రాష్ట్రాల విద్యార్థులు 40శాతం ఉన్నారు' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

'1995లో నేను ముఖ్యమంత్రి అయ్యాక బిల్‌గేట్స్‌ను కలవాలని అడిగినప్పుడు రాజకీయ నేతలతో సత్సంబంధాలు లేవని, కలవడం కుదరదన్నారు. అయినప్పటికీ ఆయనతో సమావేశం కావాలని ఒప్పించి దాదాపు 45 నిమిషాలు మాట్లాడాను. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ స్థాపించాలని బిల్‌గేట్స్‌ను కోరాను. ఇప్పుడు మైక్రోసాఫ్ట్‌కు తెలుగువాడైన సత్య నాదెళ్ల సీఈఓగా ఉన్నారు. 2014లో భారత్ పదో ఆర్థిక వ్యవస్థగా ఉండేది. ఇప్పుడు ఐదవ స్థానానికి ఎగబాకింది. మనమంతా మరింత కృషి చేస్తే ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుందని చంద్రబాబు వివరించారు.

## అక్కడ తెలుగు, తమిళులే ఎక్కువ

భారతదేశానికి జనాభా గొప్పవరం లాంటింది. మన దేశానికి ఇంకో 40ఏళ్ల దాకా జనాభా సమస్య ఉండదు. దక్షణ భారతదేశంలో కూడా జనాభాను పెంచాల్సి ఉంది.

అమెరికా దేశంలో అత్యధిక తలసరి ఆదాయం మన దేశీయులదే. అక్కడి ధనిక ప్రాంతాల్లోకి వెళ్లి చూస్తే తెలుగు, తమిళంవారే ఎక్కువమంది ఉంటారు. భారతీయులు సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ముందుంటారు. సిలికాన్ వ్యాలీ, నాసా, వాల్‌స్ట్రీట్‌లలో భారతీయుల ఆధిపత్యాన్ని సాధిస్తున్నారని చంద్రబాబు అన్నారు.

## ఎనర్జీ రంగంలో ఏపీ ముందు

ఆంధ్రప్రదేశ్ గ్రీన్ ఎనర్జీ రంగంలో అన్ని రాష్ట్రాలకంటే ముందుంది. భవిష్యత్తులో ఏపీ రూ.2 రూపాయలకే యూనిట్ విద్యుత్తు ఉత్పత్తి చేస్తుంది. భారతదేశం మొత్తం 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యం ఉంటే, ఇందులో 160 గిగావాట్లు ఒక్క ఏపీలోనే ఉత్పత్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించుకున్నాం. ఎనర్జీలో రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి 7.5 లక్షల ఉద్యోగాల సాధనే లక్ష్యంగా పెట్టుకున్నాం. ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ యూనిట్ స్థాపిస్తోంది. రిలయన్స్ బయోఎనర్జీ ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెడుతోంది. రాబోయే రెండేళ్లలో 20 లక్షల ఇళ్లపై రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటు చేస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు.

## ఏపీ ఐటీ పాలసీ దేశానికే మార్గదర్శి

అభివృద్ధి సాధించాలంటే సుస్థిర పాలన అవసరం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఐటీ విధానం దేశానికే మార్గదర్శకంగా నిలిచింది. ఏఐ వినియోగాన్ని మరింత ప్రోత్సహిస్తాం. భారతదేశం డేటా సేకరణలో ముందుంది. నేను చేతి వేలుకు పెట్టుకున్న రింగ్ నా ఆరోగ్యం ఎలా ఉందో కూడా ట్రాక్ చేస్తుంది.

ఆంధ్రప్రదేశ్‌ను ఇన్నోవేషన్‌కు కేంద్రంగా మార్చేందుకు సిద్ధంగా ఉన్నాం. ప్రూఫ్-ఆఫ్-కాన్సెప్ట్ అవకాశాలను కల్పిస్తాం. భారతదేశ ఆధునిక టెక్నాలజీ, సరైన నాయకత్వంతో అభివృద్ధి చెందుతుంది' అని సీఎం అన్నారు. ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి కామకోటి మాట్లాడుతూ... సైబరాబాద్ అభివృద్ధికి మార్గదర్శకుడు చంద్రబాబు నాయుడు అని ప్రశంసల వర్షం కురిపించారు.



















DEEP-TECH STARTUP HU
300+
STARTUPS
₹36000 Cr Valuation
₹1650 Cr Revenue (in FY
7000+ Jobs Created



చైతన్యరథం

## రంజాన్ వేళ పేద ముస్లిం సోదరుడి నివాసంలో

# మంత్రి నారా లోకేష్ ఇఫ్తార్ విందు

- ఆకస్మికంగా ఇంటికి వెళ్లిన మంత్రి లోకేష్
- సదరు కుటుంబ సభ్యులతో కలిసి ఇఫ్తార్ విందు స్వీకరణ
- అనంతరం ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న మంత్రి లోకేష్
- ఇంటిని పరిశీలించి, కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న మంత్రి
- కుటుంబ బాధ్యత తీసుకుంటానని, ఇల్లు నిర్మించి ఇస్తానని హామీ
- మంత్రి లోకేష్ రాకతో ఆనందంలో ముస్లిం మైనార్టీ కుటుంబం









మంగళగిరి (చైతన్యరథం): పవిత్ర రంజాన్ వేళ మంగళగిరిబస్టాండ్ సమీపంలోని పేద ముస్లింమైనార్టీ సోదరుడు షేక్ షహెన్నా నివాసాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శుక్రవారం రాత్రి ఆకస్మికంగా సందర్శించారు.షహెన్నా కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి లోకేష్ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.ముందుగా షహెన్నా నివాసానికి చేరుకున్న మంత్రి లోకేష్ వుధూ(కాళ్లు, చేతులు కడుక్కోవడం) నిర్వహించి ముస్లింత సంప్రదాయ కుఫీ టోపీ ధరించారు. అనంతరం సదరు ముస్లిం సోదరుడితో పాటు కుటుంబ సభ్యులకు పండ్లు తినిపించి ఉపవాస దీక్షను విరమింపజేశారు.అనంతరం కుటుంబసభ్యులతో కలిసి ఇఫ్తార్ విందు స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి లోకేష్ పాల్గొన్నారు.

### కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న మంత్రి లోకేష్

ఇఫ్తార్ విందు సందర్భంగా షహెన్నా నివసిస్తున్న ఇంటిని పరిశీలించి కుటుంబ సభ్యుల యోగక్షేమాలను మంత్రి నారా లోకేష్ అడిగి తెలుసుకున్నారు. షెహెన్నా తల్లిదండ్రు లు షేక్ జమాలుద్దీన్, రెహ్మాతున్నీసాలను ఆప్యాయంగా పలకరించి వారి బాగోగులు అడిగితెలుసుకున్నారు. ఏం పనిచేస్తారని జమాలుద్దీన్‌ను మంత్రి ప్రశ్నించగా తాను టైలర్ నని, 50 ఏళ్లుగా టైలరింగ్ వృత్తి చేసుకుని కుటుంబాన్ని పోషించానని, ఇప్పుడు తన వయసు 70ఏళ్లు పైబడటంతో ఆరోగ్యం సహకరించక ఇంటివద్దనే ఉంటున్నానని బదులిచ్చారు. కూటమి ప్రభుత్వం సకాలంలో అందించే రూ.4వేల వృద్ధాప్య పెన్షన్‌తోఎంతో భరోసా లభిస్తోందని చెప్పారు. పెన్షన్ ఒకటో తేదీనే అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని, దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా కూటమి ప్రభుత్వం వృద్ధాప్య పెన్షన్‌ను రూ.4వేలు అందిస్తోందని మంత్రి లోకేష్ చెప్పారు. ఎంతమంది సంతానం అని మంత్రి ప్రశ్నించగా.. తనకు ఆరుగురు కుమార్తెలు, ఒక కుమారుడని బదులిచ్చారు. అందరికీ వివాహాలు పూర్తయి, మనవళ్లు, మనవరాళ్లు ఉన్నారని బదులిచ్చారు. తన నలుగురు కుమార్తెలు మంగళగిరి పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటారని,ఇద్దరు కుమార్తెలు గుంటూరులో నివసిస్తారని బదులిచ్చారు. కుమారుడు షహెన్నా కష్టపడి పనిచేస్తాడని,అతనికి ముగ్గురు కుమార్తెలని చెప్పారు.



### ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతాం

జమాలుద్దీన్ మనవళ్లు, మనవరాళ్లను ఏం చదువుతున్నారని మంత్రి వాకబు చేశారు. తాము దగ్గరలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నామని బదులిచ్చారు. ఇష్టమైన సబ్జెక్ట్ ఏంటని ప్రశ్నిచంగా.. ఇంగ్లీష్ అని బదులిచ్చారు. అందరూ గర్వపడేవిధంగా చదవాలని మంత్రి వారిని ప్రోత్సహించారు. పిల్లలను చదివించే ఆర్థిక స్థోమత లేదని జమాలుద్దీన్ బదులివ్వగా.. ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ అవుట్స్ ఎక్కువగా ఉన్నాయని, పిల్లలను బాగా చదివించాలని, కనీసం 12వ తరగతి వరకు చదివిస్తే.. వృత్తి విద్య శిక్షణ ద్వారా హెల్త్ కేర్,పర్యాటక రంగాల్లో ఉద్యోగాలు లభిస్తాయని మంత్రి వివరించారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని, ఇంటర్ విద్య కరిక్యులమ్ లోనూ అనేకమార్పులు తీసుకువస్తున్నామని చెప్పారు.స్వచ్ఛతలో మంగళగిరిని నెం.1గా తీర్చిదిద్దుతామని.. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్‌వాటర్ పనులు మే నెలనుంచి ప్రారంభిస్తామని మంత్రి లోకేష్ తెలిపారు.

### కుటుంబ బాధ్యత తీసుకుంటా, ఇల్లు నిర్మించి ఇస్తా

షహెన్నా నివసిస్తున్న ఇంటిని మంత్రి నారా లోకేష్ పరిశీలించారు. సెంటు స్థలంలో ఇప్పుడుంటున్న రేకుల ఇంటిని తన తండ్రి నిర్మించి ఇచ్చారని, ఇరుకుగా మారడంతో ఇబ్బందులు పడుతున్నామని మంత్రి లోకేష్ దృష్టికి జమాలుద్దీన్ తీసుకొచ్చారు. దీనిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ.. కుటుంబ బాధ్యత తాను తీసుకుంటానని, నూతన ఇల్లు నిర్మించి ఇస్తానని, దిగులుపడవద్దని హామీ ఇచ్చారు. పిల్లలను బాగా చదివించాలని, ఉద్యోగాలు కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు. దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ అని, ఈ మాసంలో ముస్లిం సోదరులు కఠిన ఉపవాస దీక్షలు ఆచరిస్తారన్నారు. తాను పుట్టిపెరిగింది హైదరాబాద్ లోనని, హలీమ్‌ను ఇష్టంగా తింటామని చెప్పారు. తమ ఇంటిని సందర్శించి.. మంత్రి నారా లోకేష్ ఇఫ్తార్ విందు స్వీకరించడంపై షహెన్నా, కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం షహెన్నా కుటుంబానికి మంత్రి నారా లోకేష్ పవిత్ర ఖురాన్ గ్రంథంతో పాటు రంజాన్ బహుమతిని అందజేశారు.







# నేడు టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- పార్టీ కేంద్ర కార్యాలయంలో జెండా ఆవిష్కరించనున్న సీఎం చంద్రబాబు
- పాల్గొననున్న పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, నేతలు

అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం 9 గంటలకు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయాధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పార్టీ జెండా ఆవిష్కరించి పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావుకి పుష్పాంజలి ఘటించి 43 వ పార్టీ ఆవిర్భావ సభను ప్రారంభిస్తారు. ఈ వేడుకల్లో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస యాదవ్, పొలిట్‌బ్యూరో సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నేతలు పాల్గొంటారు. ఈ 43 ఏళ్లలో టీడీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం వంటి అంశాలపై నాయకులు ప్రసంగిస్తారని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ తెలిపారు.




# 11 ఏళ్ల టెక్ పిడుగు అఖిల్‌కు మంత్రి నారా లోకేష్ అభినందనలు



- ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్‌ని కలిసిన బాల మేధావి
- టెక్నాలజీలో అద్భుత ప్రతిభ కనబరుస్తున్నందుకు మంత్రి ప్రశంసలు

ఉండవల్లి (చైతన్యరథం): రాష్ట్రానికి చెందిన 11 ఏళ్ల టెక్ పిడుగు అఖిల్ ఆకెళ్ల శుక్రవారం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను కలుసుకున్నారు. ఉండవల్లిలోని నివాసంలో తన తండ్రితో కలిసి మంత్రి నారా లోకేష్‌తో సమావేశమయ్యారు. యూకేలో విద్యను అభ్యసిస్తున్న 11 ఏళ్ల అఖిల్.. చిన్న వయసులోనే టెక్నాలజీ రంగంలో అద్భుత ప్రతిభను కనబరుస్తున్నాడు. ఈ రంగంలో ఎన్నో మైలురాళ్లను సాధించాడు. మైక్రోసాఫ్ట్ ధృవీకరించిన అజ్యూర్, డేటా, సెక్యూరిటీతోపాటు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఫౌండేషన్ కోర్సుల్లో సర్టిఫికేషన్లు పొందాడు. యూకేలో నిర్వహించిన పలు టెక్ సమ్మిట్‌ల్లో పాల్గొన్నాడు. అమరావతిలో జరగనున్న సమాచార, సాంకేతిక అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు అఖిల్ ఆసక్తి చూపించడంతో త్వరలోనే కలుస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం అఖిల్‌ను కలుసుకున్నారు. టెక్నాలజీలో అద్భుత ప్రతిభను కనబరుస్తున్న అఖిల్ ను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు.



కుప్పం పాతపేటలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయాన్ని సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి శుక్రవారం సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.







కుప్పం నియోజకవర్గంలోని రామకుప్పం మండలం రాజుపేటలో మహిళలతో సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి సమావేశమయ్యారు. నియోజకవర్గంలోని 2 వేల మంది మహిళలకు త్వరలో ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇస్తామని భువనేశ్వరి హామీ ఇచ్చారు.



# మా కుటుంబం ప్రజాసేవకే అంకితం





- మహిళల ఆర్థిక అభ్యున్నతి కోసమే సీఎం చంద్రబాబు డ్వాక్రా తెచ్చారు
- పథకాలు అమలు చేయకుండా మోసం చేసిన గత పాలకులు
- అందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం
- 3వ రోజు కుప్పం నియోజకవర్గ పర్యటనలో నారా భువనేశ్వరి

కుప్పం(చైతన్యరథం): ప్రజాసేవకే తమ కుటుంబం అంకితమైందని సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి స్పష్టం చేశారు. మహిళల ఆర్థిక అభ్యున్నతికి సీఎం చంద్రబాబు అధికప్రాధాన్యత ఇస్తున్నారని, అందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందన్నారు. గత పాలకులు సంక్షేమ పథకాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారన్నారు. 3వ రోజు కుప్పం నియోజకవర్గం పర్యటనలో భాగంగా శుక్రవారం శాంతిపురం మండలం నక్కలపల్లి, రామకుప్పం మండలం కొంగనపల్లిలో నారా భువనేశ్వరి పర్యటించారు.నక్కలపల్లిలో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. గ్రామంలోని రాముల వారి ఆలయంలో ప్రత్యేక పూజలుచేశారు. అనంతరం మల్బరీ తోటలను నారా భువనేశ్వరి పరిశీలించారు. ఆ తర్వాత పట్టు పరిశ్రమలను సందర్శించారు. పట్టు పురుగుల నుంచి దారం తయారీ విధానంపై అక్కడి రైతులను అడిగి తెలుసుకున్నారు.

## పట్టు మహిళా రైతులతో భేటీ

నక్కలపల్లిలో పట్టు మహిళా రైతులతో సమావేశ మైన నారా భువనేశ్వరి మట్లాడుతూ మహిళలు భయాన్ని వదిలి ధైర్యంగా ముందడుగు వేస్తే సాధించ లేనిది ఏమీ లేదన్నారు. నిజం గెలవాలి యాత్ర చేయ డానికి నేను భయపడ్డాను.నిత్యం ప్రజా సేవలో ఉండే చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు మేము చాలా బాధపడ్డాము. ఆ సమయంలో ప్రపంచంలోని తెలుగువారంతా ఆయనకు మద్దతుగా నిలబడ్డారు. టీడీపీ కుటుంబసభ్యులు ముఖ్యంగా మహిళలు అందించిన ప్రోత్సాహం, ధైర్యంతో నేను యాత్రను కొనసాగించాను. యాత్ర చేసేప్పుడు అన్నివర్గాల ప్రజ లను కలిసే అవకాశం, వారి కష్టసుఖాలను ప్రత్యక్షం చూసే అవకాశం నాకు కలిగింది. చంద్రబాబు మహిళల కోసం రూపొందించి అమలు చేసిన పథకా ల గురించి వారు నాకు చెబుతుంటే ఆశ్చర్యపోయా నని భువనేశ్వరి తెలిపారు.



## ఎలీప్ ద్వారా మహిళలకు నాణ్యమైన శిక్షణ

మహిళలను ఆర్థికంగా బలోపేతంచేయడం కోసం సీఎం చంద్రబాబు 32ఏళ్ల క్రితం ఎలీప్‌ను స్థాపించారు. దీని ద్వారా ఎంతోమంది మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగడమే కాకుండా పదిమందికి ఉపాధి కల్పించే స్థాయికి వెళ్లారు. ఇదే ఎలీప్‌ను ఇప్పుడు మన కుప్పంలో ఏర్పాటు చేశాం.నేను కుప్పం నియోజకవర్గ మహిళలను కోరేది ఒక్కటే. ఎలీప్ ద్వారా నాణ్యమైన శిక్షణ పొంది పారిశ్రామికవేత్తలుగా ఎదగండి. అలాగే చంద్రబాబు స్థాపించిన డ్వాక్రా ద్వారా మహిళలు ఆర్థికంగా ఉన్నతి సాధించాలని కోరుకుంటున్నాను. బ్యాంకు రుణాలను డ్వాక్రా మహి ళలు సద్వినియోగం చేసుకోవాలి. పేదరికం లేని సమాజం సీఎం చంద్రబాబు లక్ష్యం. పేదలందరికీ సొంతిళ్లు, ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నారా భువనేశ్వరి సూచించారు.







కుప్పం నియోజకవర్గ పర్యటనలో మూడోరోజు శుక్రవారం శాంతిపురం మండలం నక్కలపల్లిలో మల్బరీ తోటలను నారా భువనేశ్వరి పరిశీలించారు. అనంతరం పట్టు పరిశ్రమలను సందర్శించారు. పట్టు పురుగుల నుంచి దారం తయారీ విధానం గురించి అక్కడి రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టు మహిళా రైతులతో సమావేశమయ్యారు.







కుప్పంలో ముస్లిం సోదరీమణులతో కలిసి నారా భువనేశ్వరి శుక్రవారం ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.









సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి కుప్పం పర్యటనలో భాగంగా మూడోరోజు శుక్రవారం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు.








## ఆనాటి ఎన్టీఆర్ పథకాలు..

# యావద్భారతావనికే ఆదర్శం!

### 29-3-2025న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం సందర్భంగా..

1982 మార్చి 29న.. సరిగ్గా 43 ఏళ్ల క్రితం తెలుగు దేశం పార్టీని స్థాపించి ప్రజా జీవితంలోకి అడుగుపెట్టి తెలుగు ప్రజల చరిత్రను సుసంపన్నం చేసిన మహనీయుడు ఎన్టీఆర్. సమాజమే దేవాలయం- పేద ప్రజలే దేవుళ్లు అన్న వినూత్న రాజకీయ సిద్ధాంతాన్ని ఆవిష్కరించి పేదలు, బడుగు బలహీన అట్టడుగు వర్గాల సంక్షేమానికి ఎన్నో అమూల్యమైన సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించి పేదల దశను మార్చిన అరుదైన పాలకుడు. ఆనాటి ఎన్టీఆర్ పథకాలు నేడు యావద్భారతావనికే ఆదర్శంగా నిలుస్తున్నాయి. నేడు అన్ని రాజకీయ పక్షాలు ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు, సంస్కరణలు అమలు చేయాల్సిన అనివార్యతను కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్. రాజకీయాల్లో ఉన్నది పుష్కరకాలమే అయినా ఎన్టీఆర్ తెచ్చిన పథకాలు నేడు దేశవ్యాప్తంగా అమలు చెయ్యడం గర్వకారణం. సంక్షేమ రాజ్యానికి బలమైన పునాదులు వేసి పేదల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన దేవుడు ఎన్టీఆర్. పాలన సంస్కరణల్లో కొత్త ఒరవడి తెచ్చి అభివృద్ధికి బాటలు వేసిన దార్శనికుడు. దేశ రాజకీయ చరిత్రలో ఎందరో రాజకీయ నాయకులు తెరమరుగైపోయారు. నాడు ఎన్టీఆర్ అమలు చేసిన పాలసీలను ఆదర్శంగా తీసుకొని నేడు దేశవ్యాప్తంగా అమలు చెయ్యడం ఆయన దూరదృష్టికి నిదర్శనం. అసలు ప్రజలకు ఏంకావాలో ఆలోచించి ఆ సిద్ధాంతాన్ని ఆవిష్కరించిన ఆదర్శనాయకుడు. పోరాడి తెచ్చుకొన్న స్వాతంత్ర్యానికి నిర్వచనం ఇవ్వాలన్నదే ఎన్టీఆర్ ఆశయం. అందుకు పూజ్య బాపూజీ కన్న కలలకు వాస్తవరూపం ఇచ్చేందుకు ఆయన తెచ్చిన పాలనా సంస్కరణలే తార్కాణం. ఆనాడు తెచ్చిన సంస్కరణలు, పాలీసలు ఆయనను గొప్ప రాజనీతిజ్ఞుడిగా నిలబెట్టాయి. నాడు కాంక్లేవ్‌ల రూపంలో ప్రతిపక్షాలను ఏకంచేసే బృహత్తర యత్నానికి శ్రీకారం చుట్టారు. ఈనాటి దేశ సంకీర్ణ రాజకీయ వ్యవస్థ యావత్తూ ఆనాడు ఎన్టీఆర్ వేసిన పునాది ఫలితమేనని చెప్పాలి.

దేశంలో మొదటిసారి పేదవారి సంక్షేమం గురించి ఆలోచించిన మానవతావాది ఎన్టీఆర్. మధ్యాహ్న భోజన పథకం, 2 కిలోల బియ్యం పథకం, సింగిల్ విండో విధానం, ఆస్తిలో స్త్రీలకు హక్కు, పేదలకు పక్కా ఇళ్లు, వృద్ధాప్య పింఛన్లు, జనతా వస్త్రాలు పంపిణీ, పటేల్- పట్వారీ వ్యవస్థ రద్దు, పద్మావతి విశ్వవిద్యాలయం ఏర్పాటు, మహిళల కోసం విద్యాసంస్థలు, విద్య మరియు ఉద్యోగాలలో మహిళలకు రిజర్వేషన్లు, జనాభాలో 50శాతమున్న వెనుకబడిన వర్గాలకు రాజకీయాల్లో పురోగతి, షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీలు), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీలు) కోటా పెంపు, మరియు మైనారిటీలకు ప్రత్యేక సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు, నీటిపారుదల ప్రాజెక్టులు, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడం, ఉపాధి కల్పించడం, రైతులకు రాయితీలు, వ్యవసాయోత్పత్తులకు కనీస మద్దతు ధర, డ్వాక్రా గ్రూపులు, తెలుగువారి జీవన ప్రమాణాలు పెరుగుదలకు ఏంతో కృషి చేశారు ఎన్టీఆర్. నాటి రూ.2 కిలో బియ్యం పథకం నేడు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆహార భద్రత పథకమైంది. వృద్ధుల, వితంతువుల పెన్షన్లకు శ్రీకారం చుట్టి ఆనాడు 30 రూపాయలు పింఛను అందించగా, నేడు దేశమంతా అన్ని ప్రభుత్వాలు పెన్షన్ల పథకాన్ని అమలు చేస్తున్నారు. పేదవారి ఇళ్ల నిర్మాణం కోసం ఇంటికి రూ.300- 500 మాత్రమే ఖర్చు చేసేవారు. నాలుగు వెదురు బొంగులు, తాటాకులు ఇచ్చి గుడిసెలు వేయించేవారు. కానీ ఎన్టీఆర్ పేదలందరికీ పక్కా ఇళ్లు నిర్మించి కాలనీలు ఏర్పాటు చేసి నీడ




కల్పించారు. నాటి ఎన్టీఆర్ పక్కా ఇళ్ల నిర్మాణ పథకం నేడు దేశంలోనే ఆదర్శంగా నిలిచి దేశంలో పేదలకు శాశ్వత పక్కా గృహనిర్మాణ పథకం అమలు జరుగుతుంది. మహిళా సాధికారతకు పెద్దపీట వేశారు. తండ్రి ఆస్తిలో సమానహక్కు కల్పించడం ద్వారా నారీలోకం మనసుల్లో అన్నగా కొలువు దీరారు. వరకట్న సమస్యను రూపుమాపేందుకు, సంఘంలో మహిళలకు గౌరవం కల్పించేందుకు ఈ చట్టం తెచ్చారు. నాడు ఎన్టీఆర్ 1984లో ఆ చట్టం చేస్తే నేడు కేంద్ర ప్రభుత్వం అలాంటి చట్టం తేవడానికి మరో 40 ఏళ్లు పట్టిందంటే ఆయన దూరదృష్టి ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు. మహిళా సంక్షేమానికి ఎన్టీఆర్ హయాంలో ప్రవేశపెట్టిన పథకాలు చరిత్రాత్మకమయ్యాయి. ప్రభుత్వ ఉద్యోగాల్లోనూ మహిళలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత ఆయనదే. పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటు, వారు చేయదగిన ప్రభుత్వోద్యోగాల్లో 30శాతం వారికే సంక్రమించేటట్టు కేటాయించారు. ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థినులకు 33శాతం రిజర్వేషన్ కల్పించారు. నేడు పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందింది. పటేల్, పట్వారీ వ్యవస్థను నిర్మూలించి తెలంగాణ ప్రజలకు నిజమైన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కల్పించారు. ఏపీలో కరణం, మునుసుబు వ్యవస్థను రద్దు చేశారు.

ఇంజినీరింగ్, వైద్య కళాశాలల్లో ప్రవేశాలకు ఎంసెట్ విధానాన్ని తీసుకువచ్చారు ఎన్టీఆర్. వృత్తి విద్యా కళాశాలల్లో క్యాపిటేషన్ ఫీజు రద్దు చేశారు. సీట్లు అమ్ముకోవడాన్ని నిషేధించారు. వాటిలో ప్రవేశాలకు ప్రతిభే కొలబద్ద కావాలన్నారు. దానినే నేడు దేశమంతా అమలు చేస్తున్నారు. గ్రామీణ ప్రజల వైద్య సౌకర్యాల కల్పనకు మండలస్థాయిలో పీహెచ్‌సీలతోపాటు, 30- 50-100 పడకల ఆసుపత్రులు నిర్మించడంతోపాటు నిమ్స్‌ను సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్చి దేశంలోనే మొట్టమొదటి సూపర్ స్పెషాలిటీ అత్యున్నత వైద్య సేవలను ప్రజలకు అందించారు. ప్రజారోగ్య రంగంలో హెల్త్ యూనివర్సిటీ వైద్య విధాన పరిషత్ ఏర్పాటు, ప్రభుత్వ వైద్యులు ప్రైవేటు ప్రాక్టీస్ చెయ్యడాన్ని నిషేధించారు. ప్రభుత్వం దగ్గర జీతం తీసుకొంటూ తమ ప్రైవేటు క్లినిక్కులకు పేషంట్లను రప్పించుకొని సొంత వ్యాపారం చేసుకొనేవారు. విద్యాసంస్కరణలు, అట్లాగే ప్రభుత్వ పాఠశాలల్లో పాఠాలు చెప్పే టీచర్లు కొందరు ప్రైవేటు ట్యూషన్లపై మక్కువ చూపుతూ తమ బాధ్యతను విస్మరిస్తున్నారని గ్రహించిన ఎన్టీఆర్ ప్రభుత్వ టీచర్లు ట్యూషన్లు చెప్పడాన్ని నిషేధించారు. వెనుకబడిన వర్గాల విద్యార్థులకు సాంఘిక సంక్షేమ వసతిగృహాలను ఏర్పాటు చేశారు. దేశంలోనే తొలిసారిగా మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. ప్రజలవద్దకు పరిపాలన అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ఏసీ గదులకే పరిమితమైన పాలనను ప్రజలవద్దకు చేర్చారు. బ్రిటీష్ పెత్తందారీ వ్యవస్థకు వారసత్వంగా వున్న తహసీల్దార్ వ్యవస్థను రద్దుచేసి ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేశారు. ప్రజలు వివిధ పనుల కోసం వివిధ ఆఫీసుల చుట్టూ తిరిగి తమ సమయం వృథా చేసుకోకుండా ప్రభుత్వ కార్యాలయాలన్నిటినీ ఒకే చోటకి చేర్చారు. సహకార వ్యవస్థకు సంపూర్ణమైన ప్రతిపత్తి, రైతులకు ప్రయోజనం చేకూర్చే ఏకగవాక్ష విధానంను ఏర్పాటు చేశారు. పేదవాడి తలుపుతట్టి మీ సమస్యలేంటని తెలుసుకుని వాటిని పరిష్కరించాలన్న భావంతోనే అధికార వికేంద్రీకరణ చేపట్టారు. 1985 మే 25న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మాండలిక వ్యవస్థ మొగ్గ తొడిగింది. 305 తాలూకాలు, 1,084 రెవెన్యూ ఫిర్కాలను రద్దు చేస్తూ. 1,104 రెవెన్యూ మండలాలు ఏర్పాటు చేశారు. మండలం యూనిట్‌గా గ్రామాల అభివృద్ధికి బాటలు వేశారు. ప్రతి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశువైద్యశాల, వాణిజ్య బ్యాంక్, ప్రాథమిక సహకార పరపతిసంఘం, పోలీస్ స్టేషన్, జూనియర్ కళాశాల, సబ్‌ట్రెజరీ తదితర ప్రభుత్వ కార్యాలయాలు ఉండేలా రూపకల్పన చేశారు. వ్యవసాయానికి ఉపయోగించే విద్యుత్తును హార్స్‌పవర్ రూ.50 చొప్పున ఇచ్చారు. చిన్న, సన్నకారు రైతులకు భూమి శిస్తు రద్దు చేశారు. తెలుగు గ్రామీణ క్రాంతిపథం ద్వారా బోర్లు, బావులు, చెరువుల్ని తవ్వించారు. అందులో 50శాతం ఖర్చు ప్రభుత్వమే భరించింది. వాగులు, వంకల ద్వారా వృథా అవుతున్న నీటిని పొలాలకు మళ్లించే వందలాది ఎత్తిపోతల పథకాల్ని రైతులే నిర్మించుకున్నారు. సింగిల్ విండో సిస్టమ్ ద్వారా రైతులకు రుణాలు, ఎరువులు అందేలా చర్యలు తీసుకున్నారు.

రాజకీయాలంటే తెలియని అట్టడుగువర్గాల వారికి విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పెంచడంతోపాటు, స్థానికసంస్థల ఎన్నికల్లోనూ రిజర్వేషన్ అమలు చేశారు. సామాన్యులు కూడా మండలాధ్యక్షులుగా, జిల్లాపరిషత్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. గ్రామస్థాయిలోనూ బీసీలు స్వతంత్రంగా ఎదిగేలా ప్రోత్సాహమిచ్చారు. 1986 జూలైలో మురళీధర్రావు కమిషన్ నివేదిక అమలుకు ఉత్తర్వులిచ్చారు. ఈ కమిషన్ నివేదిక ప్రకారం రాష్ట్రంలో బీసీలకు విద్య, ఉద్యోగ రిజర్వేషన్లను 25శాతం నుంచి 44శాతానికి పెంచారు. హైకోర్టు తీర్పుతో ఇది అమలుకు నోచుకోక పోయినా బీసీల్లో చైతన్యం నింపింది. 1986లో ఒకే సారి బీసీ విద్యార్థులకు 300వసతిగృహాలు ఏర్పాటు చేశారు. వారికి ఉపకారవేతనాలను రెట్టింపు చేశారు. 220 గురుకుల పాఠశాలలు ప్రారంభించి పేద విద్యార్థులకు గురుకుల విద్యను అందించారు. గురుకుల పాఠశాలలు నిర్మించి ఎస్సీ, ఎస్టీ, బీసీ పేదలకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించి ఆదర్శంగా నిలిచారు ఎన్టీఆర్. బడికి వెళ్లే విద్యార్థులు ఆకలితో ఉండకూడదని మధ్యాహ్న భోజన పథకం అమలు చేశారు. గిరిజనుల సంక్షేమానికి ఎన్టీఆర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. గిరిజన ప్రాంతాల్లో అన్ని చిన్న ఉద్యోగాలు వారికే చెందేలా నిర్ణయాలు తీసుకున్నారు. ఐటీడీఏలను బలోపేతం చేసి, ఐఏఎస్ అధికారుల్ని ప్రాజెక్టు అధికారులుగా నియమించారు. గిరిజనుల భూమి వారికే చెందుతుంది. గిరిజన ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయటానికి నీటి వనరులకు నిధుల కేటాయింపు, గిరిజనులకు గిరిజనులే ఉపాధ్యాయులుగా వేయి పాఠశాలలు నిర్మించారు. గిరిజన ప్రాంతాల్లో గిరిజనులకు ఇళ్ల నిర్మాణం, ప్రతి గిరిజనుడికి అందుబాటులో వైద్య సౌకర్యం కల్పించారు. రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్లను 14 శాతం నుంచి 15 శాతానికి, ఎస్టీ రిజర్వేషన్లను 4 నుంచి 6 శాతానికి పెంచారు. స్వచ్ఛభారత్ అంటూ మరుగుదొడ్ల నిర్మాణానికి ఇవాళ అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. కానీ నాలుగు దశాబ్దాల క్రితమే గ్రామీణ ప్రాంతాల్లో ఆడపడుచులకు మరుగు దొడ్ల సౌకర్యం కల్పించేందుకు గ్రామీణ బహిర్ ప్రదేశ పథకాన్ని ప్రవేశపెట్టారు ఎన్టీఆర్. ప్రజలకు ఎంత మాత్రం ప్రయోజనకారిగా లేని శాసనమండలిని రద్దు చెయ్యడంకూడా సాహసోపేతమైన నిర్ణయమే. ఆయన తీసుకొన్న కొన్ని నిర్ణయాలు, చేసిన ప్రతిపాదనలు ఆయనను గొప్ప రాజనీతిజ్ఞుడిగా నిలబెట్టాయి. రాష్ట్రాలలో గవర్నర్ల పాత్రపై ఆయన జాతీయస్థాయిలో చర్చ జరిగే విధంగా గవర్నర్ల వ్యవస్థను రద్దుచేయాలని కోరారు. నిధులు కోసం పదేపదే ఢిల్లీ వెళ్లి దేబిరించాల్సిన దుస్థితి అవసరం లేదని, రాష్ట్రాలకు అందవలసిన న్యాయమైన హక్కులను, నిధులను హరించే అధికారం కేంద్రానికి లేదని, ఆయన చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్త చర్చకు దారితీసాయి. కేంద్రం-రాష్ట్రాల మధ్య సంబంధాలను ఆదాయ వాటాలను పునఃపరిశీలించడానికి సర్కారియా కమిషన్ ఏర్పాటు చేయడం ఎన్టీఆర్ చూపిన చొరవే కారణం. ఇలా చెప్పుకొంటూ పోతే ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ కీర్తి కిరీటంలో ఎన్నో కలికితురాయిలు కనిపిస్తాయి.

దేశవ్యాప్తంగా రైతులకు పదివేలలోపు రుణాలను రద్దుచేసేందుకు ఉపప్రధాని దేవీలాల్‌ను ఎన్టీఆర్ ఒప్పించారు. రైతు రుణమాఫీ నేడు అనేక రాష్ట్రాల్లో అమలు జరుగుతుంది. అవినీతి అంతానికి లోక్‌పాల్ బిల్లు, ప్రసారభారతి బిల్లు ఆమోదించారు. అంబేద్కర్‌కు భారతరత్న ప్రకటించడ, ఆయన చిత్రపటాన్ని పార్లమెంటరీ హాలులో ఆవిష్కరింపచేశారు. రైతులకు చేయుత, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ విద్యుదీకరణ, పంచాయితీరాజ్ సంస్థలకు హెచ్చు అధికారాలు, విద్యావిధానంలో మౌలిక మార్పులు, పోలీసుశాఖ ప్రక్షాళన, వైద్య ఆరోగ్య సేవలు, సకాలంలో ప్రాజెక్టుల నిర్మాణం, మహిళాభ్యుదయం, కేంద్ర-రాష్ట్ర సంబంధాలు, ఎన్నికల సంస్కరణలు, గృహవసతికి ప్రాధాన్యం, సెక్యులర్ విధానం, అంతర్జాతీయ దృక్పథంవంటి కార్యక్రమాలతో కూడిన ప్రణాళికలతో ఎన్టీఆర్ పరిపాలన సాగింది. రాజకీయ, ఆర్థిక,సామాజిక విప్లవం మొదలై, విలువల అంకురార్పణతో పాలనారంగంలో సమూల మార్పులు జరిగాయి. సంక్షేమం, అభివృద్ధి, పేదరిక నిర్మూలన, లౌకికవాదం, సామాజిక న్యాయం వంటి మహోన్నత లక్ష్యాలతో, అద్వితీయమైన, అసాధ్యమైన, అనిర్వచనీయమైన ప్రతిభాపాటాలు ప్రదర్శించిన నాయకుడు ఎన్టీఆర్. తెలుగు నేలను ఎంతోమంది ముఖ్యమంత్రులు పాలించారు. కానీ ఈ శతాబ్దం నాది అని మహాకవి శ్రీశ్రీ అన్నట్టుగా రాజకీయాల్లో ఎన్టీఆర్ తనదైన శకాన్ని సృష్టించుకున్నారు. ఏదేమైనా నాడు ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలే నేడు యావద్భారత దేశానికి ఆదర్శంగా నిలవడం గర్వకారణం.

**- తొండపు దశరథ జనార్ధన్,**
టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు

చైతన్యరథం



# శరవేగంగా పీ4 ప్రారంభోత్సవ ఏర్పాట్లు

- ఉగాది రోజున కార్యక్రమానికి శ్రీకారం
- అమరావతిలో యుద్ధప్రాతిపదికన పనులు
- 13 వేల మందికిపైగా పాల్గొనేలా చర్యలు
- జిల్లాల నుంచి ప్రత్యేక బస్సుల ఏర్పాటు


అమరావతి(చైతన్యరథం): సచివాలయం వెనుక పీ4 విధానాన్ని ఈనెల 30న ఆదివారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి చంద్రబాబు లాంచనంగా ప్రారంభించనున్న నేపథ్యంలో అందుకు సంబంధించి ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. పీ4 (ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజల,భాగస్వామ్యం)తో సమాజంలోని పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ఈ కార్యక్ర మాన్ని చేపట్టడం జరుగుతోంది. ముఖ్యంగా సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న 10శాతం మంది అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేదలను దత్తత తీసుకుని వారికి అండగా నిలిచి పేదరికం నుంచి పైకి తీసుకురావాలనే ఆశయంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటికే ఈ పీ4 విధానంపై ప్రభుత్వం ప్రజల నుంచి సూచనలు, సలహాలు స్వీకరిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న పీ4 ప్రారంభోత్సవ కార్య క్రమానికి ఉగాది నాడు అమరావతి వేదికగా నిలవనుంది. 30న సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు ఈ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి వచ్చే వారందరినీ ఆదివారం మధ్యాహ్నం 3 గంటల లోపు వేదిక వద్దకు తీసుకువచ్చేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. ఈ కార్యక్రమం కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి స్వయం సహాయక సంఘాలు, విద్యార్థులు, రైతులు, ఉపాధి కూలీలను ఆహ్వానించి ప్రత్యేక బస్సుల్లో వచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు. సుమారు 13 వేల మందిని ఈ కార్యక్రమానికి తరలించనుండగా సమీప జిల్లాలైన ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల నుంచి సుమారు 7 వేల మంది, పల్నాడు, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల నుంచి కనీసం 500 మంది వంతున మిగతా జిల్లాల నుంచి 300 మంది వంతున, దూరప్రాంత జిల్లాలైన మన్యం, అల్లూరి సీతారామరాజు, చిత్తూరు, అన్నమయ్య, కర్నూల్, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల తీసుకురానున్నారు. ఇందుకు అవసరమైన ఆర్టీసీ బస్సులను ఆయా జిల్లాల నుంచి అందుబాటులో ఉంచారు. బస్సులు ద్వారా సురక్షితంగా కార్యక్రమానికి తీసుకు వచ్చి తిరిగి గమ్య స్థానాలకు చేర్చేందుకు వీలుగా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. ప్రజలను తరలించే ప్రక్రియను రాష్ట్రస్థాయి నుంచి ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు రాష్ట్రస్థాయిలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ హరినారాయణను మరో ముగ్గురు ఉన్నతాధికారులను ప్రభుత్వం ప్రత్యేకంగా నియమించింది. అలాగే ప్రతి జిల్లాకు ఒక నోడల్ అధికారిని, ప్రతి బస్సుకు ఒక లైజన్ అధికారిని నియమించారు. అమరావతికి సమీప జిల్లాల నుంచి తర లించే వారిని అదేరోజు ఉదయం బయలుదేరే విధంగా చూసుకుని వారికి అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజన ఏర్పాట్లు, దూరప్రాంత జిల్లాలకు చెందిన వారు ఒక రోజు ముందే బయలుదేరాల్సి ఉన్నందున రెండురోజులకు తగిన వసతి ఏర్పాట్లు చేయ నున్నారు. కాగా సభావేదిక వద్ద ఇప్పటికే ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. ముఖ్యంగా సభా ప్రాంగణంలో వాటర్ ప్రూఫ్ జెర్మన్



టెంట్లు ఏర్పాటు, గ్రౌండ్ చదును చేసే ప్రక్రియ జరుగుతోంది. అలాగే సభా వేదిక వద్ద పనులు, వీఐపీలు, ఇతర వాహనాల పార్కింగ్ తదితర ప్రాంతాలను ఎక్స్‌కవేటర్‌లతో చదును చేసే పనులను యుద్ధప్రాదిపతికన చేస్తున్నారు.





చైతన్యరథం

## తానా సభలకు మంత్రి పార్థసారథికి ఆహ్వానం



విజయవాడ(చైతన్యరథం): అమెరికాలోని డెట్రాయిట్‌లో జూలై 3, 4, 5 తేదీలలో జరిగే తానా మహాసభలకు హాజరుకావాలని గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల మంత్రి కొలుసు పార్థసారథికి మహాసభల ఆహ్వాన కమిటీ ఆహ్వాన పత్రాన్ని అందజేసింది. శుక్రవారం ఆహ్వాన కమిటీ సభ్యులు పాతూరి నాగభూషణం, జయరాం కోమటి, శ్రీనివాస్ చందు తదితరులు విజయవాడ మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిసి మహాసభలకు తప్పకుండా హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. మహాసభలు ఘనంగా జరగాలని, ఈ కార్యక్రమానికి హాజరుకావడానికి ప్రయత్నం చేస్తానని మంత్రి కమిటీ సభ్యులకు తెలిపారు.

## త్వరితగతిన గృహనిర్మాణాలు పూర్తి చేయాలి



- మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశం
- శాఖ ఉద్యోగుల జేఏసీ డైరీ ఆవిష్కరణ

విజయవాడ(చైతన్యరథం):రాష్ట్రంలో గృహనిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయడానికి కృషి చేయాలని గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి ఆ శాఖ సిబ్బందిని ఆదేశించారు. గృహనిర్మాణ శాఖ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ రూపొందించిన 2025డైరీని శుక్రవారం విజయవాడలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఇళ్లను వచ్చే సంవత్సరం మార్చిలోగా పూర్తి చేయాల్సి ఉన్నందున లబ్ధిదారులలో అవగాహన కల్పించి నిర్మాణాలు పూర్తి చేసేలా కృషి చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఉద్యోగులు కూడా ప్రభుత్వ ప్రాధాన్యతలను గుర్తించి పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రాజబాబు, ఉద్యోగుల జేఏసీ చైర్మన్ ఓ.భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి దాశరథిశర్మ, గృహ నిర్మాణ సంస్థ చీఫ్ ఇంజినీర్ పద్మనాభం, సూపరింటెండెంట్ ఇంజనీర్లు జయరామాచారి, కృష్ణయ్య, జేఏసీ నాయకులు మల్లిఖార్జునరావు, వివిధ జిల్లాలకు చెందిన యూనియన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మిర్చి రైతులకు అండగా కూటమి ప్రభుత్వం



- గిట్టుబాటు ధరలకు చర్యలు తీసుకోవాలి
- కోల్డ్ స్టోరేజీల్లో సరుకుపై రుణాలు ఇవ్వాలి
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- గుంటూరు మిర్చి యార్డు సమస్యలపై సమావేశం

అమరావతి(చైతన్యరథం): సచివాలయంలో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ఉన్నతా ధికారులు, బ్యాంకర్లు, కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యాలతో వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమావేశమయ్యారు. వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, మార్కెటింగ్ శాఖ కమిషనర్ విజయ సునీత, జాయింట్ కలెక్టర్ భార్గవ తేజ తదితరులు పాల్గొన్నారు. మిర్చి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టాలని, మిర్చి పంటకు గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిం చారు. వ్యవసాయ ఉత్పత్తులు ఏ రాష్ట్రంలో పండించినా వేరే రాష్ట్రాలలో అమ్ముకోవచ్చని కానీ రైతు మాత్రమే అమ్ముకోవడానికి అవకాశం ఉంటుంది తప్ప మధ్యవర్తులు, ట్రేడర్స్ అమ్మడానికి అవకాశం లేదన్నారు. రైతుల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల ట్రేడర్స్ నుంచి గుంటూరు మిర్చి యార్డుకు వస్తున్న సరుకుపై చర్యలు తీసుకోవాలని సూచించారు. బయట రాష్ట్రాల నుంచి ఎక్కువ మొత్తంలో మిర్చి సరుకు రావడం వల్ల ఇక్కడ రైతులు పండించే పంటకు సరైన ధర రావట్లేదనేటి వంటి వాదన కూడా ఎక్కువగా ఉంది. బయట రాష్ట్రాల నుంచి మిర్చి పంట ఎవరైనా తెచ్చి అమ్ముకోవడానికి అవకాశం ఉన్నప్పటికీ అది కేవలం రైతులకు మాత్రమే అవకాశం ఉంది గాని ఈ రాష్ట్రానికి సంబంధించిన మధ్యవర్తులు, ట్రేడర్స్ సేకరించిన మిర్చి పంటను ఇక్కడ అమ్మడానికి అవ కాశం లేదన్నారు. రైతులు వేరే రాష్ట్రం నుంచి ఈ రాష్ట్రానికి పంటను తెచ్చుకోవడానికి ఎటువంటి అభ్యంతరం లేదని, కానీ ముఖ్యంగా కర్ణాటక రాష్ట్రం నుంచి గుంటూరు మిర్చి యార్డులో పంటను తెచ్చి అమ్ముకోవాలంటే మాత్రం దానిపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. మిర్చి పంటకు వచ్చే బ్లాక్ త్రిప్స్ తెగుళ్ల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, వాటి నివారణకు శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు తీసుకోవాలన్నారు. తిరుపతి, విశాఖ, విజయవాడ, రాజమండ్రి, గుంటూరు మొదలగు మెట్రోపాలిటన్ నగరాల్లో ఒక్కో రైతు బజారును సకల సౌకర్యాల తో మోడరన్‌గా నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జగ్గయ్యపేట కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం నిర్వాకం కారణంగా మిర్చి రైతులు సర్వం కోల్పోయారని, యాజమాన్యం ఇన్సూరెన్స్ పునరుద్ధరించకపోవడంతో రైతుల కష్టం అగ్నికి ఆహుతి అయింద న్నారు. దీని పూర్తి నష్టం భరించాల్సిన అవసరం కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యంపై ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో ఇటువంటి కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యాలు తమ తాలూకా ఇన్సూరెన్సులు పునరుద్ధరించుకునేలా మార్కెటింగ్‌శాఖ తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎవరైనా ఇన్సూరెన్స్ పునరుద్ధరించకుండా ఉన్న కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యాలపై చర్యలు తీసుకుని లైసెన్స్, అగ్నిమాపక సిబ్బంది ఇచ్చిన సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ఆపాలని ఆదేశించారు. మిర్చి రైతులకు కోల్డ్ స్టోరేజ్‌లలో సరుకును దాచుకున్న సందర్భాలలో బ్యాంకర్స్ రుణాలు ఇవ్వడానికి కొన్ని ఇబ్బందులు పెడుతున్నారనే ఉద్దేశంతో అటు బ్యాంకర్లు, రాష్ట్ర స్థాయి వ్యవసాయ శాఖ సెక్రటరీ, గుంటూరు జాయింట్ కలెక్టర్, మార్కెటింగ్ శాఖ కమిషనర్, ఉన్నతాధి కారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో స్టేట్ నోడల్ బ్యాంకు అయిన బ్యాంకింగ్ కన్వీనర్ ఎస్ఎల్‌బీసీకి పూర్తి స్థాయిలో సూచనలు ఇచ్చారు. అలాగే మొత్తం కోల్డ్ స్టోరేజ్‌ల డేటాను మార్కెటింగ్ కమిషనర్, బ్యాంకు కన్వీనర్‌కు ఇవ్వమని ఆదేశించారు. ఎటువంటి తప్పిదం లేకపోతే సకాలంలో రుణాలను తీర్చిన కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యానికి, అలాగే మిర్చి రైతులకు వెంటనే రుణాలను మంజూరు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

# ఇంధన వనరుల అభివృద్ధికి చర్యలు

- 160 గిగావాట్లకు మించి పునరుత్పాదకత లక్ష్యం
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్
- నీతి ఆయోగ్ ప్రతినిధి బృందంతో భేటీ



విజయవాడ(చైతన్యరథం): రాష్ట్రంలో ఇంధన రంగంలో తీసుకురానున్న వ్యూహాత్మక రోడ్ మ్యాప్‌పై నీతి ఆయోగ్ ప్రతినిధి బృందం శుక్రవారం విజయవాడలోని సీఎస్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌తో భేటీ అయింది. ముఖ్యంగా ఖర్చు-సమర్థవంత మైన ఇంధన పరివర్తన కోసం వ్యూహాత్మక రోడ్‌మ్యాప్ రూపకల్పనకు తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎస్ విజయానంద్ మాట్లాడుతూ 2047 నాటికి రాష్ట్రంలో నికర సున్నా లక్ష్యాలను సాధించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను నీతి ఆయోగ్ ప్రతినిధి బృందానికి వివరించారు. ముఖ్యంగా 2024 ఇంటి గ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ కింద 160 గిగా వాట్లకు మించి పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని నెలకొల్పేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధికి పెద్దఎత్తున చర్యలు తీసుకుంటుందని దానిలో భాగంగా సోలార్, విండ్ విద్యుత్ ఉత్పత్తి, గ్రీన్ హైడ్రోజన్ విద్యుత్ ఉత్పత్తి రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షించి పలు ప్రాజెక్టులు నెలకొల్పేందుకు కృషి చేస్తున్నట్టు వివరించారు. ఇటీవల విశాఖ పట్నం సమీపంలో ఎన్టీపీసీ,ఎన్ఆర్ఈ డీసీ ఏపీ జేవీలతో ఇంటిగ్రేటెడ్ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి ప్రాజెక్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదగా శంకుస్థాపన చేసుకోవడంజరిగిందని నీతిఆయోగ్ బృందానికి వివరించారు. అలాగే కాకినాడలో గ్రీన్కో గ్రూప్‌తో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, ఎలక్ట్రోలై జర్ తయారీ,ఏపీ జెన్కో సొంతంగా, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎన్‌హెచ్‌పీసీతో జేవీ ద్వారా 6,000 ఎండబ్ల్యూ సామర్థ్యానికి మించి పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు, ఇతర పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులు అభివృద్ధిలో ఉన్నాయని తెలిపారు. ఇంధన పరివర్తన ప్రణాళిక కింద మహారాష్ట్ర ప్రభుత్వానికి నీతి ఆయోగ్ అందిస్తున్న సేవలు, ఆ రాష్ట్రం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను నీతి ఆయోగ్ బృందం సీఎస్‌కు వివరించింది. ఇంధన పరివర్తన ప్రణాళిక కింద మహారాష్ట్ర ప్రభుత్వం ఎనర్జీ ట్రాన్సిషన్ ప్రణాళిక కింద నికర సున్నా లక్ష్య సాధనకు తీసుకుంటున్న చర్యలను నీతి ఆయోగ్ బృందం సీఎస్‌కు వివరించింది. ఖర్చు-సమర్థవంతమైన ఇంధన పరివర్తనను సాధించడంలో రాష్ట్రానికి ఉన్న అవకాశాలను అందుకు మద్దతు ఇవ్వడానికి నీతి ఆయోగ్ ముందుకు వచ్చింది. అదే విధంగా 2047 నాటికి రాష్ట్రం నెట్ జీరో లక్ష్య సాధనకు చేరుకోవడానికి, వ్యయ-సమర్థ వంతమైన ఇంధన పరివర్తనను సాధించడంలో రాష్ట్రానికి పూర్తి మద్దతు ఇచ్చేందుకు సంబంధించి నీతి ఆయోగ్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకునేందుకు నీతి ఆయోగ్ ముందుకువచ్చింది. ఈ సమావేశంలో ఈపీడీసీ ఎల్ సీఎండీ ఐ.పృథ్వీతేజ్, ఎస్‌పీడీసీఎల్ కె.సంతోషరావు,సీపీడీసీఎల్ సీఎండీ ఎ.కె.వి.భాస్కర్, నీతి ఆయోగ్ ప్రతినిధి బృందం అన్ను భరద్వాజ్, శిరీష్ సాంఖే, సుశ్రుత్ హెల్వాత్కర్, దీపక్ బవారీ, రోన్ని ఖన్నా, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యలంక బీచ్‌ను బ్లూ ఫ్లాగ్ బీచ్‌గా తీర్చిదిద్దుతాం

- పర్యావరణాన్ని కాపాడుతూనే పర్యాటకానికి పెద్దపీట
- చీరాల, బాపట్ల మధ్య టూరిజం సర్క్యూట్‌కు సన్నాహాలు
- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి
- బాపట్ల జిల్లా అవిడిలో వాటర్ పార్క్ ప్రారంభం




బాపట్ల(చైతన్యరథం): కేంద్ర ప్రభుత్వ స్వదేశీ దర్శన్ స్కీం 2.0 ద్వారా మంజూ రైన రూ.97.52 కోట్ల నిధులతో సూర్యలంక బీచ్‌లో అధునాతన సదుపాయాలు కల్పించి మరింత సుందరంగా బ్లూఫ్లాగ్ బీచ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని పర్యా టక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. శు క్రవారం బాపట్ల జిల్లాలో పర్యటించిన ఆయన అవిడి గ్రామంలో వీ వాటర్స్ వాటర్ పార్క్‌ను ప్రారంభించారు. అంతకు ముందు ఎమ్మెల్యే వేగేశ్న నరేంద్రవర్మ, ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు మంత్రికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పర్యాటక రంగానికి పెద్దపీట వేస్తున్నా మన్నారు. ఇప్పటికే పీపీపీ విధానంలో పెట్టుబడులకు పలువురు ఇన్వెస్టర్లకు ఆహ్వానం పలికామన్నారు. అందులో భాగంగా నేడు వీ రిసార్ట్స్ పేరుతో బాపట్లలో అధునా తనమైన రిసార్ట్స్ నిర్మించి అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా వాటర్ స్పోర్ట్స్ ప్రవేశపెట్టి భద్రతా ప్రమాణాలకు పెద్దపీట వేసిన అధినేత సందీప్‌ను అభినందిం చారు. ఒకరోజు కుటుంబం అంతా సంతోషంగా గడిపేలా వసతులు కల్పించడం బాగుందని, పీపీపీ విధానంలో రిసార్ట్స్ ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. తెలంగాణ, ఏపీ నుంచి వచ్చే పర్యాటకులు ఈ రిసార్ట్స్‌ను వినియోగించుకోవాలని సూచించారు. త్వరలోనే చీరాల-బాపట్ల మధ్య ఉన్న ప్రాంతాన్ని టూరిజం సర్క్యూట్ గా చేసేందుకు సన్నాహాలు చేస్తామన్నారు. పర్యావరణాన్ని కాపాడుతూనే పర్యాట కానికి పెద్దపీట వేస్తామన్నారు. తద్వారా చీరాల, బాపట్ల నియోజకవర్గంలో భారీ ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించనున్నామన్నారు. బాపట్ల, చీరాల ప్రాంతాలు పర్యా టక రంగం అభివృద్ధి చెందే ప్రాంతాలని ఇటీవల అసెంబ్లీలో ఎమ్మెల్యేలు నరేంద్ర వర్మ, కొండయ్యలు అడిగిన 15 రోజుల్లోనే సూర్యలంక బీచ్ అభివృద్ధికి భారీఎత్తున నిధులు రావడం జరిగిందన్నారు. ఇందుకు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కృషి కూడా ఉందని తెలిపారు. అదేవిధంగా తాను పలుమార్లు ఢిల్లీ వెళ్లిన సందర్భం లో బీచ్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయమని కోరడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో టూరిజం సర్క్యూట్‌లకు పెద్దపీట వేస్తున్నామన్నారు. పర్యాటకులు ఏదైనా ఒక ప్రాంత పర్యటనకు వస్తే రెండు మూడురోజులు గడిపేలా మౌలిక వసతులు కల్పించి చుట్టూ ఉన్న ప్రాంతాలను సందర్శించేలా సర్క్యూట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.

ఈ క్రమంలో టెంపుల్ టూరిజంతో పాటు బీచ్, అగ్రి, మెడికల్, అడ్వెంచర్, స్పోర్ట్స్, వెల్‌నెస్ తదితర విభిన్న టూరిజం ప్రక్రియలను ప్రవేశపెడుతున్నామన్నారు. తద్వారా రాష్ట్రానికి ఆదాయంతో పాటు పర్యాటకులకు ఆహ్లాదం కలుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో ఏ ఇజం ఉండదు..టూరిజం మాత్రమే ఉంటున్న సీఎం ఆలోచ నకు కార్యరూపం దాల్చుతామన్నారు. సీఎం చంద్రబాబు సూచించనట్లు రాబోయే 4 ఏళ్ల కాలంలో రాష్ట్రంలో 50 వేల గదులు ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశ్న నరేంద్రవర్మ, చీరాల ఎమ్మెల్యే కొండయ్య, గౌడ కార్పొరేషన్ చైర్మన్ రాజశేఖర్, జనసేన సీనియర్ నాయకులు స్వాములు, బాపట్ల సమన్వయకర్త శ్రీమన్నారాయణ, వీ రిసార్ట్స్ అధినేత సందీప్, భాస్కర్, కుటుంబీకులు తదితరులు పాల్గొన్నారు.



# ఫైర్ ఎన్‌వోసీకి లంచం డిమాండ్

## ప్రజావినతుల్లో బాధితురాలి ఫిర్యాదు - అర్జీలు స్వీకరించిన కొమ్మాలపాటి, మర్రెడ్డి





మంగళగిరి(చైతన్యరథం): ఫైర్ ఎన్‌వోసీకి లెటర్ ఇవ్వకుండా లంచం డిమాండ్ చేస్తున్నారని తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రికి చెందిన షేక్ రజియా ఫిర్యాదు చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ప్రజావినతుల కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి సమస్యను వివరించారు.

శ్రీనివాసరావు అనే సర్వేయర్ ఇప్పటికే 5 లక్షలకు పైగా డబ్బులు తీసుకుని కూడా లెటర్ ఇవ్వలేదని. ఈనెల 31తో బీపీఎస్ స్కీమ్ గడువు ముగు స్తున్నందున అధికారులు తమ సమస్యను పరిష్కరించేలా చూడాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, వ్యవసాయ కమిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి అర్జీలు స్వీకరించారు.

– ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం మండలం మల్లంపల్లి గ్రామంలో వాగు, కొండ భూములకు రెవెన్యూ అధికారులు పట్టాలు ఇవ్వడంతో పశువుల మేతకు భూములు లేకుండా పోతున్నాయని తూమాటి పిచ్చయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. వాటిని రద్దు చేసి పశువుల మేత కోసం భూములను వదలాలని కోరారు.

– తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి కంతేరు రోడ్డులో ఉన్న దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలోని విగ్రహాలను ధ్వంసం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని వీరాస్వామి అనే వ్యక్తి ఫిర్యాదు చేశాడు.





వారిపై ఫిర్యాదు చేస్తే తమ కుటుంబాన్ని చంపేస్తామని బెది రిస్తున్నారని తెలిపారు. తమ కుటుంబానికి వారి నుంచి ప్రాణహాని ఉందని.. అధి కారులు త్వరగా వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

– తన తండ్రి నుంచి తనకు రావాల్సిన భూమిని అక్రమంగా మ్యూటేషన్ చేయిం చుకుని ఆన్‌లైన్ చేయించుకున్న వ్యక్తులపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని విశాఖ జిల్లా భీమునిపట్నం మండలానికి చెందిన వెంకటేశ్వరరావు వేడుకు న్నాడు.

– తన తల్లి నుంచి తనకు వారసత్వంగా వచ్చిన భూమిని తన పేరు మీద ఆన్‌లైన్ చేసి తన సమస్యను పరిష్కరించాలని అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం మేక వారిపల్లె గ్రామానికి చెందిన పేరయ్యనాయుడు విజ్ఞప్తి చేశాడు.

– నెట్ వర్కింగ్ ఆఫీసర్ రామాంజనేయులు ఫైబర్‌నెట్ ఆఫీసులో పనిచేస్తున్న తన ను కావాలనే ఉద్యోగం నుంచి తీయించాడని మహిళా అభ్యర్థి ఫిర్యాదు చేసింది. ఆయన అల్లుడికి ఉద్యోగం ఇచ్చుకునేందుకు, అలాగే వైసీపీ సానుకూలపరులను ఉద్యోగంలో ఉంచేందుకు తనలాంటి వారిని ఉద్యోగాలను తొలగించి పొట్టగొడుతున్నారని తెలిపింది. తనకు ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని అభ్యర్థించింది.

# తెలుగుదేశం ప్రయోగశాల!

కాలంతో పరిగెత్తుతూ.. కాలం విసిరే సవాళ్లను ఎదుర్కొంటూ 43 సంవత్సరాలు పూర్తిచేసుకుని 44వ వసంతంలోకి తెలుగుదేశం పార్టీ అడుగుపెట్టింది. 23 ఏళ్ల పాటు అధికారం, 20 ఏళ్లు ప్రతిపక్షంలో ఉంది. ఈ సుదీర్ఘ ప్రస్థానంలో ప్రతిపక్షంలో ఉన్నా, అధికారపక్షంలో ఉన్నా ప్రజల పక్షానే అనేక పోరాటాలు చేసింది. నూతన రాజకీయ సంస్కృతికి, కొత్త రాజకీయ వ్యవస్థకు ఎన్టీఆర్ శ్రీకారం చుడుతూ 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భానికి ముందు, తర్వాత అనేవిధంగా తెలుగునాట ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో అనేకమైన మార్పులు తీసుకువచ్చారు. సమాజంలో ఉన్న రాజకీయ అసమానతలను తుడిచిపెడుతూ బడుగు, బలహీనవర్గాల వారికి రాజ్యాధికారం దక్కేలా చేశారు.

తెలుగుజాతి ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజాసంక్షేమం అనే ఆశయాలపై తెలుగుదేశం పార్టీ పురుడుపోసుకుంది. 1982లో జరిగిన ఎన్నికల్లో విద్యావంతులు, యువత, మహిళలు, వెనుకబడిన వర్గాల వారికి 80 శాతానికి పైగా స్థానాలు కేటాయించారు. 294 స్థానాలకుగాను 202 అసెంబ్లీ స్థానాల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజ యం సాధించింది. చైతన్యరథమే వేదికగా అందులోనే ప్రయాణిస్తూ..నిద్రిస్తూ.. రోడ్డు పక్కన కాలకృత్యాలు తీర్చుకుంటూ 9 నెలల పాటు అవిశ్రాంతంగా పర్యటించి ఎన్టీఆర్ ప్రజలను చైతన్యపరిచారు. ఇది గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుల్లో సైతం నమోదైంది. 1984లో ఎన్టీఆర్ రెండోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం జాతీయ స్థాయిలో కాంగ్రెసేతర పార్టీలను కూడగట్టారు. నేషనల్ ఫ్రంట్ ఏర్పాటుచేసి చైర్మన్‌గా ఎంపికయ్యారు. ప్రధానమంత్రులు, రాష్ట్రపతులను చేయడంలో కీలకపాత్ర పోషించారు. 1994 అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నడూ లేనివిధంగా 226 స్థానాలు దక్కించుకుని తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. ఆ ఎన్నికల్లో కేవలం 26 సీట్లే దక్కించుకున్న కాం గ్రెస్‌కు కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. అలాంటి పరిస్థితే 2024 ఎన్నికల్లో వైసీపీకి ఎదురైంది. జాతీయ పార్టీలలో లేని సైద్ధాంతిక నిబద్ధత, బలమైన వర్తమానం, ఆశావాహమైన దృక్పథం, రాజకీయ పరిణితి తెలుగుదేశంలో ఉన్నాయి. అందుకే దేశం లోని అన్ని జాతీయ, ప్రాంతీయ పార్టీలు తెలుగుదేశం విధానాలను అనుకరిస్తున్నాయి.

భారతదేశంలో సంక్షేమ రాజ్యానికి ఎన్టీఆరే ఆద్యులు. సమాజమే దేవాలయం-ప్రజ లే దేవుళ్లని నినదించి పేదలకు కూడు, గూడు, గుడ్డ అందించడమే తన రాజకీయ సిద్ధాంతమని ఎలుగెత్తి చాటడమేగాక ఆచరణలో చూపించారు. తెలుగు భాష, సంస్కృతు లకు పూర్వవైభవాన్ని తెచ్చారు. మహిళా విశ్వవిద్యాలయం నెలకొల్పి మహిళలకు సము న్నత గౌరవం ఇచ్చారు. ఆస్తిలో మహిళలకు సమాన హక్కు కల్పించారు. రైతులకు నీటితీరువా రద్దుచేశారు. మాండలిక వ్యవస్థ తీసుకువచ్చారు. పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేశారు. జాతీయ రాజకీయాల్లో తెలుగుదేశం తనదైన ముద్రవేసింది. పార్లమెంట్ లో ప్రధాన ప్రతిపక్షంగా ఒక ప్రాంతీయ పార్టీ వ్యవహరించడం అరుదైన చారిత్రక సం ఘటన. ఈనాడు దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ఆనాడు రెండు సీట్లకే పరిమితమైంది.



తెలుగుదేశం పార్టీ నాయకులను తయారుచేసే కార్ఖానా. కొంగొత్త రాజకీయ ఆవిష్కరణలకు, నూతన సంస్కరణలకు తెలుగుదేశం ప్రయోగశాలగా మారింది. తెలం గాణలో ఉన్న మంత్రులు, ప్రస్తుత, మాజీ ముఖ్యమంత్రి ఈ పార్టీలో వారే. ప్రజల పక్షాన అనేక ఉద్యమాలను నిర్మిస్తూ పడిలేచిన కెరటంలా ఉవ్వెత్తిన ఎగిసిపడుతూ తన ఉనికిని కాపాడుకుంటూనే ఉంది. సంక్షోభాలనే అవకాశాలుగా మలుచుకుంటూ ఓటమితో నిరా శ చెందక నిరంతరం తన ప్రయాణాన్ని సాగిస్తోంది. వేలాది మంది కార్యకర్తలపై లక్షలాది కేసులు పెట్టారు. కార్యకర్తల మానసిక స్థైర్యాన్ని దెబ్బతీయడానికి గత వైసీపీ ప్రభుత్వం చేయని ప్రయత్నం లేదు. అయినా ఎక్కడా వెన్నుచూపకుండా తమ పోరాట స్ఫూర్తిని కొనసాగించారు. అలాంటి కార్యకర్తలు కోటిపైగా తెలుగుదేశం పార్టీకి సొంతం. భారతదేశంలో ఏ రాజకీయ పార్టీలో కూడా ఇంతమంది సభ్యులుగా చేరలేదు. వీరందరికీ ప్రమాదబీమాను రూ.5 లక్షలకు పెంచిన ఘనత యువనేత నారా లోకేష్‌కే దక్కుతుంది. యువగళం పేరుతో పాదయాత్ర చేపట్టి కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం నింపారు.

1995 సెప్టెంబర్ 1న చంద్రబాబునాయుడు బాధ్యతలు స్వీకరించారు. ఆనాటి నుంచి తెలుగుదేశం మరింత బలోపేతమై దిగ్విజయంగా సాగుతూనే ఉంది. ప్రజలే ముందు, ప్రజలే ముఖ్యమనే రీతిలో పాలనలో మానవీయ కోణాన్ని స్పృశించిన ఆదర్శ నేత చంద్రబాబు. మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించిన చంద్రబా బు తనదైన శైలిలో పాలనా సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. జన్మభూమి, ప్రజల వద్దకు పాలన, శ్రమదానం లాంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. పారిశ్రామికాభివృద్ధికి, ఉపాధి అవకాశాలను విస్తారంగా కలిగించారు. విజన్ 2020 డాక్యుమెంట్‌ను రూపొం దించి అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారు. 2014లో విభజనతో నష్టపోయిన రాష్ట్రా న్ని తిరిగి గాడిలో పెట్టింది. బడుగుల బతుకుల్లో భాగ్యోదయం కల్పించేందుకు 100కి పైగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అండగా నిలిచింది. సాగునీటి రంగానికి రూ.67వేల కోట్లు ఖర్చు చేసి 23 ప్రాజెక్టులు పూర్తిచేసింది. పోలవరం ప్రాజెక్ట్ 72 శాతం పూర్తయిం ది. రెండంకెల వృద్ధి సాధించడం జరిగింది. ప్రపంచస్థాయి నగర నిర్మాణం అమరావతికి శ్రీకారం చుట్టింది. పట్టిసీమతో కృష్ణా-గోదావరిని అనుసంధానం చేసింది. కియా మోటార్స్, హీరో మోటార్స్, ఏషియన్ పెయింట్స్ వంటి ప్రతిష్టాత్మక కంపెనీలను తీసుకొచ్చిం ది. పెన్షన్ రూ.2 వేలకు పెంపు, అన్న క్యాంటీన్లు, చంద్రన్న బీమా లాంటి పథకాలతో బడుగు బలహీనవర్గాలకు తెలుగుదేశం పార్టీ అండగా నిలిచింది. చంద్రబాబు లాంటి నాయకుడు రాష్ట్రానికే కాదు.. దేశానికి కూడా చాలా అవసరం. గడచిన ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వం అసమర్థ, ఆర్థిక రాజకీయ విధానాలు, వారి దివాలా కోరు పరిపాలనా విధానా లతో అభివృద్ధి పూర్తిగా అటకెక్కింది. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల పక్షాన తెలుగుదేశం అలుపెరుగని పోరాటం చేసింది. పరిపాలన అంటే కేవలం ప్రజలకు తాయిలాలు పంచడం, బటన్లు నొక్కడం కాదని.. వారికి బతుకు మార్గం చూపాలని చంద్రబాబు నమ్మి అమలుచేస్తున్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజాస్వామ్య విలువలు కాపాడేందుకు తన వయసును, ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయకుండా చంద్ర బాబు నిత్యం ప్రజలతోనే ఉన్నారు.

తెలుగునాట జరుగుతున్న సకల సామాజిక, రాజకీయ, సాంస్కృతిక ఉద్యమాలతో తెలుగుదేశం మమేకమైంది. పేదరికం లేని సమాజాన్ని సృష్టించాలన్నదే తెలుగుదేశం ఆశయం. తెలుగుదేశం ప్రతిసారి అధికారంలోకి రాలేకపోయినా ఆ పార్టీ ముద్ర రెండు తెలుగురాష్ట్రాల్లో వికసిస్తూనే ఉంది. నేడు ఎవరు ఔనన్నా, కాదన్నా ఆంధ్రా అభ్యుదయానికి తెలుగుదేశమే దిక్సూచి. రాష్ట్ర విభజనతో రోడ్డున పడ్డ తెలుగుజాతికి పూర్వ వైభవం తెచ్చి, ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచపటంలో గుర్తింపు తీసుకువచ్చింది. ఇప్పుడు విభజిత ఆంధ్రప్రదేశ్‌లో, గతంలో ఉమ్మడి ఏపీలోనూ బలమైన శక్తిగా ఎదిగింది. వైసీపీ కబంధ హస్తాల నుంచి 2024 ఎన్నికల్లో విముక్తి చేయడానికి జనసేన, బీజేపీలతో జతకట్టారు. విధ్వంసమైన ఆంధ్రప్రదేశ్‌ను కేంద్ర ప్రభుత్వ సహకారంతో పునర్ నిర్మించి అభివృద్ధి చేయడం కోసం చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ 44 ఏళ్ల ఉత్సవంలో మరో శతాబ్దం రాష్ట్రానికి, దేశానికి మార్గదర్శకంగా నిలవాలి. ఈ సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో, ఎన్నెన్నో ఆటుపోట్లు, మరెన్నో సంక్షోభాలు, కుట్రలు, కుతంత్రాలు తట్టుకుని సమున్నతంగా నిలబడింది. పార్టీ ఉనికి లేకుండా చేయడానికి చేయని కుట్రే లేదు. సంక్షోభం ఎదురైనప్పుడల్లా కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు చేరువయ్యారే తప్ప ఎక్కడా అదరలేదు, బెదరలేదు.

తొలి నుంచీ ఎన్టీఆర్, చంద్రబాబుల నాయకత్వంలో తెలుగుజాతి ప్రగతి స్వామ్యం లో భాగమైంది. అన్న ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా పార్టీని చంద్రబాబు, లోకేష్ నడిపిస్తున్నారు. విజన్ 2020 వల్ల జరిగిన అభివృద్ధి హైదరాబాద్‌లో కనిపిస్తున్నది. అలాగే ఐటీ ఫలాలతో పల్లెల్లో మారిన బతుకుచిత్రాలు కనిపిస్తున్నాయి. 2047 నాటికి భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు అవుతున్న తరుణంలో దేశం సాధించాల్సిన లక్ష్యా న్ని కేంద్రానికి చంద్రబాబు సూచించారు. అదే సమయంలో రాష్ట్రంలో లక్ష్యాలను కూడా నిర్దేశించారు. ఆయన మంత్రించిన విజన్ 2020 చూసిన మనం.. విజన్ 2047 కూడా సాకారం కావాలని కోరడం సముచితంగా ఉంటుంది. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ, చంద్రబాబును రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉంది.

**- మన్నవ సుబ్బారావు**

*(మార్చి 29న తెలుగుదేశం ఆవిర్భావం సందర్భంగా ప్రత్యేక వ్యాసం)*

---

## చంద్రన్న రాకతో పోలవరం పరుగులు

### టీడీపీ నేత సత్తిరాజు స్వామి హర్షం

రాజోలు (చైతన్య రథం): ముఖ్యమంత్రి చంద్రబాబు రాకతో ఏపీ జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ పరుగులు తీస్తోందని టీడీపీ నేత, ప్రముఖ న్యాయవాది సత్తిరాజు స్వామి సంతోషం వ్యక్తం చేశారు. గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని చంద్రబాబు ప్రకటించడం పట్ల స్వామి హర్షం వెలిబుచ్చారు. శుక్రవారం రాజోలులో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ -పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా తీసుకుని పని చేస్తున్నారన్నారు. ప్రతి సోమవారం పోలవారంగా పెట్టుకుని 2019కి ముందే 70 శాతం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు చంద్రబాబు పూర్తి చేస్తే, జగన్ హయాంలో అహంభావం, రాజకీయ కక్షతో ప్రాజెక్టుకు నష్టం కలిగించారని స్వామి విమర్శించారు. ఈ ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు ప్రాజెక్టు నుంచి నీళ్లు విడుదల చేయకముందే  పునరావాసం పూర్తి చేస్తామని, 2027 డిసెంబరు నాటికి పోలవరాన్ని పూర్తి చేస్తామని సీఎం ప్రకటించడం రాష్ట్ర ఉజ్వల భవిష్యత్‌కు సంకేతమన్నారు. 2019లో టీడీపీ ప్రభుత్వమే మళ్లీ వచ్చివుంటే 2020కే ప్రాజెక్టు పూర్తయ్యేదన్నారు. వైసీపీ పాలకులు దీనికి ఏ గతి పట్టించారో చూశామని, ఆలస్యం చేయడం వల్ల ఖర్చు భారీగా పెరిగిపోయిందన్నారు. డయాఫ్రం వాల్ దెబ్బతిన్నా ఎవరికీ తెలియలేదని, కాఫర్ డ్యాం సకాలంలో పూర్తిచేసి ఉంటే ఈ నష్టం జరిగేది కాదన్నారు. పోలవరం ప్రాజెక్టు అథారిటీ, కేంద్రం ముందే చెప్పినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని, ఒక్కసారి వైసీపీకి ఓట్లేసినందుకు రాష్ట్రానికి జీవనాడి దెబ్బ తినే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. వైసీపీ హయాంలో పోలవరానికి కేంద్రం ఇచ్చిన నిధులను గత పాలకులు ఇతర అవసరాలకు మళ్లించారని దుయ్యబట్టారు. పోలవరం పూర్తయితే ఉభయ గోదావరి జిల్లాలలోని మెట్ట ప్రాంతంతోబాటు రాష్ట్రంలోని లక్షలాది ఎకరాల బీడు భూములు సస్యశ్యామలం అవుతాయని స్వామి చెప్పారు. నదుల అనుసంధానంతో ఆంధ్రప్రదేశ్ ప్రగతికి చంద్రబాబు బాటలు వేస్తున్నారని తెలిపారు. వైసీపీ పాలన ఐదేళ్ల విధ్వంసం నుండి రాష్ట్రం కోలుకోవాలంటే చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని స్వామి చెప్పారు.

చైతన్యరథం

# పోలవరానికి సైంధవుల్లా అడ్డుపడ్డ జగన్ ముఠా

- మొదటిసారి రాజశేఖరరెడ్డి, రెండోసారి జగన్ విధ్వంసానికి గురి చేశారు
- తిరిగి పట్టాలెక్కిస్తున్న సీఎం చంద్రబాబు
- రూ. 829 కోట్లు నేరుగా నిర్వాసితుల ఖాతాల్లో జమ చేశాం
- నిర్వాసితులను నూటికినూరు శాతం ఆదుకుంటాం
- మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టీకరణ




పాలకొల్లు (చైతన్యరథం): ఆనాడు మధుకాన్ కాంట్రాక్ట్‌ను రద్దుచేసి పోలవరం ప్రాజెక్టును వైఎస్ రాజశేఖర్ రెడ్డి మొదటిసారి విధ్వంసం చేశారని, 2019లో రివర్స్ టెండరింగు పేరు చెప్పి 17 నెలలు కాంట్రాక్ట్ ఏజెన్సీ లేకుండా జగన్‌రెడ్డి రెండోసారి విధ్వంసం జగన్ చేశాడని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులోని ఆయన కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోలవరం ప్రాజెక్టు గురించి జగన్ విధ్వంస ముఠా పదేపదే చెబుతున్న అబద్ధాలు, అసత్యాలపై మంత్రి రామానాయుడు తీవ్ర స్థాయిలో కౌంటరు ఇచ్చారు.

చంద్రబాబు ప్రభుత్వం 2014-19 మధ్య పోలవరం ప్రాజెక్టును పట్టాలెక్కించి 72 శాతం పనులు పూర్తి చేసిందన్నారు. 2019లో తెలుగుదేశం ప్రభుత్వం తిరిగి అధికారం లోకి వచ్చినట్లయితే 2020 నాటికి పోలవరం పూర్తిచేసి రాష్ట్రాన్ని కరువు రహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దే వాళ్ళమని మంత్రి నిమ్మల అన్నారు. గత ప్రభుత్వంలో తీవ్ర ఇబ్బందులు పడ్డామని, సాయం అందించలేక పోయారని నిర్వాసితులు గగ్గోలు పెట్టారని, రూ 829 కోట్లు నేరుగా నిర్వాసితుల ఖాతాల్లో జమ చేసిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిది అన్నారు. పోలవరం ప్రాజెక్ట్‌లో భాగంగా అప్పటి టీడీపీ ప్రభుత్వం రూ.440 కోట్లతో నిర్మించిన డయాఫ్రమ్ వాల్ జగన్ చేసిన నిర్వాకం కారణంగా 2020లో ధ్వంసం అయిందని మంత్రి నిమ్మల విమర్శించారు. వందల కోట్ల రూపాయలు గైడ్ బండ్‌కు కూడా నష్టం జరిగిందని తెలిపారు. చంద్రబాబు, పోలవరం గురించి జగన్ విధ్వంస ముఠా మాట్లాడుతుంటే రాముడి గురించి రావణాసురుడు, యజ్ఞాలు, యాగాల గురించి రాక్షసులు మాట్లాడుతున్నట్లు ఉందని మంత్రి నిమ్మల మండిపడ్డారు.

**ఫేజ్-1, ఫేజ్-2 తెరపైకి తెచ్చిందే జగన్**

ఏ ప్రాజెక్టుకు డయాఫ్రమ్ వాల్ ఉంటుందో తెలియని వ్యక్తి పోలవరం గురించి మాట్లాడమా అని ప్రశ్నించారు. పోలవరం నాకు అర్థం కాలేదు, అందుచేత ఎవరికీ అర్థం కాదు, పోలవరం ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేము అన్న ఇరిగేషన్ శాఖ మాజీ మంత్రి అంబటి రాంబాబుకి పోలవరం గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని మంత్రి నిమ్మల దుయ్యబట్టారు. తెలియకపోవడం తప్పు కాదని, తెలుసుకుని మాట్లాడలేకపోవడం బాధ్యతారాహిత్యమన్నారు. 2020 ఆగస్టు వరదలకు డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోతే, 2021 జూన్, డిసెంబరు 2022 జూన్‌కి పోలవరం పూర్తి అంటూ గత ముఖ్యమంత్రి అసెంబ్లీలో మాట్లాడారని, అంటే అసలు డయాఫ్రమ్ వాల్ ఉందో లేదో తెలియని అజ్ఞానంలో ఉన్నారని అర్థమవుతోందన్నారు. పోలవరం చరిత్రలో ఫేజ్-1, ఫేజ్-2 అంటూ 41.15, 45.72 మీటర్ల ప్రస్తావన తీసుకువచ్చిందే జగన్ రెడ్డి అని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు.

**కాలువల సామర్థ్యం తగ్గించిన జగన్**

పోలవరం కుడి, ఎడమ కాలువల నీటి సామర్థ్యం 17,500 క్యూసెక్కుల నుండి 9 వేలుకు, 6 వేలుకు తగ్గించి ఉత్తరాంధ్రకు, రాయలసీమకు ద్రోహం చేసిన వ్యక్తి జగన్ అని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం వల్ల పోలవరానికి రూ.50 వేల కోట్లు నష్టం వాటిల్లిందని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరాన్ని పట్టాలెక్కించారని తెలిపారు. కేంద్రంలో ప్రధాని, ఆర్థిక మంత్రి, కేంద్ర జలవనరుల శాఖ మంత్రులను చంద్రబాబు కలిసి తొమ్మిది నెలల కాలంలోనే రూ.12 వేల 157 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించారని, ఇప్పుడు అడ్వాన్స్‌గా 5,052 కోట్ల రూపాయల నిధులు పోలవరం కోసం మంజూరు చేయించారని తెలిపారు. రూ.829 కోట్లు నిర్వాసితులు ఖాతాలో చంద్రబాబు జమ చేశారని అన్నారు. రూ 990 కోట్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, ఎగువ కాపర్ డ్యామ్ బలోపేతానికి బట్రస్ డ్యామ్ పనులు జరుగుతున్నాయని మంత్రి నిమ్మల తెలిపారు.

**దశలవారీగా లక్ష్యాలు**

పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేసేందుకు దశలవారీగా లక్ష్యాలను నిర్దేశించామని తెలిపారు. డయాఫ్రమ్ వాల్ నిర్మాణాన్ని 2025 డిసెంబరు నాటికి పూర్తిచేయాలని, రైట్ మెయిన్ కెనాల్ కనెక్టవిటీలను 2026 జులై నాటికి పూర్తిచేయాలని సూచించామని తెలిపారు. ఈసీఆర్ఎఫ్ -గ్యాప్ 1 పనులను 2026 మార్చిలోగా పూర్తి చేయాలని, ఈసీఆర్ఎఫ్ -గ్యాప్ 2 పనులను 2027 డిసెంబరు నాటికి లక్ష్యం నిర్దేశించినప్పటికీ గోదావరి పుష్కరాల కంటే ముందుగానే 2027 ఏప్రిల్ నాటికి పూర్తిచేసి, జాతికి అంకితం చేసేలా అధికారులు, కాంట్రాక్టర్లు పనిచేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు తగు ఆదేశాలు జారీచేశారని మంత్రి నిమ్మల తెలిపారు. పోలవరం నిర్మాణం పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబాబు మూడు సార్లు పర్యటించారన్నారు. జగన్ విధ్వంస ముఠా సైంధవుల్లా పోలవరం పురోగతికి అడ్డుపడుతూ అబద్ధాలు ప్రచారం చేస్తేనే ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారని, భవిష్యత్తులో కూడా ఇదే రీతిలో బుద్ధి చెబుతారన్నారు. ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులను నూటికి నూరుశాతం ఆదుకుంటామని మంత్రి నిమ్మల రామానాయుడు మరోసారి స్పష్టం చేశారు.

## రాష్ట్రానికి అదనంగా రూ.259 కోట్లు కేటాయించండి

- కేంద్రాన్ని కోరిన మంత్రి సత్యకుమార్ యాదవ్



న్యూఢిల్లీ (చైతన్యరథం): జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్ఎం), ఇతర పథకాల కింద రాష్ట్రానికి అదనంగా రూ.259 కోట్లు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరారు. ఢిల్లీలో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్‌తో శుక్రవారంనాడు సమావేశమైన మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమెకు ఈ విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియనున్నందున కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల కింద పునఃకేటాయింపులు జరిపే తరుణంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ ప్రతిపాదనను కేంద్రం ముందుంచారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ రూ.800 కోట్ల మేరకు పునఃకేటాయింపుల కింద అదనపు నిధుల్ని కోరింది. వీటిలో ఎన్‌హెచ్ఎం కింద రాష్ట్రానికి రూ.109 కోట్లు విడుదల చేయాలని కేంద్ర వైద్య, ఆర్థిక శాఖ మంత్రుల్ని సత్యకుమార్ కోరారు. పర్ఫార్మెన్స్ ఇన్సెంటివ్ కింద రాష్ట్రానికి మరో రూ.150 కోట్లు విడుదల చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు.

ఇలా ఉంటే కేంద్ర టూరిజం, న్యాయ, అణుశక్తి శాఖా మంత్రులతో కూడా సమావేశమైన మంత్రి యాదవ్ రాష్ట్రానికి చెందిన పలు విషయాలపై చర్చించారు. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి, క్యాన్సర్ చికిత్సల విషయంలో అదనపు కేంద్ర సాయాన్ని కోరారు.

## వంశీకి మరోషాక్

- సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో బెయిల్‌కు ఎస్సీ, ఎస్టీ కోర్టు నో

విజయవాడ: వైసీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి మరోసారి షాక్ తగిలింది. గన్నవరం టీడీపీ కార్యాలయంలో డీటీపీ ఆపరేటర్ సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులోనూ ఆయనకు చుక్కెదురైంది. ఈ కేసులో అరెస్టయి రిమాండ్‌లో ఉన్న వంశీ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను విజయవాడ ఎస్సీ, ఎస్టీ కోర్టు కొట్టివేసింది. వంశీకి బెయిల్ మంజూరు చేస్తే సత్యవర్ధన్‌కు ప్రాణహాని ఉందని బాధితుడి తరపు న్యాయవాదులు కోర్టుకు వివరించారు. నిందితుడి నుంచి మరిన్ని వివరాలు రాబట్టాల్సి ఉందని తెలిపారు. అయితే ఇప్పటికే వంశీని రిమాండ్‌కు తీసుకున్నందున బెయిల్ మంజూరు చేయాలని అతడి తరపు న్యాయవాదులు కోర్టుకు విజ్ఞప్తి చేశారు. వాదనలు విన్న న్యాయస్థానం వంశీ బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది. మరోవైపు గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులోనూ విజయవాడ సీఐడీ కోర్టు వంశీ బెయిల్ పిటిషన్‌ను గురువారం కొట్టి వేసిన సంగతి తెలిసిందే. ఏప్రిల్ 9 వరకు రిమాండ్ పొడిగిస్తూ న్యాయస్థానం తాజాగా ఆదేశాలు జారీ చేసింది.

# లేపాక్షి ఉద్యోగులకు శుభవార్త



- ఇన్సెంటివ్‌లు పునరుద్ధరిస్తూ నిర్ణయం
- కరోనా పేరుతో ఇన్సెంటివ్‌లు నిలిపేసిన జగన్ ప్రభుత్వం
- 2024-25లో రూ.5.50 కోట్ల లాభాలు
- ఉద్యోగులకు ఇన్సెంటివ్‌లు మంజూరు
- రాష్ట్ర చేనేత, జౌళిశాఖ మంత్రి సవిత వెల్లడి
- మంత్రి సవితకు ధన్యవాదాలు తెలిపిన ఉద్యోగులు

అమరావతి(చైతన్యరథం): లేపాక్షి ఉద్యోగులకు రాష్ట్ర చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత శుభవార్త తెలిపారు. గత ప్రభుత్వం నిలిపేసిన ఇన్సెంటివ్‌లను పునరుద్ధరిస్తూ నిర్ణయం తీసుకున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాల్లో ఉద్యోగులకు ఇన్సెంటివ్‌లు మంజూరు చేస్తూ ఆదేశాలు జారీచేశారు. లేపాక్షి షోరూమ్‌ల ద్వారా హ్యాండీ క్రాఫ్ట్ ఉత్పత్తుల విక్రయాలు పెంచేలా ఉద్యోగులకు ఇన్సెంటివ్‌లు ఇవ్వడండం ఆనవాయితీగా వస్తోంది. అయితే, కరోనా పేరుతో గత జగన్ ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఇన్సెంటివ్‌లను నిలిపేసింది. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావడంతో, లేపాక్షి ఉద్యోగులకు ఇన్సెంటివ్‌లను పునరుద్ధరిస్తూ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంతో పాటు దేశంలోని పలు నగరాల్లో 97 లేపాక్షి షోరూమ్‌లున్నాయి. ఆయా షోరూమ్‌ల ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఫిబ్రవరి నెల వరకూ హ్యాండీ క్రాఫ్ట్ అమ్మకాల ద్వారా రూ.5.50 కోట్ల మేర లాభాలు ఆర్జించినట్లు మంత్రి సవిత శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు.

**రూ.32.42 లక్షల మేర ఇన్సెంటివ్‌లు**

లేపాక్షి ద్వారా హ్యాండీ క్రాఫ్ట్ అమ్మకాలు మరింత పెరిగేలా, ఉద్యోగులు రెట్టించిన ఉత్సాహంతో పనిచేసేలా ఇన్సెంటివ్‌లు అందజేయాలని నిర్ణయించినట్లు మంత్రి సవిత తెలిపారు. ఇందుకోసం 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉద్యోగులకు రూ.32.42 లక్షల మేర ఇన్సెంటివ్‌లు అందజేస్తున్నామన్నారు. శాశ్వత ఉద్యోగులకు మూల వేతనంలో 2/3 మేర ఇన్సెంటివ్ మంజూరు చేశామన్నారు. లేపాక్షి షో రూమ్‌ల్లో పనిచేసే అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు రూ.15 వేలు చొప్పున, రోజువారీ వేతనం తీసుకునే ఉద్యోగులకు రూ.4 వేల చొప్పున ఇన్సెంటివ్‌లు అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. లేపాక్షి ఉద్యోగులు ఉత్సాహంతో పనిచేసి, హ్యాండీక్రాఫ్ట్ అమ్మకాలు మరింత పెంచడానికి ఇన్సెంటివ్‌లు దోహదపడతాయని మంత్రి సవిత వెల్లడించారు.

**ఆకర్షణీయంగా లేపాక్షి షోరూమ్‌ల అభివృద్ధి**

రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న లేపాక్షి షో రూమ్‌లను మరింత ఆకర్షణీయంగా అభివృద్ధి చేయనున్నామని మంత్రి సవిత తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోని వివిధ ప్రాంతాల సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న లేపాక్షి షోరూమ్‌లకు మరమ్మతులు చేపట్టి, ఆకర్షణీయమైన ఆకృతుల్లో నిర్మాణాలు చేపట్టనున్నారు. షో రూమ్‌ల బయట, లోపల కూడా మరమ్మతులు చేపట్టనున్నారు. వినియోగదారులను ఆకట్టుకునేలా షోరూమ్‌లను తీర్చిదిద్దడం ద్వారా వివిధ కళా రూపాల అమ్మకాలు పెరిగే అవకాశం ఉందని మంత్రి సవిత వెల్లడించారు.

**మంత్రి సవితకు ఉద్యోగుల ధన్యవాదాలు**

ఐదేళ్ల తరవాత ఇన్సెంటివ్‌లు పునరుద్ధరించడంపై లేపాక్షి ఉద్యోగులు హర్షాతిరేకాలు వ్యక్తంచేశారు. శుక్రవారం తాడేపల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మంత్రి సవితను కలిసి వారు ధన్యవాదాలు తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమాన్ని కోరుకుంటున్న ప్రభుత్వం అని కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, సీఎం చంద్రబాబునాయుడు ఆశయ సాధనలో భాగంగా హ్యాండీక్రాఫ్ట్ ఉత్పత్తుల అమ్మకాలు పెంచి, హస్త కళాకారులకు అండగా నిలవాలని లేపాక్షి ఉద్యోగులకు దిశా నిర్దేశం చేశారు.

చైతన్యరథం

# రహదారుల అభివృద్ధికి మరో రూ.600 కోట్లు



- మరమ్మతులు చేయడానికి వీల్లేని రోడ్ల పునర్నిర్మాణం
- అన్ని నియోజకవర్గాల్లో మెరుగైన రహదారులే లక్ష్యంగా నిధుల కేటాయింపు
- ఇప్పటికే రూ.861 కోట్లతో గుంతల రహితంగా 20 వేల కి.మీ రోడ్లు
- మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి వెల్లడి

అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో మెరుగైన రహదారులే లక్ష్యంగా మరో రూ.600 కోట్లతో రహదారులను అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖల మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా ధ్వంసమైన రహదారులు, ఇంకా మరమ్మతులు చేయాల్సిఉన్న రోడ్లను ప్రాధాన్యత క్రమంలో మెరుగైన రహదారులుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. జిల్లా ప్రధాన రహదారులు, రాష్ట్ర హైవేలు పథకం కింద రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు మంత్రి వెల్లడించారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ప్రజలకు మెరుగైన రహదారులను అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో రోడ్ల అభివృద్ధిని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం ఇప్పటికే రూ.861 కోట్లతో దాదాపు 20 వేల కి.మీ రోడ్లను నిర్ణీత కాలవ్యవధిలో గుంతల రహితంగా తీర్చిదిద్దామన్నారు. ప్రస్తుతం గుంతలు పూడ్చడానికి వీలులేని విధంగా పూర్తిగా ధ్వంసమైన రాష్ట్ర హైవేలు, జిల్లా ప్రధాన రహదారులను తిరిగి పునర్ నిర్మించేందుకు నిధులు కేటాయించాలనే ప్రతిపాదనలు స్థానికంగా ఆయా నియోజకవర్గాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల నుంచి పెద్ద ఎత్తున వస్తున్నాయన్నారు. ఈ క్రమంలో సీ కేటగిరీ (బాగా దారుణంగా దెబ్బతిన్న రోడ్లు) కింద ఈ రోడ్లను అభివృద్ధి చేసేందుకు రూ.600 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు.

ఇందులో భాగంగా జిల్లా ప్రధాన రహదారులకు సంబంధించి 64 నియోజకవర్గాల్లో 86 పనులను చేపట్టి, రూ. 200 కోట్ల వ్యయంతో 536 కి.మీ మేర రోడ్లను అభివృద్ధి చేయనున్నామన్నారు. రాష్ట్ర హైవేలకు సంబంధించి 99 నియోజకవర్గాల్లో 139 పనులను చేపట్టి, రూ.400 కోట్ల వ్యయంతో 896.41 కి.మీ మేర రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. మొత్తంగా 225 పనులను చేపట్టి, రూ.600 కోట్ల వ్యయంతో 1432.41 కి.మీ మేర రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు తెలియజేశారు..

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని సాస్కీ పథకంలో భాగంగా గుంతల రహిత రోడ్లే లక్ష్యంగా ప్రాధాన్యత క్రమంలో ఆయా రోడ్లను అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. గత 5 ఏళ్ల పాటు గుంతలు, గోతుల రోడ్లతో ఇబ్బందులు పడ్డ రాష్ట్ర ప్రజలకు మెరుగైన రోడ్ల సౌకర్యం కల్పించాలనే మంచి సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. వచ్చే 5 ఏళ్ల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రోడ్లను మెరుగ్గా తీర్చిదిద్ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రహదారులకు తిరిగి పూర్వవైభవం తీసుకొస్తామని ఒక ప్రకటనలో మంత్రి వెల్లడించారు.

# ఏపీలో నామినేటెడ్ పదవుల జాతర

**- 47 ఏఎంసీలకు ఛైర్మన్ల ప్రకటన**

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా 47 వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ)లకు కూటమి ప్రభుత్వం ఛైర్మన్లను ప్రకటించింది. 47 ఏఎంసీలకు ఛైర్మన్, సభ్యులతో కలిసి మొత్తం 705 నామినేటెడ్ పదవులను భర్తీ చేసింది. అభ్యర్థుల ఎంపిక కోసం ప్రజాభిప్రాయ సేకరణ జరిపారు. ప్రకటించిన 47 ఏఎంసీ ఛైర్మెన్ల పదవుల్లో 37 టీడీపీ, 8 జనసేన, 2 బీజేపీ నాయకులకు దక్కాయి. త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల ఛైర్మన్లను ప్రకటించనున్నారు.

| S.No. | Constituency | AMC | Chairman Name | Party |
|---|---|---|---|---|
| 1 | Bobbili | Bobbili | Narsupalli Venkatanaidu | TDP |
| 2 | Kurupam | Kurupam | Smt.Kadraka.Kalavathi | TDP |
| 3 | Narsipatnam | Narsipatnam | Ruttala Seshukumar | TDP |
| 4 | Palasa | Palasa | Malla Srinivasa Rao | TDP |
| 5 | Rampachodavaram | Rampachodavaram | Lotha Lakshmana Rao | TDP |
| 6 | Salur | Salur | Mukhi Surya Narayana | TDP |
| 7 | Srungavarapukota | Kothavalasa | Chokkakula Mallu Naidu | TDP |
| 8 | Visakhapatnam West | Visakhapatnam | Yelamanchali Aparna | TDP |
| 9 | Palakonda | Palakonda | Biddika Sandhyarani | JSP |
| 10 | Yelamachili | Yelamanchilli | Thatta Lova Kumari | JSP |
| 11 | Dendulur | Dendulur | Garapati Ramasita | TDP |
| 12 | Eluru | Eluru | Mamillaplli Pardha Saradhi | TDP |
| 13 | Jaggampeta | Jaggampeta | Adapa Bharath Babu | TDP |
| 14 | Mandapeta | Mandapeta | Chintapalli Ramakrishna | TDP |
| 15 | Tanuku | Tanuku | Kondeti Siva | TDP |
| 16 | Pithapuram | Pithapuram | Vakapalli Devi | JSP |
| 17 | Kakinada Rural | Karapa | Mudragadda Ramesh | JSP |
| 18 | Gannavaram (SC) | Nagaram | Penumala Lakshmi | JSP |
| 19 | Tadepalligudem | Tadepalligudem | Chapala Managa Bai | JSP |
| 20 | Unguturu | Unguturu | Kareti Jyothi | JSP |
| 21 | Addanki | Addanki | Varagani Padmavathi | TDP |
| 22 | Bapatla | Bapatla | Kavuri Srinivasa Reddy | TDP |
| 23 | Gudivada | Gudlavalleru | Potluri Ravi Kumar | TDP |
| 24 | Mangalagiri | Mangalagiri | Javvadi Kiran Chand | TDP |
| 25 | Narasaraopet | Narasaraopet | Punati Srinivasa Rao | TDP |
| 26 | Penamaluru | Penamaluru (HQ) Kankipadu | Anne Dhana Rama Koteswara Rao | TDP |
| 27 | Sattenapalli | Sattenapalli | Komatineni Shoba Rani | TDP |
| 28 | Avanigadda | Ghantasala | Thota Kanaka durga | JSP |
| 29 | Pamarru | Movva | Donepudi Sivaramaiah | BJP |
| 30 | Markapur | Markapur | Malepati Venkata Reddy | TDP |
| 31 | Nagari | Nagari | D.Rajamma | TDP |
| 32 | Pileru | Kalikiri | Malathi | TDP |
| 33 | Giddaluru | Giddaluru | Bailadugu Balaiah | TDP |
| 34 | Pileru | Piler | P Rama Murthy | TDP |
| 35 | Pileru | Valmikipuram | K Chandra Mouli | TDP |
| 36 | Sarvepalli | Sarvepalli | Gali Ramakrishna Reddy | TDP |
| 37 | GD Nellore | S.R.Puram | G.Jayanthi | TDP |
| 38 | Guntakal | Guntakal | Sugali Lakshmi Devi | TDP |
| 39 | Hindupur | Hindupur | U. Aswartha Narayana Reddy | TDP |
| 40 | Kalyandurg | Kalyanadurg | B.Lakshmi Devi | TDP |
| 41 | Madakasira | Madakasira | B.S. Gurumurthy | TDP |
| 42 | Mydukur | Mydukur | Ande Papaiah Gari Venkata Ravindra | TDP |
| 43 | Nandyal | Nandyal | Guntupalli Haribabu | TDP |
| 44 | Panyam | Panyam | Angajala Geetha | TDP |
| 45 | Pattikonda | Pattikonda | S Nabi Saheb | TDP |
| 46 | Yemmiganur | Yemmiganur | Kuruva Mallaiah | TDP |
| 47 | Dharmavaram | Dharmavaram | Jagga Nagaratnamma | BJP |

# పారిశ్రామిక హబ్‌గా ప్రకాశం జిల్లా

**- అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వ కృషి**
**- మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి**



కనిగిరి (చైతన్యరథం): ప్రకాశం జిల్లాను పారిశ్రామిక హబ్‌గా అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వ కృషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ప్రకాశం జిల్లా కనిగిరిలో ఏప్రిల్ 2న మంత్రి లోకేష్, అనంత్ అంబానీ శంకుస్థాపన చేయనున్న రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ స్థాపన ఏర్పాట్లు స్థానిక ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలిసి శుక్రవారం మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లాను పారిశ్రామిక హబ్‌గా అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వ కృషి చేస్తోందన్నారు. కనిగిరితో పాటు త్వరలో మార్కాపురం గిద్దలూరులో కూడా రిలయన్స్ బయోగ్యాస్ యూనిట్లు ఏర్పాటు చేస్తాం. గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో కమీషన్ల కక్కుర్తితో జగన్ పరిశ్రమలను తరిమేసి యువతకు ఉపాధి లేకుండా చేశారు. నేడు పరిశ్రమలు, పెట్టుబడులు తెచ్చి ఉద్యోగాలు కల్పించేందుకు మంత్రి లోకేష్ నిరంతరం శ్రమిస్తున్నారు. రాష్ట్ర యువత కోసం దావోస్‌లో లోకేష్ కాలినడకన పర్యటించారు. ఈ 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి డోలా స్పష్టం చేశారు.

# సమ్మర్ యాక్షన్‌ప్లాన్‌పై మంత్రి నారాయణ ఫోకస్

**- అధికారులతో టెలికాన్ఫరెన్స్**
**- తాగునీటి ఎద్దడి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశం**

అమరావతి (చైతన్యరథం): వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను పురపాలక, పట్టణాభివృద్ధిశాఖల మంత్రి నారాయణ ఆదేశించారు. మున్సిపాలిటీల్లో సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై దృష్టి పెట్టిన మంత్రి నారాయణ శుక్రవారం మున్సిపల్‌శాఖ ఉన్నతాధికారులు, అన్ని మున్సిపాలిటీల కమిషనర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తాగు నీటి ఎద్దడి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో సమీక్షించారు. తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. వారంలో మూడు సార్లు తాగునీటి సరఫరాపై సమీక్షిస్తానని తెలిపారు. పట్టణాలు, నగరాల్లోని శివారు ప్రాంతాలకు కూడా అవసరమైన మేర తాగునీరు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుధ్యంపైనా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో మున్సిపల్‌శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, డైరెక్టర్ సంపత్ కుమార్, ఇంజినీర్ ఇన్ చీఫ్ మరియన్న పాల్గొన్నారు.

# ప్రభుత్వం అండగా ఉంటుంది, న్యాయమే గెలుస్తుంది

- డాక్టర్ సుధాకర్ కుటుంబసభ్యులకు హెూం మంత్రి అనిత భరోసా
- ఇంటికెళ్లి కుటుంబాన్ని ఓదార్చిన హెూంమంత్రి
- కొడుకును కోల్పోవడం, సీబీఐ దర్యాప్తు ఆలస్యంపై తల్లి కావేరిబాయి భావోద్వేగం
- ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా
- వైసీపీ ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు డాక్టర్ సుధాకర్ బలయ్యారన్న హెూంమంత్రి



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖలో వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు బలైన అనస్థీషియా డాక్టర్ సుధాకర్ ఇంటికి హెూంమంత్రి అనిత స్వయంగా వెళ్లారు. తనను కలవాలనుకుంటున్నట్లు డాక్టర్ సుధాకర్ తల్లి కావేరిబాయి ఫోన్ చేసి హెూంమంత్రిని సమయం కోరారు. నన్ను కలవడానికి మీరెందుకమ్మా నేనే వస్తానని.. చెప్పి హెూంమంత్రి అనిత శుక్రవారం స్వయంగా వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. తన బిడ్డను కోల్పోయిన నాటి పరిస్థితులను, నేటికీ సీబీఐ దర్యాప్తు పూర్తికాకపోవడం తలచుకుని కావేరిబాయి ఈ సందర్భంగా భావోద్వేగానికి లోనయ్యారు. ధైర్యంగా ఉండాలని ఆలస్యమైనా న్యాయమే గెలుస్తుందని హెూంమంత్రి అనిత ఆమెకు ధైర్యం చెప్పారు. కూటమి ప్రభుత్వం తరఫున అన్ని విధాల అండగా ఉంటామని ఆ కుటుంబ సభ్యులని ఓదార్చారు. డాక్టర్ సుధాకర్ బాబు తల్లి కావేరిబాయి తన దృష్టికి తీసుకువచ్చిన అన్ని విషయాలను ముఖ్యమంత్రి చంద్రబాబుకి వివరించి తగు చర్యలు చేపడతామని హెూంమంత్రి అనిత భరోసానిచ్చారు.

కరోనా సమయంలో మాస్కుల వంటి కనీస వైద్య సౌకర్యాలు కూడా లేవని, రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు ఎవరూ తమకు సహకరించడం లేదని చెప్పినందుకు డాక్టర్ సుధాకర్‌ను అప్పటి వైసీపీ ప్రభుత్వం విధుల నుంచి సస్పెండ్ చేసింది. దీనిపై హైకోర్టులో కేసు నడిచింది. కోర్టు కూడా సీబీఐతో విచారణ జరిపించి ఆయనకు సంబంధించిన ఫిర్యాదులపై నివేదిక సేకరించింది. అప్పట్లో తెలుగు మహిళా అధ్యక్షురాలిగా అనిత రాసిన లేఖను సుమోటోగా తీసుకుని వైసీపీ ప్రభుత్వానికి ఆ నాడు హైకోర్టు నోటీసులు ఇచ్చింది. తరువాతి కాలంలో డాక్టర్‌ను సుధాకర్‌ను అప్పటి వైసీపీ ప్రభుత్వం పిచ్చివాడిగా ముద్రవేసి దారుణమైన వేధింపులకు గురిచేయటంతో ఆయన ఆత్మహత్య చేసుకున్నారు.

## ముస్లింల అభివృద్ధికి కట్టుబడిన కూటమి ప్రభుత్వం

**- ఇఫ్తార్ విందులో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**



నెల్లూరు (చైతన్యరథం): మైనారిటీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వంఅన్ని విధాలుగా కట్టుబడి ఉందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. సామాజిక సంక్షేమ పథకాలు, విద్య, ఉపాధి అవకాశాల్లో ముస్లిం సోదరులకు మెరుగైన అవకాశాలు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. నెల్లూరు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని కస్తూరిదేవి గార్డెన్స్‌లో శుక్రవారం నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పాల్గొని ముస్లిం సోదర, సోదరీమణులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో రంజాన్ మాసంలో ముస్లిం మైనార్టీ సోదరుల కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించామన్నారు. తర్వాత వైసీపీ పాలనలో కొంత నిర్లక్ష్యం జరిగింది. నేడు మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ప్రతి జిల్లాలో మైనార్టీ సోదరీ సోదరీమణులను ఈ పవిత్ర పండుగలో భాగస్వామ్యం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా ఇఫ్తార్ విందులు ఘనంగా జరుగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇఫ్తార్ విందులకు ప్రభుత్వం ఇప్పటికే నిధులు కూడా విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఇమామ్, మౌజాన్లకు గౌరవ వేతనాలు కూడా ఇస్తోంది. మసీదుల మరమ్మతులకు నిధులు కేటాయిస్తోంది. ఈ పవిత్ర రంజాన్ మాసం అనురాగం, సహనంతో కూడిన పవిత్ర సమయం. ఇది భక్తి, పరస్పర ప్రేమ, సేవాభావానికి ప్రతీక. ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు పాటిస్తూ సామాజిక సమైక్యతను పెంపొందిస్తున్న విధానం ప్రశంసనీయమని మంత్రి ఆనం అన్నారు. ముస్లిం మతపెద్దలతో కలిసి ప్రార్థనలు నిర్వహించిన మంత్రి.. ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేశారు.

ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్, మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ, ముస్లిం మత పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు లక్నోలో రాష్ట్రాల విద్యుత్‌మంత్రుల సమావేశం

**- హాజరుకానున్న మంత్రి గొట్టిపాటి**



అమరావతి (చైతన్యరథం): ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో వేదికగా శనివారం జరగనున్న విద్యుత్‌శాఖ మంత్రుల సమావేశానికి ఆంధ్రప్రదేశ్ విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరుకానున్నారు. కేంద్ర పునరుత్పాదక ఇంధనశాఖ సహాయ మంత్రి శ్రీపాద యశోనాయక్ అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యుత్‌శాఖ మంత్రులు హాజరుకానున్నారు. ఆయా రాష్ట్రాల్లో డిస్కంల ఆర్థిక పరిస్థితులపై ఈ సమావేశంలో మంత్రులు చర్చించనున్నారు. బకాయిల కారణంగా అప్పుల ఊబిలో కూరుకుపోయిన డిస్కంలను ఏ విధంగా లాభాల బాట పట్టించి ముందుకెళ్లాలనే అంశాలపై మంత్రులు, సంబంధిత అధికారులు సమాలోచనలు చేయనున్నారు. అంతేగాకుండా నష్టాల నుంచి రాష్ట్రాల డిస్కంలు కోలుకునేందుకు విద్యుత్‌శాఖ మంత్రులు కేంద్రానికి పలు వినతులు చేయడంతో పాటు, కేంద్రం నుంచి వచ్చే పథకాలను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు సహాయ, సహకారాలు కోరే అవకాశం ఉంది.

## ముస్లిం మైనార్టీల అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**- సింగరాయకొండ ఇఫ్తార్ విందులో మంత్రి డోలా**
**- పాల్గొన్న ఎంపీ మాగుంట, మ్యారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య**



సింగరాయకొండ (చైతన్యరథం): ముస్లిం మైనార్టీల అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శుక్రవారం ప్రకాశం జిల్లా సింగరాయకొండలో ఇఫ్తార్ విందులో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర మ్యారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి డోలా మాట్లాడుతూ ముస్లిం సోదర, సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లింలకు రంజాన్ మాసం పవిత్రమైనది. ధనిక, పేద తేడా లేకుండా ముస్లిం సోదరులందరూ మసీదుల్లో ప్రార్థనలు చేస్తారు. సాటి మానవునికి మేలు చేయాలని ఖురాన్ చెప్తోంది. ముస్లిం మైనార్టీల అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం. బడ్జెట్లో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి రూ.5,434 కోట్లు కేటాయించాం. హజ్ యాత్రకు రూ.14 కోట్లు కేటాయించాం. ఇమామ్‌లు, మౌజములకు ప్రతినెలా గౌరవ వేతనం ఇస్తున్నాం. కూటమి ప్రభుత్వం వచ్చాక మసీదులు, షాదీఖానాలకు మరమ్మతులు చేయిస్తున్నామని తెలిపారు.

ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఈ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు నిర్వహించడం తనకు సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

మ్యారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ నియోజకవర్గ ముస్లిం సోదరులతో కలిసి ఈ కార్యక్రమం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి బైపాస్ సర్జరీ తర్వాత మొట్ట మొదటగా ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేయడం సంతోషకరమన్నారు. ఆ అల్లా ఆశీర్వాదం ఈ రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని దామచర్ల సత్య ఆకాంక్షించారు.

## ప్రజాప్రగతి కోసం తెలుగుదేశం

**- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ సారథ్యంలో మరింత ముందుకు**
**- పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్**



అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరాన్ని ఢిల్లీ వీధుల్లో తాకట్టుపెట్టిన కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగు ప్రజలను రక్షించి, ఆత్మాభిమానాన్ని కాపాడే లక్ష్యంతో నందమూరి తారక రామారావు 1982 మార్చి 29వ తేదీన తెలుగుదేశం పార్టీని స్థాపించారని, పార్టీ ఆవిర్భవించిన 9 నెలల్లోనే అధికారం సాధించి ఆంధ్రప్రదేశ్‌లో నూతన శకానికి నాంది పలికారన్నారు. ఆకలితో అలమటించే పేదలకు పట్టెడన్నం పెట్టాలనే లక్ష్యంతో రెండు రూపాయలకే కిలో బియ్యం, తక్కువ ధరకే జనతా వస్త్రాలు, నిరుపేదలకు తలదాచుకోవడానికి గూడు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు ప్రవేశపెట్టిన రెండు రూపాయల కిలో బియ్యం పథకాన్ని నేడు అన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్నాయన్నారు. 43 ఏళ్ల తెలుగుదేశం పార్టీ ప్రస్థానంలో అనేక ఆటుపోట్ల నుండి పార్టీని కాపాడి, అదే సమయంలో ఉమ్మడి రాష్ట్రాన్ని, విభజిత ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత టీడీపీ జాతీయ అధ్యక్షుడు, సీఎం నారా చంద్రబాబు నాయుడికే దక్కుతుందన్నారు. సీఎం చంద్రబాబు, యువనేత, విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ సారథ్యంలో నేడు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కోటి పది లక్షలకు చేరటం ఒక రికార్డు అన్నారు. తెలుగుదేశం పార్టీని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ విజయవంతంగా ముందుకు తీసుకువెళుతున్నారన్నారు. అదేవిధంగా ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందించడంలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ముందంజలో ఉంటుందని పాతర్ల రమేష్ అన్నారు.

## నారా లోకేష్ ఘిబ్లీ ఫోటోలు... సామాజిక మాధ్యమంలో పోస్టు చేసిన యువనేత



సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉండే ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్.. శుక్రవారం కొన్ని ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకున్నారు. కుమారుడు నారా దేవ్షాన్ష్, సతీమణి నారా బ్రాహ్మణితో కలిసి ఉండే ఫోటోలను లోకేష్ ట్వీట్ చేశారు. అయితే ఈ ఫోటోలు ఘిబ్లీ స్టైల్‌లో ఉన్నాయి. హ్యాపీ టు జాయిన్ ఘిబ్లీఫైడ్ గ్యాంగ్ అంటూ నారా లోకేష్ ఈ ఫోటోలను షేర్ చేశారు. అలాగే హ్యాష్ ట్యాగ్ ఘిబ్లీస్టైల్ అంటూ రాసుకొచ్చారు. ఈ నేపథ్యంలో ఏమిటీ ఘిబ్లీ స్టైల్.. అనేది ఆసక్తికరంగా మారింది. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం ట్రెండింగ్‌గా ఉన్న ఈ అంశం గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

ప్రముఖ జపనీస్ యానిమేషన్ స్టూడియో సంస్థ అయిన స్టూడియో ఘిబ్లీ.. దీనిని రూపొందించింది. ఓపెన్ ఏఐ అధునాతన ఇమేజ్ జనరేషన్ ఫీచర్ ద్వారా ప్రజలు తమ నిజమైన ఫోటోలను ఘిబ్లీ స్టైల్‌లోకి మార్చుకోవచ్చు. ఈ ఫీచర్ ద్వారా మన ఫోటోలను చేతితో గీసిన చిత్రాల మాదిరిగా మార్చుకోవచ్చు.

**ఘిబ్లీ అంటే ఏమిటీ?**

స్టూడియో ఘిబ్లీని జూన్ 15, 1985న హయావో మియాజాకి, ఇసావో తకహతా ,తోషియో సుజుకి అనే ముగ్గురు స్థాపించారు. మియాజాకి ఈ స్టూడియోకు ఘిబ్లీ అనే పేరును పెట్టారు. ఘిబ్లీ అనేది ఇటాలియన్ పదం. సహారా ఎడారి నుంచి వచ్చే వేడి ధూళి గాలులు అని దీని అర్థం. ఘిబ్లీ స్టూడియో జానపద కథలు, పురాణాల ఆధారంగా అద్భుతమైన చిత్రాలను రూపొందించింది. ఇవి చూసేవారికి కనులవిందు చేస్తాయి.

ఘిబ్లీ అనే పేరు ఎందుకు పెట్టారంటే..

స్టూడియో ఘిబ్లీ వ్యవస్థాపకులు అయిన మియాజాకి తండ్రి విమానాల విడిభాగాల కంపెనీలో డైరెక్టర్‌గా పనిచేసేవారు. రెండవ ప్రపంచ యుద్ధంలో ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్‌ల కోసం ఆయన కంపెనీ రూడర్‌లను తయారుచేసింది. దీంతో మియాజాకికి విమానాల గురించి బాగా తెలుసు. అందుకే ఇటలీ సహారా స్కౌటింగ్ విమానం పేరును తన స్టూడియోకి పెట్టుకున్నారు. మియాజాకి తన స్టూడియో ద్వారా ఎన్నో అద్భుతమైన చిత్రాలను రూపొందించారు. ఆయన చిత్రాలు ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను అలరించాయి. మరోవైపు చాట్‌జీపీటీ ద్వారా మనం కూడా ఇప్పుడు ఘిబ్లీ స్టైల్‌లో ఫోటోలు తయారుచేసుకోవచ్చు. గూగుల్ ఐడీతోలో సైన్ ఇన్ అయ్యి.. ఇలాంటి ఫోటోలు తయారు చేసుకోవచ్చు.

## వీడివికేలతో గిరిజన కుటుంబాలకు ఆర్థిక ప్రయోజనం



రంపచోడవరం (చైతన్యరథం) : ప్రతి గిరిజన కుటుంబానికి జీవనోపాధి కల్పిస్తూ వారిని వ్యాపార వ్యవస్థాపకులకు మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వన్‌ధన్ వికాస్ కేంద్రాలను ప్రతి గిరిజనుడు వినియోగించుకోవాలని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి కోరారు. శుక్రవారం అల్లూరి జిల్లా, రంపచోడవరం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటిడిఏ) వద్ద రంపచోడవరం డివిజన్ పరిధిలో విడివికేలతో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ కట్ట సింహాచలంతో కలిసి ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గిరిజన కుటుంబాలు పండించే పంటలు, వారు సేకరించే అటవీ ఫలసాయాలను దళారులకు అమ్ముకోవడం వలన పెద్దఎత్తున నష్టపోతున్నారని, గిరిజన కుటుంబాలకు నష్టం కలగకుండా ఏర్పాటు చేసుకున్న విడివికేల ద్వారా రైతులు వారి పండించే పంటలకు వారు సేకరించి ఉత్పత్తులను విలువ పెంచి బ్రాండింగ్‌తో మార్కెటింగ్ సదుపాయం కల్పించుకోవడం వలన గిరిజన కుటుంబాలకు ఉపాధి కల్పించుకొనుటకు ఈ వీడివికేలు ఉపయోగపడతాయని అన్నారు. రైతులందరూ వీడివికే ఉత్పత్తులను అమ్ముకొనుట ద్వారా అధిక ఆదాయం పొంది జీవన ప్రమాణాలను పెంచుకోవాలన్నారు.

## ఈవీఎంల భద్రతకు పటిష్ఠ ఏర్పాట్లు



శ్రీకాకుళం (చైతన్యరథం): ఈవీఎంల భద్రతకు పటిష్ఠమైన చర్యలు చేపట్టినట్టు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ప్రాంగణంలో గల ఈవీఎం గోదాములను వివిధ రాజకీయ పార్టీల నాయకులతో కలిసి ఈయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈవీఎంల భద్రతా పరంగా ఎటువంటి లోపాలు లేకుండా, క ట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికల నిబంధనల మేరకు మూడు నెలలకో సారి ఈవీఎం గోదాములను తనిఖీ నిర్వహించడం జరగుతుందన్నారు. ఈవీఎంలను ట్రిపుల్ లాక్ పద్ధతిలో భద్రపరచడం జరిగిందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధు ల సమక్షంలో రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన, వైసీపీ, సీపీఎం, కాంగ్రెస్ తదితర పార్టీలకు చెందిన పీంఎజే బాబు, సురేష్‌సింగ్ బాబు, రౌతు శంకరరావు, ఎం.గోవింద్, బి.అర్జున్ కుమార్, సీహెచ్ భాస్కరరావు, కేవీ ఎల్‌ఎన్ ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో ఆస్తిపన్ను చెల్లింపుదారులకు మరో అప్డేట్-సర్కార్ ఆదేశాలు..!

ఏపీలో ఆస్తిపన్ను బకాయిల వసూళ్ల కోసం ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో ఇప్పటికే బకాయిల వసూళ్ల కోసం ఆస్తి పన్ను చెల్లింపుదారులకు వడ్డీలో 50 శాతం మాఫీ చేస్తూ నిర్ణయం తీసుకుంది. దీనికి కొనసాగింపుగా ఇప్పుడు మరో నిర్ణయం తీసుకుంది. దీంతో ఆస్తిపన్ను చెల్లింపుదారులు ఈ నెలాఖరులోపు బకాయిలు చెల్లించడానికి మరో అవకాశం లభించినట్లయింది. ఈ ఆర్థిక సంవత్సరం ఆస్తిపన్ను బకాయిల చెల్లింపు కోసం ఈ నెలాఖరు వరకూ అంటే 31వ తేదీ వరకూ గడువు ఉంది. ఈలోపు చెల్లిస్తే 50 శాతం వడ్డీ రాయితీ కూడా ఇస్తున్నారు. ఈ ఆఫర్ 31వ తేదీ వరకే వర్తిస్తుంది. కానీ ఈ నెల 30, 31 తేదీల్లో వరుసగా ఉగాది, రంజాన్ పండుగలు వచ్చాయి. అలాగే 30వ తేదీ ఆదివారం కూడా. దీంతో ఈ రెండు రోజుల్లో ఆస్తిపన్ను చెల్లించేందుకు కౌంటర్లు పనిచేయవు. కానీ ప్రభుత్వం పన్ను వసూళ్ల కోసం ఈ రెండు తేదీల్లోనూ కౌంటర్లు తెరిచి ఉంచాలని ఆదేశాలు ఇచ్చింది. ఏపీలోని మున్సిపాలిటీల్లో ఆస్తి పన్ను చెల్లింపుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ నెల 30,31 తేదీల్లో కూడా పన్నుల చెల్లింపు కౌంటర్లు పనిచేసేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపింది. ఆస్తి పన్ను బకాయిలు చెల్లించేందుకు వీలుగా మున్సిపల్ శాఖ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఆస్తి పన్ను బకాయిల వడ్డీపై 50 శాతం రాయితీ ప్రకటించిన ప్రభుత్వం.. మార్చి 31 వరకే గడువు ఉండటంతో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపింది. ఈ రెండు రోజుల్లో ఉదయం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకూ పనిచేయనున్న కౌంటర్లు పనిచేస్తాయని పేర్కొంది. పండుగలు కావడంతో తగిన సిబ్బంది ఉండేలా చూడాలని కమిషనర్లకు ఆదేశాలు జారీ చేసింది. అలాగే ఆన్ లైన్లోనూ పన్ను చెల్లించవచ్చని తెలిపింది.




## ప్రత్యామ్నాయంగా ఇచ్చిన భూములను ఎందుకు స్వాధీనం చేసుకోలేదు : పీతల మూర్తి

విశాఖపట్నం (చైతన్యరథం): పదివేల మందికి ఉపాధినిచ్చే లులూ మాల్ను విశాఖ నుంచి తరిమేసిన వైసీపీ ప్రభుత్వం, మాల్‌కు కేటాయించిన భూమికి ప్రత్యామ్నాయంగా ఇచ్చిన భూములను ఎందుకు స్వాధీనం చేసుకోలేదని కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ప్రశ్నించారు. శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కేటాయించిన భూముల్లో చేపడుతున్న నిర్మాణాల్లో సాయిరెడ్డి, జగన్ రెడ్డిలకు వాటాలు ఉన్నాయని, అందుకే ఆయా భూములు స్వాధీనం చేసుకోలేదని పేర్కొన్నారు. టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మేయర్ చేసిన అక్రమాలను బయట పెట్టడానికే అవిశ్వాసం ప్రవేశపెట్టామని పేర్కొన్నారు.

## వచ్చే ఏడాది నుంచి డిగ్రీ విద్యలో కీలక మార్పులు



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డిగ్రీ కాలేజీల్లోని కోర్సుల్లో వచ్చే విద్యా సంవత్సరం నుంచి కీలక మార్పులు చోటు చేసుకోనున్నాయి. 2025-26 విద్యా సంవత్సరం నుంచి రెండు మేజర్ సబ్జెక్టుల విధానాన్ని తీసుకురానున్నట్లు సర్కార్ నిర్ణయించింది. గత ప్రభుత్వ హయాంలో 2023-24 విద్యా సంవత్సరం నుంచి సింగిల్ మేజర్ సబ్జెక్టు విధానాన్ని. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డిగ్రీ కాలేజీల్లోని కోర్సుల్లో వచ్చే విద్యా సంవత్సరం నుంచి కీలక మార్పులు చోటు చేసుకోనున్నాయి. 2025-26 విద్యా సంవత్సరం నుంచి రెండు మేజర్ సబ్జెక్టుల విధానాన్ని తీసుకురానున్నట్లు సర్కార్ నిర్ణయించింది. గత ప్రభుత్వ హయాంలో 2023-24 విద్యా సంవత్సరం నుంచి సింగిల్ మేజర్ సబ్జెక్టు విధానాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. అంతకుముందు మల్టీడిసిప్లీనరీ విధానంలో మూడు సబ్జెక్టుల విధానం ఉండేది. దాన్ని తొలగించి సింగిల్ మేజర్ సబ్జెక్ట్‌ను తీసుకువచ్చింది. దీనితోపాటు మరో మైనర్ సబ్జెక్టులను చదివేలా మార్పులు చేశారు. సింగిల్ మేజర్ కారణంగా అనేక ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో అన్ని సబ్జెక్టులను అందుబాటులో ఉంచలేని పరిస్థితి ఏర్పడింది. మేజర్, మైనర్ సబ్జెక్టులను విద్యార్థులకు అందుబాటులో ఉంచితే అధ్యాపకుల సమస్య ఏర్పడుతుందని, కొన్ని సబ్జెక్టులను కొన్ని కాలేజీలకే పరిమితం చేశారు. దీంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మరోవైపు ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు బీఎస్సీ కంప్యూటర్, బీకాం కంప్యూటర్ లాంటి కోర్సులనే అత్యధికంగా ప్రవేశపెట్టాయి. విద్యార్థుల డిమాండ్‌కు అనుగుణంగా కోర్సులను మార్పు చేసుకున్నాయి. దీంతో అధిక మంది విద్యార్థులు ప్రైవేట్ వైపు మొగ్గు చూపారు. సింగిల్ మేజర్‌పై విమర్శలు వస్తున్నాయి. కూటమి సర్కార్ ఈ అంతరాన్ని గుర్తించి సింగిల్ మేజర్ సబ్జెక్ట్ స్థానంలో కొత్తగా రెండు మేజర్ సబ్జెక్టుల విధానం తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేస్తుంది. దీనితోపాటు ప్రాధాన్యత కలిగిన సబ్జెక్టులను మైనర్లుగా అమలు చేయాలని భావిస్తున్నారు. యూజీసీ ప్రకారం మూడేళ్ల డిగ్రీకి 120 క్రెడిట్లు ఉండాలి. నాలుగేళ్ల డిగ్రీకి 160 క్రెడిట్లు ఉండాలి. అయితే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాలేజీల్లో 2020-21 నుంచి నాలుగేళ్ల డిగ్రీని అమలు చేస్తున్నా అధిక మంది విద్యార్థులు మూడేళ్ల డిగ్రీనే ఎంచుకుంటున్నారు. యూజీసీ ప్రకారం మేజర్ సబ్జెక్టుకు 50% క్రెడిట్లు, రెండో మేజర్‌కు 40% క్రెడిట్లు ఇవ్వాల్సి ఉంటుంది. దీంతోపాటు కృత్రిమ మేధ, క్వాంటం కంప్యూటింగ్, డాటా అనలిటిక్స్ లాంటి వాటిల్లో మైనర్ డిగ్రీని ప్రవేశ పెట్టడంపైనా కసరత్తు చేస్తున్నారు. ఇలా మూడు సబ్జెక్టుల విధానం తీసుకువచ్చి మల్టీడిసిప్లీనరీగా డిగ్రీ కోర్సులు అమలు చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఈ మేరకు డిగ్రీ కరిక్యులమ్ మార్పు చేసేందుకు ఉన్నత విద్యామండలి 12 సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసింది. ఉన్నత విద్యామండలి అకడమిక్ అధికారి శ్రీరంగం ఈ కమిటీకి సభ్య కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. ఈ కమిటీ మూడు వారాల్లో నివేదిక సమర్పించనున్నగ్టు ఉన్నత విద్యామండలి ఇన్‌ఛార్జి కార్యదర్శి కృష్ణమూర్తి తెలిపారు.

## నియోజకవర్గ అభివృద్ధి చూసి ఓర్వలేకే విమర్శలు



ఎచ్చెర్ల (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ హయాంలో ఎచ్చెర్ల నియోజకవర్గం అభివృద్ధి చూసి మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ఓర్వలేక తమ నాయకుడు ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావుపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కూటమి నాయకులు ముప్పుడు సురేష్, బెందు మల్లేశ్వరరావు, రవి, పిషిని జగన్నాథంనాయుడు అన్నారు. ఆటవిడుపుగా ఎన్‌ఈఆర్ 11వ నెంబరు అంటూ స్కిట్ చేశారని, ఏ ఒక్కరి మనోభావాలు దెబ్బతినేలా చేయ లేదన్నారు. కార్యక్రమంలో కూటమి నేతలు డీజీఎం ఆనందరావు, లుకలాపు అప్పలనాయుడు, పిన్నింటి మధు, గొర్లె సాయి తదితరులు పాల్గొన్నారు.

# సీఐటీఐఐఎస్ 1.0 పథకం కింద అమరావతి, విశాఖ నగరాల ఎంపిక

- విశాఖకు రూ.52 కోట్లు మంజూరు
- అమరావతికి రూ.72 కోట్లు కేటాయింపు
- ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు బదులిచ్చిన కేంద్రమంత్రి



ఢిల్లీ/ ఏలూరు (చైతన్యరథం): సిటీ ఇన్వెస్ట్‌మెంట్స్ టు ఇన్నోవేట్, ఇంటిగ్రేట్ అండ్ సస్టైన్ (సిటీఐఐఎస్) పథకం 1.0, 2.0 కింద గత ఐదేళ్లలో ప్రాజెక్టుల వారీగా మంజూరు చేసి, వినియోగించిన నిధుల వివరాలపై పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు గృహనిర్మాణం మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ సహాయమంత్రి తోఖన్ సాహు లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. 2019 మార్చి 6న చేసుకున్న ఒప్పందం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి సిటీ ఇన్వెస్ట్‌మెంట్స్ టు ఇన్నోవేట్, ఇంటిగ్రేట్ అండ్ సస్టైన్ 1.0 ప్రోగ్రామ్ కింద అమరావతి, విశాఖపట్నం నగరాలు ఎంపికయ్యాయని, గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ నిర్వహిస్తున్న 39 పాఠశాలల అప్‌గ్రేడేషన్ కోసం కేంద్రం మంజూరు చేసిన రూ.52 కోట్లు వినియోగించినట్లు కేంద్రమంత్రి బదులిచ్చారు. సిటీఐఐఎస్ 1.0 కింద అమరావతి నగరానికి 15 ఇ-హెల్త్, వెల్‌నెస్ సెంటర్‌లు, 15 మోడల్ అంగన్‌వాడీ కేంద్రాలు, 14 ప్రాథమిక పాఠశాలలు, ఒక బహుళ ప్రయోజన స్మశాన వాటిక అభివృద్ధికి కేటాయించిన రూ.80 కోట్లకు గాను రూ.72 కోట్లు మంజూరు చేయగా, రూ.66.47 కోట్లు ఖర్చు చేశారని కేంద్ర మంత్రి బదులిచ్చారు. సిటీఐఐఎస్ 2.0 కింద, ఎంపికైన 21 రాష్ట్రాల్లో ఏపీ కూడా ఉందని, వాతావరణ చర్యల ప్రాజెక్టుల్లో పాల్గొంటుందని, 2025 మార్చి 3 త్రైపాక్షిక ఒప్పందం కుదరడంతో రాష్ట్రానికి రూ.23 కోట్లు కేటాయించారని కేంద్ర మంత్రి వెల్లడించారు. 2023 మే 31న ప్రారంభించిన 2.0 పథకం నగర స్థాయిలో వ్యర్థాల నిర్వహణ, రాష్ట్ర స్థాయిలో వాతావరణ సంస్కరణలు, జాతీయ స్థాయిలో సంస్థాగత బలపరిచే కార్యక్రమాలపై దృష్టి పెడుతుందని, సిటీఐఐఎస్ పథకం గురించి విస్తృత ప్రచారం ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు కేంద్ర మంత్రి బదులిచ్చారు.

# భీమవరం ప్రజలకు గుడ్ న్యూస్




ప్రయాణీకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలనే దార్శనికతతో, భారతీయ రైల్వేలు రైల్వే స్టేషన్లను భారీ స్థాయిలో పునరాభివృద్ధి చేయడం ద్వారా ఒక పెద్ద పరివర్తనను చేపడుతున్నాయి. "అమృత్ భారత్ స్టేషన్ పథకం" (ఏ.బి.ఎస్.ఎస్.) కింద, దక్షిణ మధ్య రైల్వే సేవలందిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 53 రైల్వే స్టేషన్లను రూ.2,611 కోట్ల వ్యయంతో ఆధునిక సౌకర్యాలను ప్రయాణీకులకు అందించడానికి మరియు వాటిని ప్రాంతీయ జనాభాకు వృద్ధి కేంద్రాలుగా మార్చడానికి పునరాభివృద్ధి చేస్తున్నారు. ఆగస్టు 2023 మరియు ఫిబ్రవరి 2024లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్టేషన్ల పునరాభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసినప్పుడు ఈ మిషన్‌కు గొప్ప విశిష్టత లభించింది. తిరుపతి మరియు నెల్లూరు రైల్వే స్టేషన్ల ప్రధాన పునరాభివృద్ధి పనులు కూడా చేపట్టబడ్డాయి మరియు పనులు వేగంగా జరుగుతున్నాయి, దీనితో పాటు, తిరుచానూరు రైల్వే స్టేషన్‌ను నిరంతరం పెరుగుతున్న యాత్రికుల రద్దీని తగ్గించడానికి క్రాసింగ్ స్టేషన్‌గా అభివృద్ధి చేస్తున్నారు మరియు రైలు వినియోగదారులు సౌకర్యవంతమైన మరియు అనుకూలమైన రైలు ప్రయాణాన్ని అందించేందుకు ప్రయాణీకులకు సకల సౌకర్యాల ఏర్పాటుతో స్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేస్తున్నారు.

విజయవాడ డివిజన్‌లోని భీమవరం టౌన్ (బి.వి.ఆర్.టి) రైల్వే స్టేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని "అమృత్ భారత్ స్టేషన్ పథకం" కింద ఎంపికైన 53 రైల్వే స్టేషన్లలో ఒకటి. దీనిని రూ.32.37 కోట్ల వ్యయంతో "అమృత్ భారత్ స్టేషన్ పథకం" కింద పునరాభివృద్ధి చేస్తున్నారు. భీమవరం టౌన్ రోజుకు సగటున 7587 మంది ప్రయాణీకులకు సేవలనందిస్తూ 33.20 కోట్ల వార్షిక ఆదాయంతోవిజయవాడ-భీమవరం జంక్షన్ విభాగంలోనున్న 'ఎన్. ఎస్. జి - 3' కేటగిరీ రైల్వే స్టేషన్. ఈ స్టేషన్‌లో అన్ని ఎక్స్‌ప్రెస్ - ప్యాసింజర్ రైళ్లు ఆగుతాయి.

**పూర్తయిన పనులు:** ప్లాట్‌ఫామ్ ఉపరితలం, కవర్ ఓవర్ ప్లాట్‌ఫామ్ షెల్టర్లు, వెయిటింగ్ హాల్, మాడ్యులర్ టాయిలెట్, ముఖభాగం, సర్క్యులేటింగ్ ఏరియా, లిఫ్ట్ల పనులు మొదలైన వాటితో సహా 55 శాతం కంటే ఎక్కువ భౌతిక పనులు పూర్తయ్యాయి. ఈ ఏడాది చివరి నాటికి మొత్తం ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోవడమైనది.

# ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేర్చే విధంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుంది : ఎమ్మెల్యే గోరంట్ల



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేర్చే విధంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం రాజమహేంద్రవరం రూరల్ మండలం పరిషత్ కార్యాలయం నందు మరియు కడియం మండల పరిషత్ కార్యాలయం నందు అసంపూర్తిగా నిలిచిపోయిన గృహ నిర్మాణ లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాలకు ముఖ్యఅతిథిగా రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి హాజరయ్యారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ... గత ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో ప్రజలను పూర్తిగా దగా చేసిందని, నియోజకవర్గంలో ఉండే ప్రజలకు చాలా దూర ప్రాంతాలలో స్థలాలు కేటాయించి, మోకాళ్ళ లోతు నీరు ఉండే ప్రాంతంలో స్థలాలు చూపించి ప్రజలను నట్టేట ముంచేసిందని ఎద్దేవా చేశారు. గృహ నిర్మాణంలో ఎస్సీ ఎస్టీ, బీసీలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అసంపూర్తిగా నిలిచిపోయిన గృహ నిర్మాణాలు పూర్తి చేసేందుకు అదనంగా మరొక 50 వేల రూపాయలు లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని, ఏ విధమైన మధ్యవర్తులు లేకుండా లబ్ధిదారుల ఖాతాకు నేరుగా డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రూరల్ మండలంలోని తొర్రేడు కాతేరు, కోలమూరు, పిడింగొయ్యి గ్రామాలలో 129 మంది లబ్ధిదారులకు మరియు కడియం మండలంలోని కడియపులంక, కడియం, జెగురుపాడు, ఎమ్మార్ పాలెం, దుళ్ళ, మురమండ, పొట్టిలంక, వీరవరం, దామిరెడ్డిపల్లి గ్రామాలలో 79 మంది లబ్ధిదారులకు వారి ఖాతాలకు సొమ్ములు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెలుగుబంటి సత్య ప్రసాద్, ప్రత్యేక అధికారి ఎన్.జ్యోతి, ఎం.పీ.డీ.వోలు డి.శ్రీనివాస్, కె.రమేష్ రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు మచ్చేటి ప్రసాద్, కడియం మండల టీడీపీ అధ్యక్షులు వెలుగుబంటి రఘురాం, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, మార్ని వాసుదేవ్, మార్గాని సత్యనారాయణ, బోడపాటి గోపీ, కురుకురు కిషోర్, ఆళ్ల ఆనందరావు, ముద్రగడ జెమ్మి, ప్రత్తిపాటి రామారావు చౌదరి, నిమ్మలపూడి గోవిందు, పెన్నింటి ఏక బాబు, బొరుసు సుబ్రమణ్యం, బోప్పన్ నానాజీ, హౌసింగ్ ఏ.ఈ సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యను పరిష్కరించాలి : ముప్పిడి



తాళ్లపూడి (చైతన్యరథం): వేసవి నేపథ్యంలో తక్షణమే తాగునీటి సమస్యను పరిష్కరించకపోతే సహించేది లేదని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని ప్రక్కిలంక, వేగేశ్వరపురం, పెద్దేవం, బల్లిపాడు, తిరుగుడుమెట్ట గ్రామాల్లోని ఎనిమిది మందికి సీఎంఆర్ఎఫ్ నుంచి సుమారు రూ.2.60లక్షల చెక్కులను అందజేశారు. వేగేశ్వరపురంలోని యానాదుల కాలనీలోని రెండు వీధుల్లో సుమారు 60 కుటుంబాలకు పైగా తాగునీరు సరఫరా లేక పలు ఇబ్బందులు పడుతున్నామని పలువురు మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఎక్కడా ఇంటింటికి తాగునీటి కుళాయిలు లేవన్నారు. పారిశుద్ధ్యం అధ్వానంగా మారిందని తెలిపారు. తక్షణమే సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి తాగునీరు. మురుగుకాల్వ సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. కొత్తపేట కాలనీలో వర్షం వస్తే మోకాలు లోతు నీటితో నిండిపోతుందని, సరైన మురుగుకాల్వ లేక దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. తాగునీటి బోరు నిమిత్తం రూ. 5లక్షలు మంజూరు చేశామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన అధ్యక్షులు పరమేశ్వరరావు, ఇ. రామకృష్ణ, జి. కృష్ణ, మాజీ అధ్యక్షుడు కైగాల శ్రీను. ఎత్తిపోతల పథకం అధ్యక్షుడు రాంబాబు, మాజీ సర్పంచి కాకర్ల శ్రీను, మాజీ ఎంపీపీ కోట్నీను, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోపి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్ : ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): మానవాళికి హితాన్ని బోధించే పండుగే రంజాన్ అని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ఆనంద రీజెన్సీలోని పందిరి ఫంక్షన్ హాల్లో జరిగిన జిల్లా స్థాయి అధికారిక ఇఫ్తార్ విందుకు కలెక్టర్ పి ప్రశాంతి, ఎస్పీ డి నరసింహ కిషోర్, జెసి చిన్న రాముడు తదితరులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు, మత పెద్దలకు, ఇఫ్తార్ విందుకు హాజరైన ప్రతీ ఒక్కరికీ, రంజాన్ శుభాకాంక్షలు తెలియచేశారు. ఇఫ్తార్ విందు ఉపసంహరణ కేవలం ఉపవాస దీక్ష విరమింప చెయ్యడం కాదు, మనకి ఉన్నదాన్ని మరొకరితో పంచుకోవడం అన్న సందేశం ఇవ్వడం జరిగిందన్నారు. దైవంపై నమ్మకం కలుగ చేసే గొప్ప గ్రంథం ఖురాన్ అన్నారు. మనకు జీవితాన్ని ఇచ్చిన దేవుడును ప్రార్థన చేయడం ద్వారా ప్రతి రోజు ఐదుసార్లు గుర్తుకు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా దాతృత్వం యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పే మాసం రంజాన్ అన్నారు. మనకు ఉన్నది ఐదుగురితో పంచుకోవడం, హజ్ యాత్ర చెయ్యడం ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా భావించే విషయాలు అన్నారు. రంజాన్ మాసం ఇచ్చే గొప్ప పిలువు దాతృత్వం అన్నారు. ముస్లిం మైనారిటీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. క్రమశిక్షణ దాతృత్వంతో ముస్లిం సోదరులందరూ అల్లా ఆశీస్సులతో కొరకు ఈ రంజాన్ మాసంలో ఎంతో పవిత్రముగా ఉపవాస దీక్షలను చేస్తారన్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ ప్రవక్తను గుర్తు చేసుకోవాలన్నారు. నగరంలో నెల రోజులుగా పవిత్రమైన రంజాన్ మాసంలో ప్రతి మసీదులో రంజాన్ ఇఫ్తార్ విందు కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగిందన్నారు. మైనార్టీల అభివృద్ధి అభ్యున్నతి కొరకు రూ.1300 కోట్లు అదనంగా కలుపుకొని మొత్తం రూ.5300 కోట్లు వారి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం బడ్జెట్లో కేటాయించిందన్నారు. 2014-2019 అప్పటి శాసనమండలి సభ్యులు ఆదిరెడ్డి అప్పారావు గారు ముస్లిం మైనార్టీల సంక్షేమానికి రు. 5 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. తాడితోట మసీదు వద్ద 3 లక్షల రూపాయలు తన సొంత ఖర్చుతో షెడ్డును నిర్మించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 43 డివిజన్లో అయేషా మసీదు వద్ద రూ. 7 లక్షల రూపాయలతో షెడ్డు నిర్మాణం, చేయనున్నట్టు తెలిపారు. 2వ డివిజన్‌లోని కునిమా మసీదు వద్ద 8 లక్షలతో వజూఖానా, తహరత్ ఖానా, స్త్రీల ఇస్తమా నిర్మించనున్నామన్నారు. జాంపేట కురేషీ మసీదు కబేళా హాలు నిర్మాణానికి రూ. 10 లక్షలు అందచేయనున్నట్లు తెలిపారు. 4వ డివిజన్ రాజేంద్రనగర్‌లోని బిలాల్ మసీదు నిర్మాణానికి రూ.లక్ష విరాళం అందచేయనున్నట్టు తెలిపారు.

# విద్యతో పాటు విద్యార్థుల అభిరుచి, ఆసక్తి, ఆలోచనలు ప్రోత్సహించడమే నిజమైన భోధన : ప్రత్తిపాటి




చిలకలూరిపేట (చైతన్యరథం): ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అభిరుచి, ఆసక్తి, ఆలోచనలు గ్రహించి, వారిని ఆ దిశగా ప్రోత్సహించడమే నిజమైన బోధన అని, పాఠశాలల్ని ఆధునిక వికాస కేంద్రాలుగా నిర్వహించే అతికొద్ది మంది ఉపాధ్యాయుల్లో శ్రీనివాసరావు ఒకరని మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. విద్యతో పాటు విద్యార్థుల చేతిరాతకు.. స్వచ్ఛత శుభ్రతలో పాఠశాలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కేలా చేయడం నిజంగా గర్వించాల్సిన విషయమని పుల్లారావు కొనియాడారు. యడ్లపాడు మండలం కొండవీడు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల రాష్ట్ర, జాతీయస్థాయిలో స్వచ్ఛపాఠశాలగా గుర్తింపు పొందడం వెనక ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, ఇతర ఉపాధ్యాయులు, భోధనేతర సిబ్బంది, విద్యార్థినీవిద్యార్థుల సమిష్టి కృషి ఎంతో ఉందని పుల్లారావు చెప్పారు. పాఠశాల వార్షికోత్సవానికి మాజీమంత్రిని ఆహ్వానించేందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లిన సందర్భంలో పాఠశాలకు వచ్చిన గుర్తింపు, విద్యార్థుల ప్రతిభాపాటవాలు వారు ఎమ్మెల్యేకు తెలియచేశారు. విద్యార్థులు తమ అందమైన చేతిరాతతో “వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్”లో చోటు దక్కించుకోవడాన్ని పుల్లారావు ప్రశంసించారు. విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపిన ఆయన కేవలం పాఠ్యాంశాలబోధనే కాక విద్యార్థుల ఆసక్తిని గమనించి వారిని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు ఎప్పుడూ ముందుండాలని మాజీమంత్రి సూచించారు. కొండవీడులోని మండల పరిషత్ పాఠశాల అభివృద్ధికి తనవంతు సహాయసహకారాలు అందించడానికి తానెప్పుడూ సిద్ధమేనని ప్రత్తిపాటి ఉపాధ్యాయులకు తెలియచేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛ పాఠశాల గుర్తింపు రావడంలో ముఖ్యపాత్ర పోషించిన ప్రధానోపాధ్యాయుడు జీ.శ్రీనివాసరావుని సన్మానించిన ప్రత్తిపాటి ఉపాధ్యాయుల్ని అభినందించారు. తనను తగిన విధంగా గౌరవించిన మాజీమంత్రికి ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు.

# క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం : ఎమ్మెల్యే గళ్ళా మాధవి




గుంటూరు (చైతన్యరథం): క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శుక్రవారం గుంటూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో టీడీపీ నాయకుడు “తిరివీది హరికృష్ణ” అధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీ-20 నాక్ అవుట్ టోర్నమెంట్ సీజన్ -2 ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యి విజేతలకు బహుమతులు అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఈ ఒత్తిడి జీవితంలో ప్రతి ఒక్కరు సతమతం అవుతున్నారని, వారంలో ఒక రోజు ఖచ్చితంగా క్రీడలకు కేటాయిస్తే మానసిక ఉల్లాసంతో పాటు మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోగలుగుతామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లి అనిల్, డాక్టర్ అన్వేష్, డాక్టర్ రాజా, కొండబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ నెల నుంచి రబీ కొనుగోలు... వచ్చే ఖరీఫ్ నాటికి ఆర్ఎస్‌కేలకు ప్రత్యేక శిక్షణ



విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్ 227వ బోర్డు సమావేశం విజయవాడ కానూరు సివిల్ సప్లై భవనంలో జరిగింది. మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, సివిల్ సప్లై కార్పొరేషన్ ఎండి మంజీర్ జిలాని, కమిషనర్ సౌరబ్ గౌర్, సివిల్ సప్లై కార్పొరేషన్ సభ్యులు బోడపాటి శ్రీధర్, కడాలి ఈశ్వరి, పద్మజ, ఆనంద్, కోటి, పట్టాభి, తోట పార్థసారథి, మహేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు సంస్థ అభివృద్ధికి, రాష్ట్ర ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా చర్యలు ఉంటాయని మంత్రి పేర్కొన్నారు. అందరూ గర్వపడే విధంగా ధాన్యం కొనుగోలు జరిగాయన్నారు. వచ్చే ఖరీఫ్ నాటికి ధాన్యం కొనుగోలు మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి ఆర్ఎస్‌కేలకు ట్రైనింగ్ ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ ఖరీఫ్ సీజన్లో 5,61,216 మంది రైతుల నుంచి 35,48,724 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని అందుకుగాను 8,138 కోట్ల రూపాయలు నగదు రైతులు ఖాతాలో జమ చేయడం జరిగింది. ఏప్రిల్ నెల నుంచి రబీ కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు మంత్రి తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేయడానికి దీపం-2 పథకాన్ని కూటమి ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకంలో తొలి ఉచిత సిలిండర్ పొందేందుకు ఈ నెలాఖరు (మార్చి 31, 2025) వరకే గడువు ఉందని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటి వరకు దీపం-2 పథకం ద్వారా 98 లక్షల మంది లబ్ధిదారులు మొదటి ఉచిత సిలిండర్‌ను పొందారని ఆయన వివరించారు. సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేయబడతాయి. నాలుగు నెలలకు ఒకసారి బుక్ చేసుకోవచ్చు. పట్టణ ప్రాంతాల్లో 24 గంటల్లో, గ్రామీణ ప్రాంతాల్లో 48 గంటల్లో గ్యాస్ డెలివరీ అందించబడుతుంది. డెలివరీ అయిన 48 గంటల్లోపు చెల్లించిన మొత్తం లబ్దిదారుల ఖాతాలో తిరిగి జమ అవుతుంది. ఈ పథకానికి సంబంధించిన ఏవైనా సమస్యలు, సమాచారం లోపం ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 1967కి కాల్ చేసి ఫిర్యాదు నమోదు చేసుకోవచ్చని వివరించారు.

### ప్రైవేటు గోడౌన్‌ల వద్ద ఏఐ కెమెరాలు - గ్రీన్ హౌస్ గోడౌన్‌లుగా మార్పు

రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ, రవాణా, భద్రత మరియు నిర్వహణను సమర్థవంతంగా చేయడమే లక్ష్యంగా ప్రైవేటు గోడౌన్ వద్ద ఏఐ కెమెరాల ఏర్పాటు - గోడౌన్‌లో ఉన్న సరుకు నిల్వ, భద్రతను టెక్నాలజీ ద్వారా పర్యవేక్షించేందుకు ప్రతి గోడౌన్ వద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయం. అదేవిధంగా ప్రతి గోడౌన్ పైభాగంలో సోలార్ ప్యానెల్‌లు ఏర్పాటు చేయడం ద్వారా గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రోత్సాహం జరుగుతుందన్నారు. విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా హాస్టల్స్‌లకు లక్ష 14 వేల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. తృణధాన్యాల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.. త్వరలో చౌక ధర దుకాణాల నుంచి రాగి, కొర్రలు, సజ్జలు అందించే విధంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది.. దీనిపై విధివిధానాలు త్వరలో ప్రకటిస్తామన్నారు. తృణధాన్యాల ఉత్పత్తి పెంచేందుకు, రైతులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

# నందిగామకి త్వరలో 25 నుంచి 50 పడకల ఆయుష్ పరిశోధన ఆసుపత్రి

**●ఎంపి కేశినేని శివనాథ్ ప్రశ్నకు కేంద్ర మంత్రి ప్రతాపరావు గణపత్రావ్ జాదవ్ బదులు**



ఢిల్లీ / విజయవాడ (చైతన్యరథం): నందిగామలో 25 నుంచి 50 పడకల ఇంటిగ్రేటెడ్ ఆయుష్ రీసెర్చ్ హాస్పిటల్ ఏర్పాటుకి సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖకు ప్రతిపాదనలు పంపిస్తే తక్షణం ఆమోదం తెలుపుతామని కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ సహాయమంత్రి (స్వతంత్ర బాధ్యత) ప్రతాపరావు గణపత్రావ్ జాదవ్ లోక్‌సభలో శుక్రవారం ఎంపీ కేశినేని శివనాథ్ అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కోరినట్లు నందిగామలో ఏర్పాటు చేయబోయే ఆయుష్ రీసెర్చ్ హాస్పటల్‌లో ఆయుర్వేదం, యునాని, హోమియోపతి, నేచురోపతి విభాగాలకు చెందిన డాక్టర్లు, మందులను కూడా అందుబాటులో వుంచటం జరుగుతుందన్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) నేషనల్ ఆయుష్ మిషన్ కింద నందిగామలో ఆయుర్వేదం, యునాని, హోమియోపతి, నేచురోపతి విభాగాలతో కూడిన ఇంటిగ్రేటెడ్ ఆయుష్ రీసెర్చ్ హాస్పిటల్‌ను స్థాపించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ప్రశ్నించారు. అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా 3000కి పైగా ఆయుష్ ఆసుపత్రులు స్థాపించబడ్డాయని, ఇందుకోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018లోనే నందిగామలో 25 పడకల ఇంటిగ్రేటెడ్ ఆయుష్ పరిశోధనా ఆసుపత్రి కోసం ఆయుష్‌శాఖకు భూమిని కేటాయించిందని తెలియజేశారు. ఇటీవల నిర్వహించిన ఒక సర్వేలో స్థానిక ప్రజలు 60-65% శాతంమంది ఆయుష్ చికిత్సలకు ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపిందని ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ద్వారా కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖకు నందిగామలో 25 నుంచి 50 పడకల ఇంటిగ్రేటెడ్ ఆయుష్ రీసెర్చ్ హాస్పిటల్ ఏర్పాటు కి సంబంధించి ప్రతిపాదనలు వీలైనంత త్వరగా పంపించేందుకు కృషి చేస్తానని ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఒక ప్రకటనలో తెలిపారు.

# మైనార్టీల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

గుడివాడ (చైతన్యరథం): మైనార్టీల సంక్షేమం, అభ్యున్నతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని గిడ్డంగుల సంస్థ రాష్ట్ర చైర్మన్ రావి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం బంటుమిల్లి రోడ్డులోని మియాఖాన్ మసీదులో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. నియోజకవర్గంలోని మైనార్టీలకు అండగా ఉంటానని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. మైనార్టీ నాయకులు జానీ షరీఫ్, షేక్ ఇబ్రహీం, అబ్దుల్ మున్వర్, రఫీ, షేక్ సర్కార్, సయ్యద్ గఫార్, మసీదు కమిటీ అధ్యక్షుడు వలీ, టీడీపీ నాయకులు రాంబాబు, సత్యనారాయణ, లింగం ప్రసాద్, చేకూరు జగన్మోహనరావు, రమేష్, శివ పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షా కేంద్రంలో ఇన్విజిలేటర్‌ను కాటేసిన పాము



ఏపీలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. మార్చి 17న ప్రారంభమైన పరీక్షలు ఏప్రిల్ 1 వరకు కొనసాగనున్నాయి. అయితే ఇటీవల పదో తరగతి విద్యార్థికి పాము కాటు ఘటన మరువక ముందే ఈసారి ఇన్విజిలేటర్‌ను పాము కాటేసింది. పల్నాడు జిల్లాలో చిలకలూరిపేట వేద స్కూల్లో ఈ ఘటన జరిగింది. టెన్త్ పరీక్షల ఛీఫ్ సూపరింటెండెంట్ కరిముల్లాకు పాము కాటు వేసింది. పరీక్షా కేంద్రంలో విధుల్లో ఉండగానే ఇన్విజిలేటర్‌ను పాము కాటేయడం కలకలం రేపింది. ఏపీలోని చిలకలూరిపేటలో ఈ ఘటన వెలుగుచూసింది. పాముకాటుకు గురైన కరీముల్లాను హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది. పరీక్షా కేంద్రంలో పాము కాటు విషయం తెలియడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. స్కూళ్లల్లోకి పాములు చొరబడుతుంటే ఏం చేస్తున్నారని నిర్వాహకులపై పేరెంట్స్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలకు పాము కరిస్తే ఎవరిది బాధ్యత అంటూ ప్రశ్నించారు. సాధారణంగా పాములు.. పొలాలు, అడవులు, ఏజెన్సీ ప్రాంతాల్లో నీటి వనరులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లోనే సంచరిస్తూ ఉంటాయి. అయితే అడవులు క్రమంగా తగ్గిపోవడం వల్ల పాములు జనావాసాల్లోకి వస్తున్నాయి. దీనికి తోడు పారిశ్రామికీకరణ వల్ల నీటి కాలుష్యం పెరగడంతో అవి బయట తిరుగుతున్నాయి. అందునా ఇప్పుడు వేసవి సమీపించడంతో.. వేడి తాపానికి నీటి కోసం అవి జనాలు ఉండే ప్రాంతాలకు వస్తున్నాయి. పాము కరచినపుడు నాటు వైద్యం, మంత్రవైద్యం కాకుండా తప్పనిసరిగా ఆసుపత్రుల్లోనే చికిత్స తీసుకోవాలి. ఏమాత్రం నిర్లక్ష్యం ఉండరాదని వైద్యనిపుణులు సూచిస్తున్నారు.

# ఘనంగా ఇఫ్తార్ విందు

## పాల్గొన్న మంత్రులు, ఆనం, నారాయణ, ఎమ్మెల్యేలు కోటంరెడ్డి తదితరులు

నెల్లూరు, (చైతన్యరథం): జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నగరంలో కస్తూరి దేవి గార్డెన్స్‌లో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి





నారాయణ, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కలెక్టర్ ఆనంద్, మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ, ముస్లిం మత పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ల పరిశీలన

## అధికారులకు నెల్లూరు కలెక్టర్ ఆనంద్ సూచనలు

నెల్లూరు, (చైతన్యరథం): ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే సాధారణ తనిఖీలో భాగంగా శుక్రవారం నెల్లూరు నగరంలోని ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఈవీఎం గోడౌన్లను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి వారి సమక్షంలో పరిశీలించారు. అధికారులకు తగు సూచనలు చేశారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తెలుగుదేశం పార్టీ షేక్ రసూల్, భారతీయ జనతా పార్టీ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ బాల సుధాకర్, బహుజన సమాజ్ వాది పార్టీ శ్రీరామ్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

**ఒంగోలులో..**

ఒంగోలు: కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్థానిక మామిడిపాలెంలోని ఈ.వి.ఎం. గోదాములను సందర్శించారు. త్రైమాసిక తనిఖీలలో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాముల తలుపులు తెరిచి వాటిలో భద్రపరిచిన అన్ని నియోజకవర్గాలకు సంబంధించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ పరికరాల పరిస్థితిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మి, రాజకీయ పార్టీల ప్రతినిధులు కోనేటి వెంకటరావు ( టి.డి.పి), దండు శ్రీనివాసరావు ( బిజెపి), ఎం. రమేష్ (జనసేన), దామరాజు క్రాంతి కుమార్ (వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ) , %ాఖ% రసూల్ ( కాంగ్రెస్ ), తదితరులు పాల్గొన్నారు. ఇ.వి.ఎం.ల పరిస్థితిపై రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు.



# అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రగతి పథంలో నడిపించండి

## ప్రజాపరిషత్ అధికారుల సదస్సులో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పిలుపు

వింజమూరు, (చైతన్యరథం): ఉదయగిరి నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలను అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రగతి పథంలో నడిపించాలని ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రజా పరిషత్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వింజమూరులోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఉదయగిరి నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల ప్రజా



పరిషత్ అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రీవెన్స్ డే లో వచ్చే సమస్యలను సత్వరమే పరిష్కరించాలని తెలియజేశారు.మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద పని దినాలను పెంచి ఉపాధి కల్పించాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద పనిచేసే ప్రతి పని ఉపయోగపడేలా ఉండాలన్నారు. రైతులను నాయకులను భాగస్వామ్యం చేసుకుంటూ పనులు చేయాలన్నారు. గత సంవత్సరంలో మండలాల వారీగా చేసిన పని వివరాలు బడ్జెట్ తదితర అంశాలను చర్చించారు. ప్రభుత్వానికి ప్రజలకు అధికారులు వారధిగా నిలిచి ప్రభుత్వానికి తనకు మంచి పేరు తేవాలని తెలిపారు. జఠిలమైన సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని జిల్లా అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరిద్దామని అధికారులకు ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎనిమిది మండలాల ఎంపీడీవోలు, ఈవోపీఆర్డీలు ఎనిమిది మండలాల టీడీపీ మండల కన్వీనర్లు నాయకులు తదితరులు ఉన్నారు.

## పీఏసీ సభ్యుడిగా ఎంపీ మాగుంట

నెల్లూరు, (చైతన్యరథం): పార్లమెంటు పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులుగా నియమితులైన ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాస్ రెడ్డిని శుక్రవారం పట్టణంలోని మాగుంట కార్యాలయంలో కలసిన టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్పీ మాజీ చైర్మన్ పి చంచల బాబు యాదవ్ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీనివాస్ రెడ్డి పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులుగా నియమించడం జిల్లాకే గర్వకారణం అని తెలియజేశారు. ఆయన వెంట సెన్సార్ బోర్డు మాజీ సభ్యులు ప్రమిద శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

# రంజాన్ తోఫా కిట్ల పంపిణీ

## శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నేత ధర్మవరపు



నెల్లూరు, (చైతన్యరథం): రంజాన్ పర్వదినం సందర్భంగా మునిసిపల్ మంత్రి డాక్టర్ నారాయణ ఆదేశాల మేరకు ఆయన సహకారంతో టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు, డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్ శుక్రవారం నెల్లూరు సిటీలోని 47వ డివిజన్‌కు సంబంధించిన 5 మసీద్ లలో ఇమామ్, మౌజన్‌లకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, రంజాన్ తోఫా కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి కలవకుంట భాస్కర్ , ఫిరోజ్ షేక్, మహాభాష షేక్, కంచి కృష్ణ, వీరమల్లు చంద్ర, నీలకంఠం మునికృష్ణ, సునీల్ సింగ్, కంచి కిరణ్, మహిళా టీం అలేఖ్య, నాగలక్ష్మి, రబియా, రమీజా సుహాసి, లావణ్య, కవిత పాల్గొన్నారు.

# శాంతి, సహనాలకు ప్రతీక రంజాన్

## ఇఫ్తార్ విందులో వేమిరెడ్డి అర్జున్‌రెడ్డి రంజాన్ తోఫా కిట్ల పంపిణీ

బుచ్చిరెడ్డిపాళెం, (చైతన్యరథం): రంజాన్ అంటే శాంతి సహనాలకు ప్రతీక అని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కుమారుడు అర్జున్‌రెడ్డి అభివర్ణించారు. శుక్రవారం బుచ్చిలో ముస్లిం సోదరులతో కలిసి ఆయన ఉపవాస దీక్ష విరమణలో పాల్గొన్నారు. అనంతరం మసీదు ఇమామ్ మౌజన్లకు రంజాన్ తోఫా కిట్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి మైనారిటీ నాయకులు షబ్బీర్, మహబూబ్ బాషా, సందాని, కౌన్సిలర్ రహమత్, ఫిరోజ్, బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, బత్తుల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీలకు స్వచ్ఛభారత్ ట్రాక్టర్ల పంపిణీ

## ప్రారంభించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్

## తోడొచ్చిన ఎమ్మెల్యే సతీమణి ప్రవీణ

వింజమూరు, (చైతన్యరథం): స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా, స్వచ్ఛ భారత్ నిధుల నుండి చాకలికొండ, కాటేపల్లి పంచాయతీలకు మంజూరైన రెండు ట్రాక్టర్లను ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులకు, ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి సమక్షంలో పంపిణీ చేశారు. ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్లను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రవీణ దంపతులు ట్రాక్టర్‌పైకి ఎక్కి నడిపారు. అనంతరం కాకర్ల ప్రవీణ, సర్పంచ్ చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్యం మెరుగుకై సుమారు 12 లక్షల రూపాయల విలువ కలిగిన ట్రాక్టర్లను పంపిణీ జరిగిందన్నారు. వీటిని వినియోగించుకొని గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరిచి స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ట్రాక్టర్ల ద్వారా సేకరించిన చెత్తను సంపద కేంద్రాలకు తరలించి సంపద సృష్టించాలని తెలిపారు. ఇంతకాలం వాహనం లేని ఈ రెండు పంచాయతీలకు వాహనాలు రావడం పట్ల గ్రామ సర్పంచులు నాయకులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చాకలి కొండ సర్పంచ్ కుమారి ఉప్పిరెట్ల సుబ్బలక్ష్మి కుమారి, డాక్టర్ వెంకటేశ్వర్లు, పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య వింజమూరు మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, కొండాపురం మాజీ జెడ్పీటీసీ సభ్యుడు దామా మహేష్ టెలిఫోన్ అడ్వైజర్ కమిటీ డైరెక్టర్ తాటికొండ అనూష కాటేపల్లి సర్పంచ్ ముప్పూరి విజయ లక్ష్మమ్మ, లెక్కల వెంగళరెడ్డి దిండు నారాయణ ఉప సర్పంచ్ నాగేంద్రబాబు కేశవ నారాయణ దిండు కిరణ్ దిండు వెంకటేష్ కార్యదర్శులు శేఖర్ షరీఫ్ తదితరులు ఉన్నారు.



# అందరికీ మంచి జరగాలి

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆకాంక్ష

రాయచోటి, (చైతన్యరథం): పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరికీ మంచి జరగాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆకాంక్షించారు. శుక్రవారం సాయంత్రం రాయచోటి పట్టణంలోని ఫ్రూట్స్ మండీల ఆవరణంలో రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సర్వమతాల సారాంశం ఒక్కటేనని, ఉపవాస దీక్షలు, ఆరాధన ప్రార్ధనలు, మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందించడమే రంజాన్



యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. మైనార్టీ సోదరులు ఈ మాసాన్ని ఎంతో పవిత్రంగా భావిస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున శుక్రవారం ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ముస్లిం సోదరులందరూ 30 రోజుల పాటు ఎంతో నిష్టగా ఉపవాసం ఉండి ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ప్రతి ఒక్కరూ అల్లా మన్ననలు పొందాలన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో రంజాన్ పవిత్రతను గుర్తించి అల్లా అనుసరించిన మార్గంలో నడవాలన్నారు. రానున్న రోజులలో హిందూ, ముస్లిం సోదరులు కలిసిమెలిసి జీవించి అన్నమయ్య జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో 30 రోజులుగా ముస్లిం సోదరులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాసం ఉండి మూడు పూటలా నమాజ్ చేసుకోవడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఈ రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరికీ మంచి జరగాలని అల్లాను ప్రార్థిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విందుకు హాజరైన ప్రజా ప్రతినిధులు, అధికారులు, ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.

# వాడవాడలా టీడీపీ జెండా ఎగరాలి

## శ్రీనగర్ కాలనీలో అర్బన్ పార్టీ కార్యాలయానికి భూమి పూజ
## తరలి రావాలని శ్రేణులకు ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపు

అనంతపురం, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున అనంతపురం నగరంలో అర్బన్ టీడీపీ కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ జరగనుంది. ఇందుకోసం నగరంలోని శ్రీనగర్ కాలనీలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. శుక్రవారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. ప్రతి వాడలోనూ పసుపు జెండా ఆవిష్కరణ జరగాలని సూచించారు. అదే సమయంలో అర్బన్ పార్టీ నూతన కార్యాలయం నిర్మాణానికి భూమి పూజ నిర్వహించాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఉన్న అర్బన్ కార్యాలయానికి సమీపంలోనే పార్టీ కార్యాలయం నిర్మించాలని భావించారు. నేడు జరిగే భూమి పూజ కార్యక్రమానికి పార్టీ నాయకులు,



కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపునిచ్చారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజునే కార్యాలయ నిర్మాణం కూడా ప్రారంభమవుతుండటం సంతోషంగా ఉందన్నారు. ఎప్పటికీ గుర్తుండేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని పార్టీ ముఖ్యనాయకుల్ని ఆదేశించారు..

# ఎంసీ చైర్మన్‌గా గుంటుపల్లి

## మంత్రి ఫరూక్‌ను కలిసిన హరిబాబు

కర్నూలు, (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం శుక్రవారం ప్రకటించిన మార్కెట్ కమిటీ చైర్మన్ లిస్టులో నంద్యాల మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా గుంటుపల్లి హరిబాబుకు చోటు దక్కింది. ఈ సందర్భంగా నంద్యాల నూతన 17 వ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు తమ బృందంతో ఆంధ్రప్రదేశ్ న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను వారి కార్యాలయం (రాజ్ టాకీస్) నందు మర్యాదపూర్వకంగా కలిశారు.

# ప్రాచీన తెలుగు అధ్యయన కేంద్రానికి స్వయంప్రతిపత్తి

## సాధనకు కృషి చేస్తానని సోమిరెడ్డి హామీ

వెంకటాచలం, (చైతన్యరథం): ఉగాది పర్వదినం సందర్భంగా వెంకటాచలంలోని ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ద్విశతాధిక జాతీయ కవి సమ్మేళనం కార్యక్రమంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. డాక్టర్ తిరుమల స్వాతి రచించిన మాడభూషి కవిత్వానుశీలన గ్రంథాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవులను సోమిరెడ్డి ఆత్మీయ ంగా సత్కరించారు.




పెద్దలు, మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు చొరవతో ఈ ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం సర్వేపల్లి నియోజకవర్గంలో ఏర్పాటయిందన్నారు. ప్రస్తుతం మైసూరులో ఉన్న కన్నడ అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రానికి స్వయం ప్రతిపత్తి కావాలని మాడభూషి సంపత్ కోరారన్నారు. మన కేంద్రమంత్రులు, రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో కచ్చితంగా స్వయం ప్రతిపత్తి సాధించుకుంటామన్నారు. ప్రస్తుతం స్వర్ణభారత్ ట్రస్ట్ బిల్డింగ్‌లో తాత్కాలిక నడుస్తున్న ఈ కేంద్రానికి జాతీయ రహదారి పక్కనే 5 ఎకరాల భూమి కేటాయింపు జరిగిందని వెల్లడించారు. దీని భవన నిర్మాణానికి రూ.50 కోట్ల నిధులు అవసరమని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారున్నారు. ఆ నిధులను సాధించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ రోజు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 200 మందికి పైగా కవులు సర్వేపల్లి నియోజకవర్గ కేంద్రానికి రావడం గర్వంగా ఉందన్నారు. ఇది అందరి అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.

# ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

## మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి పిలుపు

మంత్రాలయం, (చైతన్యరథం): నియోజకవర్గం పరిధిలోని మంత్రాలయం,పెద్దకడుబూరు, కోసిగి, కౌతాళం మండలాలలో గల పాఠశాలల్లో వచ్చే విద్యా సంవత్సరానికి మౌలిక వసతులు ఉపాధ్యాయుల కొరత తదితర అంశాలపై ఇంచార్జ్ క్యాంపు కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి, ఎంఈఓలతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారికి నాలుగు మండలాల ఎంఈవోలు పాల్గొన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో ప్రతి మండలంలోని పాఠశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థులకు తాగునీరు మరుగుదొడ్లు సమస్య లేకుండా చూడాలన్నారు. అలాగే ఎక్కడైనా టీచర్ల కొరత ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలో ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలని అన్నారు. పాఠశాలలు భవనాలు శిధిలావస్థలో ఉంటే వాటి స్థానంలో కొత్త వాటిని నిర్మించేందుకు ప్రతిపాదనలు తమకు తెలియచేయాలనీ సూచించారు.అనంతరం డీఈవో మాట్లాడుతూ 117 జీవో రద్దు చేసినందుకు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదలు తెలియచేసారు.

# సీఎం చంద్రబాబుతోనే చేనేతల సంక్షేమం

## నేను నాన్నలా సేవ చేయాలని వచ్చా
## నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్
## జాతరలా వచ్చిన నగరి పవర్ లూమ్ కార్మికులు
## పోటెత్తిన భారీ బహిరంగ సభతో కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు

నగరి, (చైతన్యరథం): సీఎం చంద్రబాబుతోనే చేనేతల సంక్షేమం సాధ్యమని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు.ఎన్నికలలో ఇచ్చిన ఐదువందల యూనిట్లు ఉచిత కరెంట్ హామీనీ పది నెలలో నెరవేర్చిన కూటమీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలపడానికి నగరి పవర్‌లూవమ్ కార్మికులు జాతరలా తరలివచ్చారు. భారీ బహిరంగసభకు ఉప్పెనలా పోటెత్తి కూటమి సారథి ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా



బహిరంగ సభనుద్దేశించి ఎమ్మెల్యే భాను మాట్లాడారు. ఎన్నికల సమయంలో పవర్ లూమ్ కార్మికుల బాధలు చూశామన్నారు. గత వైసీపీ పాలనలో పెంచిన కరెంట్ చార్జీలను భరించలేక మరమగ్గ కార్మికులు వృత్తిని వదిలేసి వలసలు పోయారన్నారు. మరికొందరు రోజువారీ కూలీలుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల బాధలు చూసే ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు నగరిలో ఐదువందల యూనిట్లు ఉచిత కరెంట్ ఇస్తానని హామీ ఇచ్చారన్నారు. అధికారికంలోకి వచ్చిన పది నెలలలో ఐదువందల యూనిట్ల ఉచిత కరెంట్ హామీ నెరవేర్చారన్నారు. ఇచ్చిన హామీ నీ నెరవేర్చిన సీఎం చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్‌కు నియోజకవర్గ ప్రజలు తరపున కృతజ్ఞతలు తెలిపారు. అబద్ధపు హామీలు ఇచ్చి పవర్ లూమ్, చేనేత కార్మికులను మోసం చేసిన ఘనత వైసీపీదేనన్నారు. అన్నారు. ఇచ్చిన హామీని అమలు చేసిన ఘనత కూటమీ ప్రభుత్వానిదన్నారు. గత ఐదేళ్ళుగా నగరిలో అవినీతి, దోచుకోవడం మాత్రమే చూడగలిగామన్నారు. ఇప్పుడు ఎక్కడ చూసినా కొత్త రోడ్లు సహా ఇతర అభివృద్ధి పనులు కనపడుతున్నాయన్నారు. తాను డబ్బులు సంపాదించడానికి రాజకీయాల్లో రాలేదన్నారు. నాన్న ముద్దుకృష్ణమనాయుడులా నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడానికి వచ్చానన్నారు. ఎక్కడ కూడా ఒక్క రూపాయి అవినీతి లేకుండా పనిచేస్తానన్నారు. నియోజకవర్గంలో అరవై కోట్ల రూపాయలతో వందలాది రోడ్లు వేశామన్నారు. ఇంకా కోట్లాది రూపాయిల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. నలభైఐదు వేల మెజారిటీ కార్యకర్తల, నేతల కృషితో లభించిందన్నారు. అంతటి ఆదరణ చూపించిన ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. నగరి అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తానని హామీ ఇచ్చారు.



# ఏప్రిల్‌లో ప్రధాని మోదీ విదేశీ పర్యటన

## థాయ్‌లాండ్, శ్రీలంక అధినేతలతో భేటీ



ప్రధాని నరేంద్ర మోదీ థాయ్లాండ్, శ్రీలంక పర్యటన షెడ్యూల్ ఖరారయింది. ఏప్రిల్ మొదటి వారంలో మోదీ ఆయా దేశాలకు వెళ్లనున్నట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది.

థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ ఆహ్వానం మేరకు మోదీ ఆ దేశంలో పర్యటించనున్నారు. ఏప్రిల్ 3,4 తేదీల్లో థాయ్‌లాండ్‌లో జరగనున్న 'బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్' కూటమి సమావేశంలో పాల్గొంటారు. అందులో ప్రాంతీయ సహకారం, భాగస్వామ్య బలోపేతంతో పాటు భద్రత, వాణిజ్యం, పెట్టుబడులు, ఆహారం, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై దేశాధినేతలు చర్చిస్తారు. ఈ పర్యటనలో భాగంగా పేటోంగ్టార్న్ మోదీ భేటీ అవుతారు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సహకారం పెంపు, వాణిజ్యం వంటి పలు అంశాలపై ఇరువురు నేతలు చర్చించనున్నారు. అనంతరం ఏప్రిల్ 4న మోదీ శ్రీలంక వెళతారు.

ఆ దేశాధ్యక్షుడు అనురకుమార దిసనాయకే గతేడాది భారత్లో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా కుదిరిన పలు ఒప్పందాలపై ఇరువురు నేతలు చర్చించనున్నారు. అక్కడి పలువురు రాజకీయ నేతలతో కూడా మోదీ సమావేశమవుతారు. ఈ పర్యటనలో భాగంగా సంపూర్ సోలార్ పవర్ జనరేషన్‌తో సహా పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభిస్తారు.

# దల్లేవాల్ రైతు దీక్ష విరమణ

**- ఆయన కర్షకనాయకుడని సుప్రీం ప్రశంసలు**

**- నివేదిక ఇవ్వాలని పంజాబ్ ప్రభుత్వానికి ఆదేశం**



రైతుల డిమాండ్ల సాధన కోసం రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ నిరవధిక నిరసన కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. పంజాబ్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అంగీకరిస్తూ శుక్రవారం ఆయన నీటిని స్వీకరించి తన దీక్షను విరమించారు. ఈ విషయాన్ని ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలియజేసింది. ఖనౌరి, శంభు సరిహద్దుల్లో నిరసన తెలుపుతున్న వారిని చెదరగొట్టి రహదారులను తెరిచినట్లు పేర్కొంది. రైతుల డిమాండ్ల సాధన కోసం తన ప్రాణాలను ఫణంగా పెట్టిన దల్లేవాల్‌ను అత్యున్నత న్యాయస్థానం ప్రశంసించింది. రైతులకు మంచి చేయాలనే ఆలోచన తప్ప ఆయనకు ఎలాంటి రాజకీయ అజెండా లేదని పేర్కొంది. అతడు నిజమైన కర్షక నాయకుడని కీర్తించింది. క్షేత్రస్థాయిలో ప్రస్తుత పరిస్థితికి సంబంధించిన నివేదికను సమర్పించాలని పంజాబ్, హరియాణా ప్రభుత్వాలను ఆదేశించింది. రైతుల ఫిర్యాదులను పరిశీలించి, అక్కడి స్థితిని తెలియజేసే నివేదికలను దాఖలు చేయాలని మాజీ హైకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలోని ఉన్నతాధికార కమిటీని కోరింది. దల్లేవాల్‌కు వైద్యసహాయం అందించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాన్ని పాటించనందుకు పంజాబ్ ప్రధాన కార్యదర్శి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌పై విధించిన కోర్టు ధిక్కార చర్యలను కూడా ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది. పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం వంటి డిమాండ్లతో నవంబరు 26 నుంచి జగ్జీత్ సింగ్ దల్లేవాల్ పంజాబ్-హరియాణా సరిహద్దులోని ఖనౌరీ శిబిరం వద్ద నిరవధిక నిరసన దీక్ష చేపట్టారు. దీంతో రోజురోజుకీ ఆయన ఆరోగ్యం క్షీణిస్తుండటంతో వైద్యసహాయం అందించాలని సుప్రీం అక్కడి ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. అయితే దల్లేవాల్‌కు వైద్యం అందించడానికి వెళ్లే రైతు సంఘాలు అడ్డుకుంటున్నాయని, కనీసం ఐవీ ఫ్లూయిడ్‌లు కూడా ఇచ్చేందుకు వీలుచిక్కడం లేదని పంజాబ్ ప్రభుత్వం పలుమార్లు నిస్సహాయత వ్యక్తం చేసింది. రైతు ప్రతినిధులతో చర్చలకు కేంద్రం అంగీకరిస్తే వైద్యసాయం పొందడం తనకు సమ్మతమేనని రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ఇటీవల ప్రకటించారు.

# కేజ్రీవాల్‌పై కేసు విచారణ వాయిదా

**ప్రజాధనం దుర్వినియోగం చేశారని ఆరోపణ**



ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారనే ఆరోపణలపై పిటిషన్ దాఖలైన నేపథ్యంలో ఆయనపై కేసు నమోదు చేయాలని ఇటీవల ఢిల్లీ కోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఇందులోభాగంగా ఢిల్లీ పోలీసులు కేజ్రీవాల్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈమేరకు పోలీసులు న్యాయస్థానానికి నివేదికను సమర్పించారు. ఈ కేసుకు సంబంధించిన విచారణ జరుగుతోందని, మరింత సమయం కావాలని కోర్టును అభ్యర్థించారు. దీంతో తదుపరి విచారణను ఏప్రిల్ 18కి కోర్టు వాయిదా వేసింది. 2019లో ద్వారకలో భారీ హోర్డింగ్లు ఏర్పాటుచేయడానికి ప్రజానిధులు దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ ఢిల్లీ రౌజ్‌అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ వ్యవహారంలో కేజ్రీవాల్ సహా ఇతరులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా ఆదేశాలు ఇవ్వాలంటూ పిటిషనర్ న్యాయస్థానాన్ని కోరారు. ఆ అభ్యర్థనను ఢిల్లీ కోర్టు అంగీకరించింది.

# భావ ప్రకటన హక్కును గౌరవించాల్సిందే

**- సుప్రీంకోర్టు స్పష్టీకరణ**



"ఓ వ్యక్తి అభిప్రాయాలను ఎక్కువమంది వ్యతిరేకించినా సరే.. ఆ వ్యక్తి భావ ప్రకటనా హక్కును తప్పనిసరిగా గౌరవించాల్సిందే" అని సుప్రీంకోర్టు వెల్లడించింది. కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్ గర్హి వివాదాస్పద వీడియో పోస్టు సంబంధించిన కేసుపై విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. వాక్ స్వాతంత్య్రం అనేది ప్రజాస్వామ్య వ్యవస్థలో అంతర్భాగమని, దాన్ని రక్షించడం కోర్టుల విధి అని స్పష్టంచేసింది. అసలేం జరిగిందంటే.. గుజరాత్‌కు చెందిన కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్ గర్హి గతేడాది డిసెంబరులో తన ఎక్స్ ఖాతాలో ఓ వీడియో పోస్ట్ చేశారు. 46 సెకన్ల నిడివి ఉన్న వీడియోలో ఇమ్రాన్ ఓ పెళ్లి వేడుక మధ్యలో నడిచివస్తుండగా ఆయనపై పూలవర్షం కురిసింది. బ్యాక్‌గ్రౌండ్‌లో ఓ పద్యం వినిపించింది. అయితే, ఆ పద్యంలోని పదాలు రెచ్చగొట్టేలా ఉన్నాయని, మత విశ్వాసాలు, సామరస్యాన్ని, జాతి ఐక్యతను దెబ్బతీసేలా ఉన్నాయని ఆరోపణలు వచ్చాయి. ఈక్రమంలోనే ఆయనపై కేసు నమోదైంది.

ఈ కేసును కొట్టివేయాలని కాంగ్రెస్ ఎంపీ గుజరాత్ హైకోర్టును ఆశ్రయించగా.. ఆయన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టేసింది. దీన్ని సవాల్ చేస్తూ ఆయన సుప్రీంకోర్టుకు వెళ్లారు. దీనిపై తాజాగా విచారణ చేపట్టిన జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ధర్మాసనం.. గుజరాత్ పోలీసుల తీరుపై అసహనం వ్యక్తంచేసింది. ఎలాంటి నేరం లేకపోయినా.. అత్యుత్సాహం ప్రదర్శించారని వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా వాక్ స్వాతంత్య్రం పై ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది.

"కవిత్వం, నాటకం, సినిమాలు, వ్యంగ్యం, కళలు, సాహిత్యం వంటివి మనుషుల జీవితాన్ని మరింత అర్థవంతం చేస్తాయి. ఆలోచనలు, అభిప్రాయాలను వ్యక్తీకరించే స్వేచ్ఛ లేనప్పుడు.. ఆర్టికల్ 21 ప్రకారం గౌరవప్రదమైన జీవితాన్ని గడపడం అసాధ్యం. ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్య వ్యవస్థలో.. విభిన్న అభిప్రాయాలను.. ప్రతివాదనలతో ఎదుర్కోవాలే తప్ప అణచివేతతో కాదు. ఒకవేళ ఆ వ్యాఖ్యలపై ఆంక్షలు విధించాల్సివస్తే.. అవి సహేతుకంగా ఉండాలే గానీ.. ఊహాజనితంగా కాదు. ఓ వ్యక్తి అభిప్రాయాలను ఎక్కువమంది వ్యతిరేకించినా సరే.. ఆ వ్యక్తి భావ ప్రకటనా హక్కును తప్పనిసరిగా గౌరవించాల్సిందే. వాక్ స్వాతంత్య్రం అనేది ప్రజాస్వామ్యంలో అంతర్భాగం. ప్రజల ప్రాథమిక హక్కును కాపాడటం న్యాయస్థానాల విధి" అని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ కేసులో కాంగ్రెస్ ఎంపీపై నమోదైన కేసును సుప్రీంకోర్టు కొట్టేసింది.

# ఆహార బిల్లుల్లో సర్వీసు చార్జీలు అక్రమ వ్యాపారమే

**- హోటళ్లు, రెస్టారెంట్లపై ఢిల్లీ హైకోర్టు ఆగ్రహం**



హోటళ్లు, రెస్టారెంట్లు ఆహార బిల్లుల్లో సర్వీస్ ఛార్జీలను కలిపి వసూలు చేస్తుండడంపై ఢిల్లీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సర్వీస్ ఛార్జీలను వినియోగదారులు కచ్చితంగా చెల్లించేలా బిల్లులో వాటిని కలిపి ఇవ్వడం వారి హక్కులను ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొంది. రకరకాల పేర్లతో ఛార్జీలు వసూలు చేయడం అన్యాయమైన వ్యాపార విధానాలతో సమానమని మండిపడింది. సర్వీస్ ఛార్జీలు చెల్లించాలా.. వద్దా..? అనే విషయాన్ని కస్టమర్ల విచక్షణకే వదిలేయాలని సూచించింది.

ఈ విధంగా వినియోగదారులపై అదనపు ఛార్జీలను విధించే రెస్టారెంట్లపై తగిన చర్యలు తీసుకోవాలని వినియోగదారుల రక్షణ ప్రాధికార సంస్థకు సూచించింది. హోటళ్ల బిల్లులలో సర్వీస్ ఛార్జీలు వసూలు చేయడాన్ని నిషేధిస్తూ వినియోగదారుల రక్షణ ప్రాధికార సంస్థ గతంలో చేసిన మార్గదర్శకాలను సవాలు చేస్తూ పలు రెస్టారెంట్ సంస్థలు దాఖలు చేసిన పిటిషన్లను కోర్టు కొట్టివేసింది. కొన్ని రకాల హోటళ్లు, రెస్టారెంట్లలో వసూలు చేస్తున్న సర్వీస్ ఛార్జీలు పన్నుల కిందికి రావని కేంద్ర ప్రభుత్వం 2017లో ప్రకటించింది. వీటిని సేవా పన్నుగా పరిగణించడం పొరపాటేనని తెలిపింది. వాటి చెల్లింపులను వినియోగదారుడి అంగీకారానికే వదిలేస్తున్నట్లు అన్ని హోటళ్లలో బోర్డు ప్రదర్శించాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. మార్గదర్శకాల ప్రకారం బిల్లులో సేవా రుసుము కాలము ఖాళీగా వదిలేయాల్సి ఉంది. అయినప్పటికీ హోటళ్లు కస్టమర్లపై ఇష్టారాజ్యంగా సర్వీస్ ఛార్జీలు విధిస్తున్నాయి.

# స్టాండప్ కమెడియన్ కునాల్ కామ్రాకు ముందస్తు బెయిల్

**- ఆగని పేరడీలు తాజాగా ఇన్ఫోసిస్ అధినేతలపైనా వ్యంగ్యాస్త్రం**



స్టాండప్ కమెడియన్ కునాల్ కామ్రాకు మద్రాస్ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందే పై ఇటీవల కునాల్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో ఆయనపై పలు కేసులు నమోదైన విషయం తెలిసిందే. దీంతో తనను అరెస్టు చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. ఏప్రిల్ 7వరకు మధ్యంతర ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. కునాల్ తన షోలో ప్రత్యేకంగా ఎవరినీ ప్రస్తావించలేదని అతడి తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. అయితే, ఈ కేసులు మహారాష్ట్రలో నమోదైనప్పటికీ కునాల్ తమిళనాడులోని విల్లుపురానికి చెందిన వ్యక్తి కావడంతో మద్రాసు హైకోర్టును ఆశ్రయించినట్లు సమాచారం. ఇటీవల ముంబయిలో కునాల్ కామ్రా హాస్య వినోద కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఏకనాథ్ శిందేపై ఓ పేరడీ పాటను ఆలపించడం ఈ వివాదానికి కారణమైంది. ఉప ముఖ్యమంత్రిపై అవమానకర వ్యాఖ్యలు చేశారంటూ పోలీసులు ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆ వ్యాఖ్యలకు నిరసనగా శివసేన కార్యకర్తలు దాడి చేసి కార్యక్రమ వేదికను ధ్వంసం చేశారు. దీనిపై ఇటీవల స్పందించిన ఏక్‌నాథ్ శిందే.. కామ్రా వ్యాఖ్యలు ఒక వ్యక్తికి వ్యతిరేకంగా మాట్లాడేందుకు 'సుపారీ' తీసుకున్నట్లు ఉన్నాయన్నారు. వాక్ స్వాతంత్య్రానికీ, వ్యంగ్యానికీ ఓ హద్దు ఉంటుందని పేర్కొన్నారు.

# మయన్మార్‌లో భూవిలయం

## మృతులు 181గా నమోదు - భారీ ప్రాణనష్టం ఉంటుందని అంచనా

- 12 నిమిషాల వ్యవధిలో వరుస కంపనాలు
- రిక్టర్ స్కేలుపై 7.7 తీవ్రతగా నమోదు
- పది కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం
- థాయ్‌లాండ్‌లోనూ భారీగా కంపనాలు
- కుప్పకూలిన ఆకాశహర్మ్యాలు, ఆస్పత్రులు
- పెచ్చుల్లా పైకిలేచిన ప్రధాన రహదార్లు
- భారత్, చైనాను తాకిన భూకంప ప్రభావం





భారీ భూకంపం ధాటికి మయన్మార్, థాయిలాండ్ విలవిల్లాడుతున్నాయి. నిమిషాల వ్యవధిలో సంభవించిన వరుస భూకంపాల తీవ్రతతో మయన్మార్‌లో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఈ రెండు దేశాల్లో మృతుల సంఖ్య ఇప్పటివరకు 186కి చేరినట్లు సమాచారం. ఒక్క మయన్మార్‌లోనే 181 మరణాలు నమోదు కాగా.. థాయిలాండ్‌లో ఐదుగురు మృత్యువాత పడినట్లు తెలుస్తోంది. శిథిలాల కింద చిక్కుకొని వందలాదిమంది గాయపడటంతో.. మృతుల సంఖ్య భారీగా ఉండే అవకాశం ఉంది. కూలిన ఎత్తైన భవనాల కింద చిక్కుకొని హాహాకారాలు చేస్తున్నవారిని రక్షించేందుకు సహాయక చర్యలను ముమ్మరం చేశారు.

మయన్మార్‌లో శుక్రవారం చోటుచేసుకున్న వరుస భూకంపాలు విలయాన్ని సృష్టించాయి. 12 నిమిషాల వ్యవధిలో రెండుసార్లు భారీ భూకంపాలు సంభవించాయి. రిక్టర్ స్కేలుపై వీటి తీవ్రత 7.3, 7.7గా నమోదైంది. ఈ భూకంపం కారణంగా పొరుగున ఉన్న థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో రెండుసార్లు తీవ్ర ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ప్రకంపనల కారణంగా పలు భవనాలు ధ్వంసమైనట్టు తెలుస్తోంది. ప్రజలు భయాందోళనకు గురై ఇళ్లనుంచి బయటకు పరుగులు తీశారు. అటు భారత్ సహా ఆగ్నేయాసియా దేశాల్లోనూ భూకంపాల ప్రభావం కన్పించింది. సెంట్రల్ మయన్మార్‌లోని మోనివా నగరానికి తూర్పున 50 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే గుర్తించింది. స్థానిక కాలమానం ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం 1.30 గంటలకు బ్యాంకాక్‌లో ప్రకంపనలు సంభవించాయి. పలు భవనాల్లో అలారమ్ మోగడంతో ప్రజలు బయటకు పరుగులు తీశారు.

బ్యాంకాక్‌లోని ప్రతి భవనాన్ని భద్రత దృష్ట్యా తనిఖీ చేయాల్సి ఉంటుందని థాయిలాండ్ ప్రధాని షెటోంగ్టార్న్ షినవత్ర అన్నారు. పరిస్థితిని పర్యవేక్షించి, సహాయక చర్యలు చేపట్టాలని సంబంధిత సంస్థలను ఆదేశించారు. మయన్మార్, థాయిలాండ్‌లలో భూకంపంతో క్షతగాత్రులైన వారికి చికిత్స అందించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ ముందుకొచ్చింది. దుబాయిలోని తన లాజిస్టిక్స్ హబ్‌ను సిద్ధం చేస్తున్నట్టు ప్రకటించింది. భూకంప ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలు తమ కుటుంబ సభ్యులతోపాటు సర్వం కోల్పోయి రోదిస్తున్న దృశ్యాలు అందరినీ కలచివేస్తున్నాయి.

మయన్మార్లోని నేపిడాలో వెయ్యి పడకల ఆస్పత్రి, మాండలే నగరంలో ఐకానిక్ వంతెన, పలుచోట్ల ఎత్తైన ఆలయాలు, గోపురాలు భూకంప తీవ్రతకు కుప్పకూలాయి. బ్యాంకాక్‌లోని నిర్మాణంలో ఉన్న ఎత్తైన వంతెన కూలడంతో 90మంది గల్లంతైనట్లు థాయిలాండ్ రక్షణ మంత్రి ప్రకటించారు. శుక్రవారం రిక్టర్ స్కేలుపై 7.7 తీవ్రతతో సంభవించిన భూకంపం ధాటికి మయన్మార్, థాయిలాండ్‌లోని పలు భవంతులు కుప్పకూలిపోయాయి. మయన్మార్ రాజధాని నగరం నేపిడాలో ప్రధాన రహదారులు దెబ్బతిన్నాయి.

బ్యాంకాక్‌లో భూప్రకంపనలతో భారీ భవంతి పైఅంతస్తులో ఉన్న స్విమ్మింగ్ పూల్లోని నీరు కిందకు పడుతున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ప్రస్తుతం భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. తాజా పరిస్థితుల నేపథ్యంలో థాయిలాండ్‌లో ప్రధాని షినవత్ర అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. బ్యాంకాక్‌లో మెట్రో, రైలు సేవలను నిలిపివేశారు.

### భారత్‌లోనూ ప్రకంపనలు..

ఈ భూకంప ప్రభావం ఆగ్నేయాసియా దేశాలపైనా కన్పించింది. భారత్‌లోని కోల్‌కతా, ఇంఫాల్, మేఘాలయలో స్వల్పంగా ప్రకంపనలు సంభవించాయి. దీంతో ప్రజలు భయాందోళనతో బయటకు పరుగులు తీశారు. మేఘాలయ ఈస్టరో హిల్స్‌లో 4 తీవ్రతతో ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. బంగ్లాదేశ్లోనూ 7.3 తీవ్రతతో భూమి కంపించినట్టు తెలుస్తోంది.

### కుప్పకూలిన ఆస్పత్రి భవనం

తాజా భూకంపం తీవ్రతకు మయన్మార్ రాజధాని నేపిడాలోని 1,000 పడకల ఆసుపత్రి కుప్పకూలింది. దీంతో అత్యధికంగా క్షతగాత్రులు ఇక్కడే ఉండొచ్చని అనుమానిస్తున్నారు. కొత్తగా నిర్మించిన ఈ ఆసుపత్రికి ఇంకా పేరు పెట్టలేదు. ఈ ప్రాంతంలో ఆందోళనకర పరిస్థితి నెలకొంది. ఇక్కడ అత్యధిక మంది ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఓ ఆంగ్లవార్తా సంస్థ కూడా పేర్కొంది. థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్‌లో నిర్మాణంలోవున్న ఎత్తైన భవనం పేకమేడలా కుప్పకూలిన ఘటనలో ముగ్గురు మృతిచెందగా.. 90మంది గల్లంతైనట్టు ఆ దేశ రక్షణ మంత్రి వెల్లడించారు. సహాయక చర్యలు చేపట్టిన సిబ్బంది ఏడుగురిని రక్షించినట్టు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

చాలామంది తమ ఆత్మీయుల కోసం శిథిలాల్లో గాలింపు కొనసాగిస్తున్నారు. మయన్మార్ దేశవ్యాప్తంగా చాలాచోట్ల భవనాలు, పాత వంతెనలు కుప్పకూలినట్టు వార్తలొస్తున్నాయి. ఇక మాండలే అనే ప్రదేశంలో మసీదు కూలి దాదాపు 20మంది చనిపోగా.. టవుంగూలో పునరావాస కేంద్రం ధ్వంసమై మరో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు.

మయన్మార్‌లోని సైనిక పాలకులు అంతర్జాతీయ సమాజం సాయం చేయాలని కోరారు. ఈమేరకు మిలటరీ జుంటా ఓ ప్రకటన విడుదల చేసింది. దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితి ప్రకటించింది. నేపిడాలో క్షతగాత్రులకు చికిత్స చేస్తున్న ఆసుపత్రిని మిలటరీ చీఫ్ మిన్ ఆంగ్ లయాంగ్ సందర్శించారు.

### బ్యాంకాక్ కోసం ప్రార్థించండి: స్థానికుల విజ్ఞప్తి

ఒక్కసారిగా భూమి కంపించడంతో తీవ్ర భయాందోళనకు గురైనట్లు బ్యాంకాక్ స్థానికులు చెబుతున్నారు. చిన్నారులు ఆకలితో ఇళ్ల బయటే కూర్చున్నారంటూ అక్కడి నెలకొన్న పరిస్థితులను షేర్ చేస్తున్నారు. బ్యాంకాక్‌లో పలుచోట్ల పరిస్థితి బాగాలేదని.. ప్రధానమంత్రి ఎమర్జెన్సీ ప్రకటించారని పేర్కొన్నారు. ఈ విషాద సమయంలో ప్రతి ఒక్కరూ బ్యాంకాక్ కోసం ప్రార్థనలు చేయాలని అక్కడి స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

### భారీ ప్రాణ నష్టమే!

అమెరికా జాతీయ భూకంప సమాచార కేంద్రం అంచనా


మయన్మార్‌లో వచ్చిన భూకంపం అత్యంత శక్తిమంతమైందని, భారీ ప్రాణనష్టం సంభవించి ఉండొచ్చని అమెరికా జాతీయ భూకంప సమాచార కేంద్రంలోని భూభౌతిక శాస్త్రవేత్తలు చెబుతున్నారు. రెండేళ్ల క్రితం ఇటువంటిదే తుర్కియే, సిరియాలో సంభవించడంతో భారీగా ప్రాణనష్టం చోటుచేసుకొంది. ముఖ్యంగా మయన్మార్, థాయిలాండ్ జనసాంద్రత అత్యధికంగా ఉన్న ప్రదేశాలు కావడంతో వీటిని రెడ్ ఈవెంట్లుగా వ్యవహరిస్తామని వెల్లడించారు. రెండేళ్ల క్రితం 7.8 తీవ్రతతో తుర్కియే, సిరియాలో భూకంపం సంభవించడంతో 53 వేలమంది ప్రాణాలు కోల్పోయారు. అదేవిధంగా ఇక్కడ కూడా భారీగా ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని అమెరికా భూభౌతిక సర్వే సంస్థ పేర్కొంది. వాస్తవానికి ప్రపంచంలో అత్యధిక భూకంపాలు వచ్చేందుకు అవకాశం ఉన్న ప్రదేశాల్లో మయన్మార్ ఒకటి. ఇండియన్ టెక్టానిక్ ప్లేట్, బర్మా మైక్రోప్లేట్‌కు మధ్య దాదాపు 1200 కిలోమీటర్ల ప్రదేశం ఇక్కడ ఉంది. చాలాసార్లు ఇక్కడ భూకంపాలు వచ్చిన చరిత్ర ఉంది. గత వందేళ్లలో మయన్మార్‌లో 6 తీవ్రతకంటే ఎక్కువగా 14 భూకంపాలు నమోదయ్యాయని బ్రిటిష్ జియోలాజికల్ సర్వే శాస్త్రవేత్త బ్రియాన్ బాప్టె వెల్లడించారు. శుక్రవారం ఒక్క రోజే ఆరు భూకంపాలు నమోదైనట్టు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. అతి తీవ్రమైంది 7.7గా నమోదుకాగా.. అత్యల్పమైంది 4.3గా నమోదైంది.

#### భవనాలు.. రోడ్లకు పగుళ్లు..

థాయిలాండ్‌లో చాలా భవనాలకు పగుళ్లు ఏర్పడటంతో ఉద్యోగులు, ప్రజలు వాటిల్లోకి వెళ్లేందుకు భయపడుతున్నారు. దీంతో ప్రజలు ఇంకా వీధుల్లోనే ఉన్నారు. బ్యాంకాక్‌లో భారీ భవనం కూలిపోయే సమయానికి దానిలో 320మంది పనివారు ఉన్నట్లు తెలుస్తోంది. ఇక మయన్మార్ రాజధాని నేపిడా వద్ద ప్రధాన రహదారులు భూకంపం తీవ్రతకు చీలిపోయాయి. దేశంలోని రెండో అతి పెద్ద నగరమైన మాండలే ప్రాంతంలో ప్రాణనష్టం అధికంగా ఉండొచ్చన్న ఆందోళన వ్యక్తమైంది. అక్కడ పలు భవనాలు కుప్పకూలిన ఫొటోలు బయటకు వచ్చాయి. ఈ నగరం భూకంప కేంద్రానికి అతి దగ్గరగా ఉన్న ప్రదేశాల్లో ఒకటని అమెరికా జియోలాజికల్ సర్వే విభాగం పేర్కొంది. పైగా ఈసారి పది కిలోమీటర్ల లోతులోనే భూకంప కేంద్రం ఉండటంతో దాని తీవ్రత అత్యధికంగా కనిపించింది.

# జెలెన్ స్కీ దిగిపోతేనే శాంతి సంతకం

## - పరోక్షంగా వెల్లడించిన రష్యా అధ్యక్షుడు పుతిన్



ఉక్రెయిన్-రష్యామధ్య యుద్ధం ముగించేందుకు అమెరికా మధ్యవర్తిత్వంతో చర్చలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ పరిణామాల వేళ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్‌లో ప్రస్తుత జెలెన్ స్కీ ప్రభుత్వంతో చర్చలకు తాను విముఖంగా ఉన్నట్టు పరోక్షంగా వెల్లడించారు. ఆ దేశంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటుకావాలని అభిప్రాయపడ్డారు. అప్పుడైతేనే యుద్ధం ముగింపునకు మార్గం సుగమమవుతుందని సూచనప్రాయంగా పేర్కొన్నారు.

మర్మాన్స్క్ ప్రాంతంలో పర్యటించిన పుతిన్ అక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈసందర్భంగా ఉక్రెయిన్‌తో చర్చలు, ఆ దేశాధ్యక్షుడిగా జెలెన్ స్కీ చట్టబద్ధత గురించి అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. "శాంతి స్థాపన కోసం రూపొందించిన పత్రాలపై ఎవరు సంతకం చేస్తారన్నది ఇప్పుడే తెలియదు. ఆ దేశంలో అధికారంలో ఉన్నది ఎవరో స్పష్టంగా లేదు. ఎందుకంటే రేపు అక్కడ (ఉక్రెయిన్లో) వేరే నేత అధికారంలోకి రావొచ్చు. ఎన్నికలు జరగొచ్చు. ఉక్రెయిన్‌లో ఐక్యరాజ్యసమితి పర్యవేక్షణలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటుకావాలి. అప్పుడైతేనే ఆ దేశంలో కొత్తగా ఎన్నికలు జరిగేందుకు వీలుంటుంది. అలా ప్రజల విశ్వాసంతో ఏర్పాటైన నూతన ప్రభుత్వంతో శాంతి పునరుద్ధరణకు చర్చలు జరపాలనుకుంటున్నాం. యావత్ ప్రపంచం గుర్తించే ఆ కొత్త ప్రభుత్వంతో యుద్ధం ముగింపునకు అవసరమైన 'చట్టబద్ధ పత్రాలపై సంతకం జరగాలి" అని పుతిన్ వ్యాఖ్యానించారు.

ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ పదవీకాలం గతేడాదే ముగిసినా ఇంతవరకూ అక్కడ ఎన్నికలు జరగలేదని పుతిన్ గుర్తుచేశారు. అందువల్ల ఆ దేశంలో ఉన్న అధికార యంత్రాంగం చట్టవిరుద్ధమైనదని అభివర్ణించారు. ఈ యుద్ధంతో తమ లక్ష్యాలను చేరుకునే దిశగా రష్యా స్థిరంగా ముందుకెళ్తోందని పుతిన్ పునరుద్ఘాటించారు.

ఈసందర్భంగా రెండు దేశాలమధ్య శాంతిస్థాపనకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలను పుతిన్ ప్రశంసించారు. "అమెరికాలో గత అధ్యక్షుడికి (బైడెన్) భిన్నంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు ట్రంప్ యుద్ధం ముగింపును కోరుకుంటున్నారు. దీనికి కారణాలేమైనా సరే.. ఆయన మాత్రం శాంతిని కోరుకుంటున్నారని స్పష్టమవుతోంది" అని రష్యా అధ్యక్షుడు తెలిపారు.

# సొంతగడ్డపై చిత్తుగా ఓడిన చెన్నై

- కంచుకోటలో సీఎస్‌కేని మట్టి కరిపించిన బెంగళూరు
- 17 ఏళ్ల తరువాత చెన్నైలో సీఎస్‌కేపై గెలిచిన ఆర్సీబీ
- 50 పరుగుల తేడాతో ఆర్సీబీ విజయం
- స్కోర్లు: ఆర్సీబీ-196/7, సీఎస్‌కే: 146/8







చెన్నై: సొంతగడ్డలో చెన్నై జట్టు చిత్తుగా ఓడింది. చెపాక్‌లో బెంగళూరు అదరగొట్టింది. చెన్నై కంచుకోటలో 17 ఏళ్ల తర్వాత ఆర్సీబీ విజయం సాధించింది. 197 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన చెన్నై 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 146 పరుగులకే పరిమితం అయింది. దీంతో ఆర్సీబీ 50 పరుగుల తేడాతో గెలుపొందింది. చెన్నై టీమ్‌లో చిన రవీంద్ర (41: 31 బంతుల్లో 5 ఫోర్లు) టాప్ స్కోరర్. రాహుల్ త్రిపాఠి (5), కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (0), దీపక్ హుడా (4), సామ్ కరన్ (8), శివమ్ దూబే (19), అశ్విన్ విఫలమయ్యారు. ధోనీ (39 నాటౌట్), జడేజా (25) రాణించారు. ఆఖరి ఓవర్‌లో ఎంఎస్ ధోనీ రెండు సిక్సులు, ఒక ఫోర్ బాది అభిమానులకు కొంత ఊరట కల్పించాడు. బెంగళూరు బౌలర్లలో జోష్ హేజల్ వుడ్ 3, యశ్ దయాల్ 2, లివింగ్టన్ 2 వికెట్లు తీయగా, భువనేశ్వర్ కుమార్ ఒక వికెట్ పడగొట్టాడు.

తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు.. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 196 పరుగులు చేసింది. రజత్ పటీదార్ (51: 32 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సులు) అర్ధశతకంలో చెలరేగాడు. ఓపెనర్లు ఫిల్‌సాల్ట్ (32: 16 బంతుల్లో, ఐదు ఫోర్లు, ఒక సిక్స్), విరాట్ కోహ్లి ( 31: 30 బంతుల్లో, 2 ఫోర్లు, ఒక సిక్స్) శుభారంభాన్నిచ్చారు. తొలి ఓవర్లోనే ఫిల్ సాల్ట్ వరుసగా 2 బౌండరీలు బాదాడు. తర్వాతి ఓవర్లో మరో 2 ఫోర్లు సహా ఓ సిక్సర్‌తో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. జోరు మీదున్న ఈ జోడీని నూర్ అహ్మద్ విడగొట్టాడు. ఐదో ఓవర్ చివరి బంతికి ధోనీ మెరుపు వేగంతో ఫిల్‌సాల్ట్‌ను స్టంపౌట్ చేశాడు. వన్ డౌన్లో వచ్చిన పడిక్కల్ (27) అశ్విన్ బౌలింగ్లో గైక్వాడ్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. రెండో స్థానంలో వచ్చిన పటీదార్‌తో కలిసి.. విరాట్ కోహ్లి ఇన్నింగ్స్‌ను నిర్మించే ప్రయత్నం చేశాడు.

### కొంప ముంచిన మిస్ ఫీల్డింగ్

చెన్నై ఆటగాళ్లు ఫీల్డ్‌లో క్యాచ్‌లు జారవిడవటం బెంగళూరు భారీ స్కోరుకు కారణమయింది. పటీదార్‌కు మూడు సార్లు ప్రాణదానం లభించింది. 17 పరుగులు వ్యక్తిగత స్కోరు వద్ద అతడిచ్చిన సులువైన క్యాచ్‌ను దీపక్ హుడా జారవిడిచాడు. వెంటవెంటనే మరో రెండు క్యాచ్‌లు వదిలేయటంతో పటీదార్ చెలరేగి అర్ధసెంచరీ చేశాడు. ఓ వైపు పటీదార్ వరుస బౌండరీలు బాదుతుంటే కోహ్లి సహకారం అందించాడు. ఈ క్రమంలో 117 పరుగుల వద్ద కోహ్లి ఔటయ్యాడు. అహ్మద్ బౌలింగ్లో భారీ షాట్‌కు పయత్నించిన కోహ్లి.. అశ్విన్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అనంతరం స్వల్ప వ్యవధిలో పటీదార్‌ను పతిరన ఔట్ చేశాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన లివింగ్ స్టోన్ (10), జితేశ్ శర్మ (12) పెద్దగా ప్రభావం చూపించలేకపోయారు. చివర్లో టిమ్ డేవిడ్ (22 నాటౌట్ 8 బంతుల్లో, 1 ఫోర్, 3 సిక్సులు) హ్యాట్రిక్ సిక్సర్లతో విరుచుకుపడడంతో ఆర్సీబీ 196 పరుగులు భారీ స్కోర్ చేసింది. నూర్ అహ్మద్ 3, పతిరన 2, ఖలీల్ అహ్మద్, రవిచంద్రన్ అశ్విన్ తలో వికెట్ తీశారు.

### ఆరంభ సీజన్‌లో తప్ప

ఐపీఎల్లో బెంగళూరుపై సీఎస్కేకు తిరుగులేని రికార్డు ఉంది. రెండు జట్ల మధ్య ఇప్పటివరకు 33 మ్యాచ్లు జరగ్గా.. చెన్నై ఏకంగా 21 మ్యాచ్‌లో జయకేతనం ఎగరవేసింది. ఆర్సీబీ కేవలం 11 మ్యాచ్ ల్లోనే నెగ్గింది. ఒక మ్యాచ్లో ఫలితం తేలలేదు. మరో విశేషం ఏంటంటే చెన్నైలోని చెపాక్ స్టేడియంలో ఆర్సీబీ గత 17 ఏళ్లలో ఒక్క మ్యాచ్‌లోనూ నెగ్గలేదు. ఐపీఎల్ ఆరంభ సీజన్‌లో తప్ప తర్వాత జరిగిన అన్ని మ్యాచ్‌ల్లోనూ చెన్నై జట్టే విజయం సాధించింది.



## డాట్ బాల్స్‌లో భువీ అరుదైన రికార్డు

టీ20ల్లో బౌలర్లపై బ్యాటర్లదే ఆధిపత్యం. గత ఐపీఎల్ సీజన్లో 250పైగా స్కోర్లు అలవోకగా వచ్చేశాయి. ప్రస్తుతం 18వ ఎడిషన్ నడుస్తోంది. ఇప్పటికే మూడు జట్లు 230 పైచిలుకు స్కోర్లను నమోదు చేశాయి. బ్యాటింగ్ హవా కొనసాగుతోన్న ఐపీఎల్లో.. భువనేశ్వర్ కుమార్ మాత్రం అద్భుతమైన ఓ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు.

పొట్టి ఫార్మాట్లో డాట్ బాల్స్ (పరుగులేమీ ఇవ్వకుండా బంతి వేయడం) చాలా కష్టం. ప్రతి బంతిని బాదడంతోపాటు కనీసం సింగిల్ అయినా తీద్దామని బ్యాటర్లు భావిస్తారు. కానీ, వెటరన్ బౌలర్ భువనేశ్వర్ కుమార్ మాత్రం 176 మ్యాచుల్లో 1,670 డాట్స్ వేశాడు. అంటే 704 ఓవర్లలో 278 ఓవర్లు పరుగులు ఇవ్వలేదని అర్థం. ఐపీఎల్లో ఇప్పటి వరకు భువీ 181 వికెట్లు తీశాడు. మొత్తం 14 మెయిడిన్లు సంధించాడు. భువనేశ్వర్ రికార్డును అధిగమించాలంటే కేవలం ఇద్దరికి మాత్రమే అవకాశం ఉంది.భువీ తర్వాత కేకేఆర్ ఆటగాడు సునీల్ నరైన్ (1,610 బంతులు), రవిచంద్రన్ అశ్విన్ (1,572 బంతులు) మాత్రమే కాస్త చేరువగా ఉన్నారు.

### ఐపీఎల్ 2025 వేలంలో..

## శార్దూల్ ఠాకూర్‌కి భారీ ధర దక్కాల్సింది: రాబిన్ ఊతప్ప



లక్నో సూపర్ జెయింట్స్(ఎల్ఎస్‌జీ) స్టార్ పేసర్ శార్దూల్ ఠాకూర్‌పై టీమిండియా మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప ప్రశంసల జల్లు కురిపించాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో శార్దూల్ ఠాకూర్ అద్భుత ప్రదర్శన కనబరుస్తున్నాడని కొనియాడాడు. మెగా వేలంలో శార్దూల్ ఠాకూర్ అన్‌సోల్డ్‌గా నిలవడం ఇప్పటికీ తనకు నమ్మశక్యంగా లేదని చెప్పాడు. అతనికి భారీ ధర దక్కాల్సిందని అభిప్రాయపడ్డాడు.

ఐపీఎల్ 2025 సీజన్ మెగా వేలంలో శార్దూల్ ఠాకూర్‌ను తీసుకునేందుకు ఫ్రాంచైజీలు ఆసక్తి చూపించలేదు. దాంతో అతను అన్‌సోల్డ్‌గా నిలిచాడు. వరుసగా 9 సీజన్లు ఆడిన శార్దూల్ ఠాకూర్.. అన్‌సోల్డ్‌గా నిలవడం అందర్నీ ఆశ్చర్యపరించింది. ఐపీఎల్ 2025 సీజన్ ఆడే అవకాశం లేకపోవడంతో కౌంటీ క్రికెట్ ఆడేందుకు శార్దూల్ ఠాకూర్ సిద్ధమయ్యాడు. కానీ తాను ఒకటి తలిస్తే దేవుడు ఒకటి తలిచినట్లు శార్దూల్ ఠాకూర్‌కు అనూహ్యంగా ఐపీఎల్ 2025 సీజన్ ఆడే అవకాశం దక్కింది.

లక్నో స్టార్ పేసర్ మోహ్‌సిన్ ఖాన్ గాయపడటంతో అతని స్థానంలో శార్దూల్ ఠాకూర్ జట్టులోకి వచ్చాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లోనే రెండు వికెట్లు తీసిన అతను.. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో గురువారం జరిగిన మ్యాచ్‌లో 4 వికెట్లతో లక్నో విజయంలో కీలక పాత్ర పోషించాడు. రెండు మ్యాచ్‌ల్లోనే 6 వికెట్లు తీసి పర్పుల్ క్యాప్ అందుకున్నాడు. దాంతో అతనిపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది.

శార్దూల్ ఠాకూర్ ప్రదర్శనపై మాట్లాడిన రాబిన్ ఊతప్ప.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'అంతా బాగుంటే.. ముగింపు కూడా బాగానే ఉంటుందనే కొటేషన్ ఉంది. ప్రస్తుతం శార్దూల్ ఠాకూర్ పరిస్థితి కూడా అలానే ఉంది. దురదృష్టవశాత్తు వేలంలో అతను అన్‌సోల్డ్‌గా నిలిచాడు. అతనికి వేలంలో మంచి ధర దక్కాల్సింది. కానీ వేలం డైనమిక్స్ అనూహ్యమైనవి. కొన్ని కారణాలతో అతను అమ్ముడుపోలేదు. ఇప్పటికీ ఇది నాకు ఆశ్చర్యంగానే ఉంది.

ఏది ఏమైనా.. అతను ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో సత్తా చాటి.. ఐపీఎల్‌లో అవకాశం అందుకొని ఆరంభ మ్యాచ్‌ల్లోనే సత్తా చాటడం మాత్రం అద్భుతం. తొలి మ్యాచ్‌లోనూ అతను అద్భుతంగా రాణించాడు. కొన్ని పరుగులు ఇచ్చినప్పటికీ.. కీలక వికెట్లు తీసాడు. అతను ఎప్పుడూ జట్టుకు బ్రేక్‌త్రూలు అందించేందుకు రెడీగా ఉంటాడు. వికెట్లు రాకపోతే మాత్రం ధారళంగా పరుగులిస్తాడు. కానీ మెరుగ్గా రాణిస్తే మాత్రం అతనికి తిరుగుండదు. తొలి మ్యాచ్‌లో అతను మరిన్ని ఓవర్లు బౌలింగ్ చేయాల్సింది. అతను రెండు ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేశాడు. తన నాలుగు ఓవర్లు కోటా పూర్తి చేయాల్సింది.'అని రాబిన్ ఊతప్ప చెప్పుకొచ్చాడు.

చైతన్య రథం
# సినిమా
శనివారం 29 మార్చి 2025 



## ఆ నవ్వులే మా విజయం: నాగవంశీ

'మ్యాడ్ స్క్వేర్'కు ఆడియన్స్ నుంచి వస్తోన్న స్పందనపట్ల చిత్రబృందం ఆనందం వ్యక్తం చేసింది. తమ చిత్రాన్ని ఆదరిస్తోన్న ప్రేక్షకులకు ధన్యవాదాలు చెబుతూ తాజాగా ప్రెస్‌మీట్ నిర్వహించింది. అన్ని ప్రాంతాల్లో తమ చిత్రానికి మంచి ఓపెనింగ్స్ వస్తున్నాయని నిర్మాత నాగవంశీ చెప్పారు. సినిమా విషయంలో తాము ముందునుంచీ నమ్మకంగా ఉన్నామన్నారు. థియేటర్లలో ప్రేక్షకులు పడిపడి నవ్వుకుంటున్నారన్నారు.

కంటెంట్ బాగుంటే సినిమా తప్పకుండా హిట్ అవుతుందని తెలుగు ప్రేక్షకులు మరోసారి నిరూపించారని వెల్లడించారు. 'మ్యాడ్' చిత్రానికి వచ్చిన క్లోజింగ్ కలెక్షన్స్.. ఈ చిత్రానికి తొలి రోజే వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 'మ్యాడ్ 3' కూడా ఉంటుందని చెప్పారు. దర్శకుడు కల్యాణ్ శంకర్ మాట్లాడుతూ.. "థియేటర్ విజిట్‌కు వెళ్లా. ప్రేక్షకుల రియాక్షన్ చూసి ఎంతో సంతోషంగా అనిపించింది. దీని కోసమే కదా మనం సినిమా చేసిందనిపించింది. మా చిత్రానికి బలం సునీల్. అందరూ ఆయన గురించే రాస్తున్నారు. ఆయన సన్నివేశాలు సినిమాకు హైలైట్‌గా నిలిచాయంటున్నారు" అన్నారు. నటీనటులు సైతం ప్రెస్‌మీట్‌లో పాల్గొన్నారు. ప్రేక్షకులకు ధన్యవాదాలు చెప్పారు. నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ ప్రధాన పాత్రల్లో కల్యాణ్ శంకర్ రూపొందించిన చిత్రమే 'మ్యాడ్ స్క్వేర్'. 2023లో విడుదలైన 'మ్యాడ్'కు కొనసాగింపుగా ఇది సిద్ధమైంది. సునీల్ కీలక పాత్ర పోషించారు.

## బ్లో అప్

ఆషికా రంగనాథ్



## సక్సెస్ అంటే స్వేచ్ఛ



గత కొన్ని రోజులుగా నటి సమంత సిడ్నీలో పర్యటిస్తున్నారు. అక్కడ జరిగిన ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ సిడ్నీలో పాల్గొన్నారు. ఎన్నో ఇబ్బందులు ఎదురైనప్పటికీ కెరీర్‌లో రాణించడంపై మాట్లాడారు. సక్సెస్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సక్సెస్ అంటే విజయాలు సాధించడం మాత్రమే కాదని.. సామాజిక పట్టింపులు, కట్టుబాట్ల నుంచి విముక్తి పొందడమంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. స్వేచ్ఛగా జీవించడం, మూస ధోరణి భావనలను సవాలు చేయడం గురించి ఆమె హైలైట్ చేస్తూ మాట్లాడారు. "నా దృష్టిలో సక్సెస్ అంటే స్వేచ్ఛ, స్వతంత్రం. నేను విజయవంతమయ్యానని ఇతరులు చెప్పేవరకు వేచి ఉండను. సక్సెస్ అంటే.. మనకు నచ్చినవిధంగా జీవించడం అలాగే, మన అభిరుచికి తగ్గట్టుగా పనులు చేయడం. అంతేకానీ, మహిళలను ఒకచోట బంధించి ఇది చేయాలి, ఇది చేయకూడదు అని చెప్పడం కాదు. నిజ జీవితంలో ఎన్నోరకాల పాత్రలను పోషిస్తూ అన్నింటిలో సమర్థంగా రాణించగలగడమే సక్సెస్" అని సమంత తెలిపారు. కెరీర్ పరంగా తాను నిర్మాతగా మారడంపైనా ఆమె మాట్లాడారు. నూతన టాలెంట్, అద్భుతమైన కథలను ప్రేక్షకులను అందించేందుకే తాను నిర్మాణరంగంలోకి అడుగుపెట్టానని అన్నారు.

సిడ్నీ పర్యటనలో భాగంగా ఆమె ఇటీవల అక్కడి యువతతో మాట్లాడారు. తాను కన్న కలల్లో ఒకటి నెరవేరలేదన్నారు. చదువుకునే రోజుల్లో ఆస్ట్రేలియా వెళ్లాలని.. సిడ్నీ యూనివర్సిటీలో చదువుకోవాలని అనుకున్నానని.. కాకపోతే అది నెరవేరలేదని చెప్పారు. అనుకోకుండా తాను సినిమాల్లోకి అడుగుపెట్టానని తెలిపారు. నటిగా ఇంతమంది అభిమానం పొందడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతిఒక్కరూ తమ కలల సాకారం దిశగా అడుగులు వేయాలని సూచించారు. సినిమాల విషయానికి వస్తే.. సమంత ఇటీవల 'సిటాడెల్.. హనీ బన్నీ'తో అలరించారు. ప్రస్తుతం ఆమె 'రక్త్ బ్రహ్మాండ్' అనే యాక్షన్ సిరీస్ కోసం వర్క్ చేస్తున్నారు. ఇటీవల ఆమె 'మా ఇంటి బంగారం' అనే సినిమా చేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. మరోవైపు, ఆమె నిర్మాతగా వ్యవహరిస్తోన్న 'శుభం' అనే చిత్రం త్వరలో విడుదల కానుంది.



## నెక్స్ట్.. సోషియో ఫాంటసీ

రవితేజ, శ్రీలీల లీడ్‌రోల్స్‌లో దర్శకుడు భాను భోగవరపు తెరకెక్కిస్తున్న చిత్రమే "మాస్ జాతర". ఫ్యాన్స్‌లో సహా మాస్ ఆడియెన్స్‌లో గట్టి అంచనాలు సెట్ చేసుకున్న సినిమా కోసం అంతా ఎగ్జైటెడ్‌గా ఎదురు చూస్తున్నారు. ఇక సినిమా తర్వాత రవితేజ లైనప్‌లో మరో క్రేజీ ప్రాజెక్ట్ ఇపుడు లాక్ అయ్యింది. ఈ సినిమాని నిర్మాణం వహిస్తున్న సితారా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌లోనే ఇపుడు మాస్ ట్రీట్‌తో అలరిస్తే నెక్స్ట్ టైం రవితేజతో ఒక సోషియో ఫాంటసీ జానర్లో సినిమాని ప్లాన్ చేస్తున్నట్టుగా నిర్మాత నాగవంశీ రివీల్ చేశారు. దీనితో మాస్ మహారాజ్ నుంచి ఇంకో క్రేజీ ప్రాజెక్టుని చూడనున్నామని చెప్ప వచ్చు. ఇక మాస్ జాతర రిలీజ్‌ని మే 9 రిలీజ్‌కి ఫిక్స్ చేశారు. కానీ కొంచెం ఆలస్యం కావొచ్చని టాక్.

## హరీష్ కథకు వెంకీ ఓకే



విక్టరీ వెంకటేష్ రీసెంట్‌గా 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో బాక్సాఫీస్ దగ్గర బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్నాడు. సినిమాను దర్శకుడు అనిల్ రావిపూడి డైరెక్ట్ చేయగా పూర్తి కామెడీ ఎంటర్‌టైనర్‌గా మూవీ ప్రేక్షకులను ఆకట్టుకోవడంలో సక్సెస్ అయ్యింది. ఇక ఈ సినిమాతో వెంకీ తన కెరీర్‌లోనే బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ అందుకున్నాడు. ఈ సినిమా ఇచ్చిన బూస్ట్‌తో తన నెక్స్ట్ చిత్రాన్ని రెడీ చేసే పనిలో బిజీగా ఉన్నాడట. ఇప్పటికే పలువురు డైరెక్టర్స్ చెప్పిన కథలు ఆయన వింటున్నాడట. ఈ క్రమంలోనే క్రేజీ డైరెక్టర్ హరీష్‌శంకర్ కూడా ఓ కథను వెంకీకి వినిపించాడట. ఈ కథ వెంకీకి నచ్చిందని.. ఆయనతోపాటు నిర్మాత సురేష్‌బాబు కూడా కథను విని గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఇక ఈ సినిమాకు వెంకీ లాక్ చేశాడని సినీ సర్కిల్స్‌లో టాక్ వినిపిస్తోంది. ఈ సినిమా వెంకీ కెరీర్‌లో 77వ చిత్రంగా రాబోతున్నట్టు తెలుస్తోంది. ఈ సినిమాను అఫీషియల్‌గా త్వరలోనే అనౌన్స్ చేయనున్నారని సినీవర్గాల్లో టాక్.

## మెగా ఫోన్ పట్టనున్న 'క్రిష్'



హృతిక్ రోషన్ హీరోగా తెరకెక్కిన 'క్రిష్' సిరీస్ సినిమాలు మంచి ప్రేక్షకాదరణతో బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించాయి. ఇప్పటికే విడుదలైన మూడు భాగాలు భారీ విజయాన్ని అందుకోగా నాలుగో భాగం కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు ఫ్యాన్స్‌ను సర్‌ప్రైజ్ చేస్తూ ఈ సినిమా గురించి అప్డేట్ పంచుకున్నారు హృతిక్ తండ్రి, దర్శకుడు రాకేశ్ రోషన్. 'క్రిష్ 4'కు హృతిక్ దర్శకత్వం వహించనున్నట్టు స్పష్టంచేశారు. "25 ఏళ్ల కిత్రం నిన్ను యాక్టర్‌గా ఇండస్ట్రీకి పరిచయం చేశాను. ఇప్పుడు మళ్లీ 25 ఏళ్ల తర్వాత ఆదిత్యచోప్రా, నేనూ కలిసి నిన్ను డైరెక్టర్‌గా పరిచయం చేస్తున్నాం. దర్శకుడిగానూ నువ్వు ఎన్నో విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నా. ప్రతిష్ఠాత్మకమైన 'క్రిష్ 4'కు నువ్వు దర్శకత్వం వహించడం ఆనందంగా ఉంది" అని రాకేశ్ రోషన్ పోస్ట్ పెట్టారు. దీంతో బాలీవుడ్ ప్రముఖులు ఈ స్టార్ హీరోకు ఆల్ ది బెస్ట్ చెబుతున్నారు. దీనిపై అప్డేట్స్ కోరుతూ అభిమానులు కామెంట్స్ పెడుతున్నారు. గత కొన్ని రోజులుగా 'క్రిష్ 4' చిత్రం నిత్యం వార్తల్లో నిలుస్తోంది. ఈ సిరీస్ చిత్రాలకు దర్శకత్వం వహించిన రాకేశ్ రోషనే దీనికి కూడా దర్శకత్వం వహించే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తాను ఈ చిత్రానికి దర్శకత్వం వహించడం లేదని స్పష్టంచేశారు. దీంతో ఈ సినిమాకు డైరెక్టర్ ఎవరని బీటౌన్‌లో పెద్ద చర్చ జరిగింది. రాకేశ్ తాజా పోస్ట్‌తో దీనిపై క్లారిటీ వచ్చింది. ఈ ఫ్రాంచైజీకి ప్రేక్షకుల్లో ఉన్న ఆదరణ దృష్ట్యా రూ.700 కోట్ల భారీ బడ్జెట్‌తో హాలీవుడ్ స్థాయిలో 'క్రిష్ 4' రూపొందించాలని టీమ్ భావిస్తున్నట్లు సమాచారం.

## క్రేజీ కాంబినేషన్...

విజయ్ దేవరకొండ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'కింగ్‌డమ్'. దర్శకుడు గౌతమ్ తిన్ననూరి తెరకెక్కిస్తున్నాడు. ఇక సినిమాను భారీ స్కేల్‌లో తెరకెక్కిస్తున్నారు. భాగ్యశ్రీ బొర్సె హీరోయిన్‌గా నటిస్తోంది. విజయ్ దేవరకొండ నెక్స్ట్ మూవీ కూడా ఇప్పటికే లాక్ అయ్యింది. ప్రముఖ నిర్మాత దిల్ రాజు ప్రొడక్షన్‌లో విజయ్ దేవరకొండ ఓ సినిమా చేయనున్నాడు. ఈ సినిమాను కిరణ్ కోలా డైరెక్ట్ చేయనున్నాడు. కాగా, ఈ సినిమాకు 'రౌడీ జనార్దన్' టైటిల్ కూడా ఫిక్స్ చేశారు మేకర్స్.

త్వరలోనే సినిమాను పట్టాలెక్కించేందుకు చిత్ర యూనిట్ రెడీ అవుతోంది. కాగా, ఈ సినిమాలో హీరోయిన్‌గా అందాల భామ కీర్తిసురేష్‌ని మేకర్స్ ఓకే చేసినట్లుగా తెలుస్తోంది. గతంలో కీర్తి సురేష్ నటించిన 'మహానటి' చిత్రంలో విజయ్ దేవరకొండ నటించాడు. ఇక ఇప్పుడు విజయ్ సరసన హీరోయిన్‌గా కీర్తి నటిస్తుందనే వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. మరి నిజంగానే ఈ సినిమాలో కీర్తి విజయ్‌తో రొమాన్స్ చేయనుందా? అనేది అధికారిక ప్రకటన వచ్చే వరకు వెయిట్ చేయాల్సిందే.